నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
వరంగల్
మంగళవారం | మే 07, 2024 | www.navatelangana.com

వరంగల్‌లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో కావ్యకు భారీ మద్దతు

కాంగ్రెస్‌కు మద్దతు ప్రకటించిన లారీ ఓనర్స్ అసోయసియేషన్

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ తూర్పులో స్వచ్ఛందంగా వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి కడియం కావ్యకు పలువురు భారీ భారీ మద్దతు తెలుపుతున్నారు.ఎండను సైతం లెక్కచేయకుండా మంత్రి కొండా సురేఖ ఆధ్వర్యంలో వరంగల్‌లో కాంగ్రెస్ పార్టీ ప్రజల మద్దతును కూడగట్టుకుంటూ ముందుకు సాగుతున్నది. కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యకు అన్ని వర్గాల ప్రజలు మద్దతు లభిస్తున్నదనే ప్రచారం హోరెత్తుతున్నది.ఈ నేపథ్యంలోనే సోమవారం తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతు ప్రకటించి, ఇంటింటి ప్రచారం చేస్తామని హామీ ఇచ్చారు. కరీమాబాద్ ఉర్సు దర్గా ప్రాంతంలోని దర్గా పీఠాధిపతి హజ్రత్ షా ఉబెయిద్ బాబా నివాసంలో కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ ముద్రించిన పోస్టర్‌ను కొండా సురేఖ, మురళీ దంపతులు, వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య, దర్గా పీఠాధిపతి హజ్రత్ షా ఉబెయిద్ బాబా ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ లారీ ఓనర్స్ అసోసియేషన్ జాయింట్ సెక్రటరీ షకీల్ అహ్మద్ (గోరె బాయ్), వీరన్న, ఖాజా పాషా, బషీర్, మగ్దూం, కె. రాజు, ఓరుగంటి నవీన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకు మద్దతుగా ఇంటింటా ప్రచారం చేయనున్నట్టు తెలంగాణ లారీ ఓనర్స్ అసోసి యేషన్ ప్రకటించింది. కాంగ్రెస్ విజయం కోసం ముస్లిం మత పెద్దలు దువా చేసి మద్దతు తెలిపారు.





కావ్యకు భారీ మెజార్టీ దిశగా కృషి చేయాలి

వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంటు అభ్య ర్థి కడియం కావ్య గెలుపు కోసం ప్రతీ ఒక్కరూ భారీ మెజార్టీ వచ్చే దిశగా కృషిచేయాలని వర్ధన్నపే ట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజు కో రారు.మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆ యన మాట్లాడుతూ కొత్త, పాత కలయికతో కష్టపడి ఎంపీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను భారీ మెజారిటీతో గెలిపించే దిశగా పని చేయాలని ప్రతి ఒక్కరికీ దిశా నిర్దేశం చేశారు. అనంతరం మండల పరిధిలోని వివిధ గ్రామాల నుంచి బీఆర్ఎస్ నుంచి సుమారు 50 మందికి కండు వా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

ఉపాధి హామీ పథకం తెచ్చిందే కాంగ్రెస్...

ఉపాధిహామీ పథకం కాంగ్రెస్ హయాం లోనే తెచ్చిందని ఎమ్మెల్యే కేఆ ర్.నాగరాజు అన్నారు. మండల కేంద్రంలో పంట పొలాల మధ్య పని చేస్తు న్న ఉపాధిహామీ కూలీల దగ్గరికివెళ్లి వారి సమస్యలను నేరుగా అడిగి తెలు సుకున్నారు. మీ సమస్యలు పరిష్కారం కావాలంటే మళ్ళీ కేంద్రం లో కాం గ్రెస్ అధికారంలోకి రావాలన్నారు. అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మె జార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జటోత్ శ్రీనివాస్ నాయక్, మండల, గ్రామనాయకులు, కార్యకర్తలు, అనుబంధ సంఘాలు, ఉపాధిహామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.



అధికార పార్టీలకు గుణపాఠం చెప్పాలి : చల్లా

నవతెలంగాణ-గీసుగొండ


రానున్న లోక్ సభ ఎన్నికల్లో కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ పార్టీలకు ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని మాజీ ఎ మ్మెల్యే ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. వరంగల్ మహానగర పరిధిలోని 16వ డివిజన్ ధర్మారం జాన్‌పాక గరీబ్‌నగర్‌లో బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్త ల సమావేశంలో మాట్లాడుతూ బోగస్ హామీలతో ముందుకు వస్తున్న కాం గ్రెస్, బీజేపీలకు ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఓట్లు అడిగే ప్రతి కాంగ్రెస్ నాయకుడిని ప్రజలు నిలదీయాలని ప్రజలను కోరారు. కేవలం 4 నెలల్లోనే కాంగ్రెస్‌పాలన ఎంత దరిద్రంగా ఉందో ప్రజలకు కళ్ల ముందే కనిపిస్తుందన్నారు. పార్టీలకు రాబోయే లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తమ ఓటుతో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అధికార పార్టీ కాంగ్రెస్ బిజెపి చేసే మోసపూరిత హామీలను ప్రజలు నమ్మవద్దని హితావు పలికారు. ఈ సమా వేశంలో కార్పొరేటర్ సుంకరి మనీషశివకుమార్, డివిజన్ అధ్యక్షులు పోగు ల సంజీవ, మార్కెట్ మాజీ చైర్మన్ చింతం సదానందం, మాజీ డైరెక్టర్ గోలి రాజయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ-ఖానాపురం

మండలంలోని అశోక్ నగర్, అయోధ్య నగర్ గ్రామాలలో సోమవారం కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ... రైతు దళారులను నమ్మి మోసపోకుండా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిందని అన్నారు. రైతులు నేరుగా నాణ్యమైన ధాన్యంతో కొనుగోలు కేంద్రాలలో తమ ధాన్యాన్ని అమ్ముకోవచ్చని తెలిపారు. ఉద్యోగస్తులు గాని, రైతులు గాని ప్రభుత్వం నియమ నిబంధనలు పాటించాలని అన్నారు. నియమ నిబంధనలు పతిక్రమించి పనిచేస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు కనీస మౌళిక సదుపాయాలు ఏర్పాటు చేశామని ఎక్కడా కూడా రైతులు ఇబ్బంది పడకుండా స్వేచ్ఛగా తమ ధాన్యాన్ని అమ్ముకునేందుకు తగు చర్యలు ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో అశోక్ నగర్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఏల్డి శ్రీనివాస్, జాడి అచ్యుతం, యాకన్న, రాజు, ప్రవీణ్ రావు, అనిల్ రావు తదితరులు పాల్గొన్నారు.



గ్రామాల్లో కావ్య గెలుపు కోసం ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య విజయ పరంపర కొనసాగుతోంది.మండలం లోని ఆయా గ్రామాల్లో గెలుపు కోసం సోమవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కలిసి నడుం బిగించి ముమ్మర ప్రచారం కొనసాగించారు.మండలంలోని ఏనుగల్‌లో మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు మాసాని సువర్ణ,యాకూబ్ ఆధ్వర్యం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.చింత నెక్కొండ లో గ్రామపార్టీ అధ్యక్షుడు ఓరుగంటి శ్రీనివాస్, గుంటూరుపల్లి లో ఎంపిటిసి సరోజన,భట్టు తండా లో గ్రామపార్టీ అధ్యక్షుడు బానోతు రఘు,సి కే తండా లో మాజీ సర్పంచ్ దేశి రాం,ఇస్లా వత్ తండా లో సేవాలాల్ యూత్ ఆధ్వర్యంలో జోరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు.అలాగే మండలం లోని దౌలత్ నగర్,బూరుగు మల్ల,వడ్లకొండ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ కడియం కావ్యను అధిక మెజారిటీతో గెలిపించుకోవాలని యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు కంధికట్ల అనిల్ కోరారు.మండల కేంద్రంలో సోమవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

వరంగల్ పార్లమెంటును అత్యధికంగా గెలుచుకున్న కాంగ్రెస్

20ఎన్నికల్లో 9సార్లు గెలిచిన కాంగ్రెస్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో 1952 నుండి ఇప్పటి వరకు 20 ఎన్నికలు జరిగాయి. కాంగ్రెస్ పార్టీ అత్యధికంగా 9సార్లు ఈ స్థానం నుండి గెలు పొందింది. టిడిపి 5, టిఆర్ఎస్ 4 సార్లు, టిపిఎస్ 1, పిడిఎఫ్ 1 సారి ఈ స్థానంలో గెలిచాయి. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో మూడుసార్లు ఉప ఎన్నికలు జరిగాయి. 1979, 2008, 2015లో ఉప ఎన్నికలు జరిగాయి. ఈ పార్లమెంటు నియోజకవర్గంలో అత్యధికంగా మూడుసార్లు కాంగ్రెస్ నుండి పోటీ చేసిన రామసహాయం సురేందర్‌రెడ్డి ఎంపిగా ఎన్నికయ్యారు. 1967, 1989, 1991లలో జరిగిన ఎన్నికల్లో రామసహాయం సురేందర్‌రెడ్డి ఎంపిగా విజయం సాధించారు. 1965లో మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో జరిగిన ఉప ఎన్నికలో రామసహాయం సురేందర్‌రెడ్డి (కాంగ్రెస్) ఎంపిగా విజయం సాధించారు. రెండు పార్లమెంటు నియోజకవర్గాల నుండి 4సార్లు ఎంపిగా విజయం సాధించారు. కమాలుద్దీన్ అహ్మద్ 1980లో వరంగల్ నుండి, 1989, 1991, 1996లలో జరిగిన ఎన్నికల్లో హన్మకొండ పార్లమెంటు నియోజక వర్గాల నుండి ఎంపిగా విజయం సాధించారు. రెండు నియోజక వర్గా ల్లోనూ 4సార్లు ఎంపిగా విజయం సాధించారు. వరం గల్ పార్లమెంటు నియోజక వర్గంలో 1980లో 1971లో ఎస్‌బిగిరి టిపిఎస్ నుండి, 1977లో ఎస్‌బి గిరి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎంపిగా రెండుసార్లు గెలిచారు. 1996, 1998లలో అజ్మీరా చందూలాల్ (టిడిపి) రెండుసార్లు ఎంపిగా విజయం సాధించారు. 2015 ఉప ఎన్నిక, 2019 ఎన్నికల్లో పసునూరి దయాకర్ (టిఆర్ఎస్) నుండి రెండుసార్లు ఎంపిగా విజయం సాధించారు.



భారీ మెజార్టీలతో విజయం

వరంగల్ పార్లమెంటు నియోజక వర్గం నుండి 2015లో జరిగిన ఉప ఎన్నికల్లో పసు నూరి దయాకర్ (టిఆర్ఎస్) అత్యధిక మెజార్టీతో ఎంపిగా విజయం సాధించారు. ఈ ఎన్నికల్లో దయాకర్ 4.59లక్షల భారీ మెజార్టీతో తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి సర్వే సత్య నారా యణపై విజయం సాధించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో కడియం శ్రీహరి (టిఆర్ఎస్) తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి సిరిసిల్ల రాజయ్యపై 3లక్షల 50 వేల 211 ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించారు. ఎంపిగా ఎన్నికైన ఏడాదికే 'కడియం'ను సీఎం కేసీఆర్ తన మంత్రివర్గంలో ఉపముఖ్యమంత్రిగా తీసుకోవడంతో ఇక్కడ 2015లో ఉప ఎన్నిక జరిగింది. ఈ ఉప ఎన్నికలో పసునూరి దయాకర్ (టిఆర్ఎస్) విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థి పసునూరి దయాకర్ తన సమీప కాంగ్రెస్ ప్రత్యర్థి దొమ్మాటి సాంబయ్యపై 3.50 లక్షల మెజార్టీతో విజయం సాధించారు.

ఎంపిలుగా ఎన్నికైన మాజీ మంత్రులు

వరంగల్ పార్లమెంటు నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రులుగా వ్యవహరించిన అజ్మీరా చందూలాల్ (టిడిపి) వరంగల్ ఎంపీగా రెండుసార్లు ఎన్నికయ్యారు. తొలుత నాటి సీఎం ఎన్టీఆర్ మంత్రివర్గంలో చందూలాల్ మంత్రిగా పని చేశారు. కడియం శ్రీహరి టిడిపి ప్రభుత్వంలో నాటి సీఎం నారా చంద్రబాబునాయుడు మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు. అనంతరం టిఆర్ఎస్‌లో చేరి 2014ఎన్నికల్లో వరంగల్ ఎంపిగా విజయం సాధించారు. 2008లో వరంగల్ ఎంపిగా టిడిపి నుండి ఎన్నికైన ఎర్రబెల్లి దయాకర్‌రావు అనంతరం టిఆర్ఎస్‌లో చేరి కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రిగా పని చేశారు.

ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి రక్షిస్తా

కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

నవతెలంగాణ-సంగెం

ఎన్నికల కోడ్ ముగియగానే నియోజకవర్గంలోని కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను, వాటిపై ఉన్న కేసులను పోలీసుల ద్వారా తెలుసుకొని వాటిని రక్షించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి హామీ ఇచ్చారు. తీగరాజుపల్లిలో సోమవారం జరిగిన సమావేశంలో ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి ఆక్రమించుకున్నారని గ్రామస్తులు రేవూరి దష్టికి తీసుకురాగా ఆయన వెంటనే స్పందించారు.

మండలంలోని తీగరాజుపల్లి ఎంపీటీసీ పరిధిలోని తీగరాజుపల్లి గ్రామంలో తీగరాజుపల్లి, సోమ్లా తండ గ్రామాల, తిమ్మాపురం ఎంపీటీసీ పరిధిలోని తిమ్మాపురం గ్రామంలో తిమ్మాపురం, గాంధీనగర్, కొత్తగూడెం, నర్సానగర్ గ్రామాల, కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం జరిగినది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిలుగా ఎమ్మెల్యే రేవూరి పాల్గొని, మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రాహుల్‌గాంధీ ప్రధాని కావాలంటే వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్, బిజెపి పార్టీలకు ఓటు అడిగే హక్కు లేదని, టిఆర్ఎస్ పార్టీని గత ఎన్నికల్లో ప్రజలు బొంద పెట్టారని ఆ పార్టీకి డిపాజిట్ కూడా రాదని, బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ అవినీతి పరుడు భూ బకాసురుడని వర్ధన్నపేటలో గత ఎన్నికలలో చిత్తుగా ఓడించబడిన వ్యక్తి ఆరూరి రమేష్ అని అన్నారు. డబ్బు సంచులతో ఓటు అడగడానికి వస్తున్న బిజెపి టిఆర్ఎస్ లను మే 13న జరిగే పార్లమెంట్ ఎన్నికలలో చేతి గుర్తుకు ఓటు వేసి వారికి బుద్ధి చెప్పాలన్నారు.



- కాంగ్రెస్ పార్టీలో చేరికలు...

ఎల్గుర్ రంగంపేట్ గ్రామంలో మాజీ సర్పంచ్ ఇమ్మడి సమ్మయ్య,మాజీ సొసైటీ వైస్ చైర్మన్ కంది కిషన్, రజక సంఘం అధ్యక్షులు గట్టిగొప్పుల రవి, జనగాం సుదర్శన్ ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ కందగట్ల కళావతి నరహరి మండల పార్టీ అధ్యక్షుడు చొల్లేటి మాధవరెడ్డి అధికార ప్రతినిధిలు రావుల శ్రీనివాసరెడ్డి, జనగాం రమేష్, ఎంపీటీసీలు గూడ సంపత్ రెడ్డి, మెట్టుపల్లి మల్లయ్య, దుర్గారావు, గుగులోతు వీరమ్మ, సొసైటీ చైర్మన్ దొమ్మటి సంపత్ గౌడ్, మాజీ సర్పంచులు రమాగోపాల్, కిషోర్‌యాదవ్, పోతుల ప్రభాకర్, నాయకులు అచ్చనాగరాజు, హరిబాబు, అంజన్‌రావు, బిక్కిరెడ్డి సంధ్యారాణి, తీగల రాజేష్, యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ పథకంలో పేదవాడికి ఇండ్లు నిర్మిస్తాం

- యాసింగికి 100శాతం నీరు అందించాం

- రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యం

బలరాంనాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలి

- సమావేశంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నవతెలంగాణ- ఖానాపురం

ప్రతి పేదోడి సొంత ఇంటి కలను నెరవేర్చడానికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ పథకంలో ఇండ్లు నిర్మిస్తామని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మండలంలోని కొత్తూరు గ్రామంలో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికలవేళ ఓట్ల కోసమే గహలక్ష్మి పేరుతో ఇల్లు నిర్మిస్తామని అక్కరకు రాని ప్రొసీడింగ్ కాపీలు చేతిలో పెట్టి అర్హులను మోసం చేసిందని అన్నారు. ఇందిరమ్మ పథకంలో పార్టీలకతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికి ఇండ్ల నిర్మాణానికి సహాయం అందిస్తామని అన్నారు. రానున్న స్వాతంత్ర దినోత్సవం నాడు ఆగస్టు 15వ తారీకు రైతులకు రెండు లక్షల రుణమాఫీ కూడా చేస్తామని అన్నారు. రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేయడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని కోరారు. పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం కొత్తూరు గ్రామం నుండి 40 కుటుంబాలు, ధర్మ రావు పేట గ్రామం నుండి నాలుగు కుటుంబాలు, రంగాపురం గ్రామం నుండి నాలుగు కుటుంబాలు సుమారు 48 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. వారిని ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి తక్కలపేల్లి రవీందర్ రావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు, పాల్వాయి శ్రీను, దేవినేని జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



నెక్కొండ : ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, నర్సంపేట దొంతి మాధవరెడ్డి అంటే కేవలం పార్టీ ఎమ్మెల్యే మాత్రమే కాదని, ప్రజాసేవకుడిగా అందుబాటులో ఉంటూ పని చేస్తానని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. మండలంలోని చంద్రుగొండ గ్రామంలో 70మంది బీఆర్ఎస్‌కు చెందిన నాయకుల కుటుంబాలు సోమవారం ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో మాజీ వార్డు సభ్యులు సత్తూరి కవిత, చిదురబోయిన సమ్మయ్య, మంకాల నరసయ్య, మంకాల నరసింగం, మంకాల ఏకాంబరం, మాంకాల మొగిలి ,శ్రీదేవి మాంకాల రవి, మాంకాల సూరయ్య, మాంకాల చంద్రమౌళి తోపాటు పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరేగా ఎమ్మెల్యే దొంతి కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో నర్సంపేట పిసిసి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, పెండెం రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కెళ్ళపల్లి రవీందర్రావు, మండల పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిన కాంగ్రెస్, బీజేపీలు

మాజీ మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్సీ సిరికొండ

నవతెలంగాణ-పర్వతగిరి

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నేడు అమలు కాలేదని ఇప్పుడున్న పరిస్థితుల్లో కాంగ్రెస్, బిజెపి పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని వాటిపై ప్రజలకు పూర్తి నమ్మకం పోయిందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విమర్శించారు. మండల పరిధిలోని 14 ఎంపీటీసీ గ్రామాలైన అన్నారం షరీఫ్, కల్లెడ,దౌలత్ నగర్,చింత నెక్కొండ, ఏనుగల్, కొంకపాక, గోపనపల్లి, వడ్లకొండ, తుర్కల సోమారం, చౌటపల్లి, పర్వతగిరిలలో వరంగల్ పార్లమెంట్ బీ ఆర్ ఎస్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు కోసం సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశలలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కి అమలు చేయడం చేతకాక ప్రతిపక్షాల మీద నెపం వేస్తూ కాలయాపన చేస్తుందన్నారు. అనంతరం మండల పరిధిలోని చెరుకొమ్ము తండాకు చెందిన మాజీ సర్పంచ్ దారావత్ దేశిరాం,రావూరు గ్రామానికి చెందిన తుమ్మటి లక్ష్మీనారాయణ మరియు చెరువుకొమ్ము తండా, ఇస్లావత్ తండా,టూక్య తండా,బాజు తండా లకు చెందిన గిరిజనులు బీఆర్ఎస్ పార్టీ సొంత గూటికి చేరారు. వారికీ గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ బిజెపి పార్టీలపై ప్రజలకు నమ్మకం పోయిందని తెలంగాణ ప్రయోజనాలు తెలంగాణ హక్కులు కాపాడేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభపతి సిరికొండ మధుసూదన్ చారి,మండల బి ఆర్ ఎస్ అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి లు మేడిశెట్టి రాములు,పంతులు నాయక్, వైస్ ఎంపీపీ ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు,పర్వతగిరి సొసైటీ చైర్మన్ మనోజ్ కుమార్ గౌడ్, మండల కో ఆప్షన్ సభ్యుడు షబ్బీర్, వర్ధన్నపేట మాజీ జెడ్పీటీసీ మార్గం బిక్షపతి,కల్లెడ,టి. సోమారం మాజీ సర్పంచ్‌లు చిన్నపాక శ్రీనివాస్, ఏర్పుల శ్రీనివాస్, నాయకులు యుగేందర్ రావు, సంతోష్, గణేష్,బిక్షా నాయక్,జడల కష్ణ, రాపోలు యాకయ్య, గటిక మహేష్,సుభాషిణి వాసు,దేవేందర్, కోల మల్లయ్య, తౌటి దేవేందర్, ఆయా గ్రామాల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



బాధిత కుటుంబానికి ఎర్రబెల్లి పరామర్శ ...

మండలం లోని చింత నెక్కొండ గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ జీడీ మల్లయ్య గత కొద్ది రోజుల క్రితం మతి చెందగా సోమవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు విషయం తెలుసుకుని వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట స్థానిక నాయకులు గటిక మహేష్,జీడి గట్టయ్య ఉన్నారు.

నేడు సీఎం రేవంత్ రోడ్డు షో

'తూర్పు', 'పశ్చిమ'లో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

టిపిసిసి అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి వరంగల్, హన్మకొండ నగరాల్లో రోడ్డు షోను నిర్వహించనున్నారు. మంగళవారం సాయంత్రం 5గంటలకు వరంగల్ చౌరస్తాలో సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య గెలుపు కోసం ప్రచారం నిర్వహించనున్నారు. అనంతరం సాయంత్రం 6గంటలకు హన్మకొండ వేయిస్తంభాల దేవాలయం నుండి ర్యాలీగా సీఎం హన్మకొండ చౌరస్తాకు చేరుకుంటారు.చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం రోడ్డుషోలో ప్రసంగిస్తారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో రోడ్డు షోను విజయవంతం చేయడానికి మంత్రి కొండా సురేఖ పార్టీ కార్పొరేటర్లు, ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించి ఏర్పాట్లు చేస్తున్నారు. హన్మకొండ డిసిసి అధ్యక్షులు, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కార్పొరేటర్లు, డివిజన్ నేతలతో సమావేశాలు నిర్వహించి రోడ్డు షో విజయవంతానికి భారీగా జన సమీకరణకు ఏర్పాట్లు చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి రోడ్డుషోకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.



'నానీల కమ్మలు' పుస్తక ఆవిష్కరణ

నవతెలంగాణ-సంగెం

డాక్టర్ మడత భాస్కర్ రచించిన నానీల కమ్మలు పుస్తక ఆవిష్కరణ మహోత్సవం హనుమకొండలోని పిఆర్‌రెడ్డి ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా చక్రవర్తుల శ్రీనివాస్ వ్యవహరించగా, ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎం రఘు హాజరై మాట్లాడారు. మండలంలోని మొండ్రాయి గ్రామంలో జన్మించిన డాక్టర్ మడత భాస్కర్ కవిగా, రచయితగా, ఉపాధ్యాయునిగా సాహిత్యానికి ఎంతో కృషి చేశారన్నారు. ఆయన రచించిన నానీల కమ్మలు పుస్తక ఆవిష్కరణ అంకితోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరు కావడం ఎంతో అదష్టంగా భావిస్తున్నామని అన్నారు. మారుతున్న కాలానికి తన రచన సామర్థ్యాన్ని పెంచుకుంటూ పోటీ తత్వాన్ని అలవర్చుకుని సమాజాన్ని పునర్నిర్మించడంలో తనవంతు పాత్ర పోషిస్తున్న మడత భాస్కర్‌ను సభాముఖంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సినీ గేయ రచయిత మల్లిక్, కవయిత్రి నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ పంతంగి వెంకటేశ్వర్లు, పుస్తక సమీక్షకులు అవుసుల భాను ప్రకాష్, పుస్తక ప్రచురణ కర్త నేతల స్వామి, డాక్టర్ చింతం ప్రవీణ్, పుస్తక అంకిత స్వీకర్త కక్కెర్ల దయాకర్, ఉపాధ్యాయులు, కవులు రచయితలు, వడుప్సా జిల్లా ఉపాధ్యక్షులు మచ్చిక వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

గ్యారెంటీలతో బురిడీ కొట్టించిన కాంగ్రెస్

నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో అమలు చేస్తామన్న గ్యా రెంటీ పథకాలు ప్రజలకు అందించ కుండా గ్యారెంటీ పథకాల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించి ఆ పార్టీ అధికారంలోకి వచ్చిందని ఎంపీపీ వేములపేల్లి ప్రకాష్‌రావు అన్నారు. ఈ సం దర్భంగా వారు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండ లంలోని మను బోతులగడ్డ, బండమీది మామిడి తండా, కొత్తూరు, రాగంపేట, ధర్మారావుపేట గ్రామాల్లో ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీలను కలిసి బీఆర్ఎస్ అభ్యర్థి మాలోతు కవితకు మద్దతు తెలిపి కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అనంతరం వారు కూలీ లతో మా ట్లాడుతూ తెలంగాణ ప్రజానీకానికి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయని హా మీలతో తీరని ద్రోహం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ, కో-ఆప్షన్ సభ్యులు మస్తాన్, జాటోత్ సదర్ లాల్, వల్లెపు సోమయ్య, భాష బోయిన ఐలయ్య, ఆబోతు అశోక్, సొంటి లక్ష్మణ్,తేజావత్ బా లు, బుస అశోక్, జేరిపోతుల వెంకటేశ్వర్లు, జాటోత్ రమేష్, వెన్ను పూర్ణచందర్, కోరె రాము, శ్యామేల్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE-CUM- ASSISTANT SESSIONS JUDGE AT:WARANGAL

O.S.No.32 OF 2024

BETWEEN:

Smt. Dasari Subhadra & Others ...Plaintiff/s.

And

The Tahsildar, Warangal & Another,
All Concerned ...Defendants

To,
1.The Tahsildar, Warangal, Warangal Dist.T.S
2.The Tahsildar Uppal Mandal, Medchal Malkajgiri Dist, Telangana.
3.All Concerned

Please take notice that, the above-named Plaintiffs have filed above suit to declare them as legal heirs of late Sri.Dasari Bhadraiah, against the Defendants, the said case stands posted **to 27-06-2024** for your appearance, if anybody have any right or claim regarding the mention suit schedule property, the concern will be required to present before the Hon'ble Court **on 27-06-2024 at 10:30 am** either in person or through an advocate, failing which the matter will be decided ex-party.

(BY ORDER OF THE COURT)
NOTICE
Sd/-
P.DAMODAR REDDY, ADVOCATE
#H.NO.7-1-29, FLAT NO. BG-4, UNITED AVENUE NORTH END, LEELA NAGAR, AMEERPET, HYDERABAD, TELANGANA-500016. 9704638568.

ఈవీఎంల ప్రక్రియ పరిశీలించిన కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-హనుమకొండ

ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో వరంగల్ ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులోని స్ట్రాంగ్ రూముల వద్ద హనుమకొండజిల్లా పరిధిలోని పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాలకు సంబంధించి జరుగుతున్న ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చిమ, పరకాల నియోజకవర్గాల పరిధిలోని పోలింగ్ కేంద్రాలకు సంబంధించి సోమవారం వరకు కొనసాగిన ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి పరకాల, హనుమకొండ ఆర్డీవోలు డాక్టర్ కె.నారాయణ, వెంకటేష్, ఈసీఐఎల్ ఇంజనీర్లను వివరాలను అడిగి తెలుసుకుని పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల కమిషనింగ్ ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. ఎన్నికలలో వినియోగించే ఈవీఎంల



కమిషనింగ్ ప్రక్రియను ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులు, సిబ్బంది అత్యంత జాగ్రత్తగా పూర్తి చేయాలన్నారు.

ఈ సందర్భంగా వివిధ మండలాల తహశీల్దార్లు ఇతర అధికారులు, ఈసీఐఎల్ ఇంజనీర్లు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్‌ను పరిశీలించిన కలెక్టర్ పోస్టల్ బ్యాలెట్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్‌ను హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. హనుమకొండ ఆర్డీవో కార్యాలయం పక్కన ఉన్న ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించి వాటి వివరాలను సంబంధిత ఎన్నికల అధికారులను పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ గురించి అడిగి తెలుసుకున్నారు. పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ సందర్భంగా తహశీల్దార్ భావ్‌సింగ్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

- సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ వసుధ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



మహిళలు అన్నిరంగాల్లో రాణించాలని సిడబ్ల్యుసి చైర్ పర్సన్ వసుధ పిలుపునిచ్చారు. సోమవారం 4వ డివిజన్‌లోటస్ కాలనీ పెద్దమ్మగడ్డ ప్రాంతంలో ఉచిత టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ఆమె ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సిడబ్ల్యుసి చైర్‌పర్సన్ మాట్లాడుతూ మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి మగవారితో పోటుపడాలి మహిళలు అంటే కేవలం వంటింట్లోకు పరిమితం కాకుండా అన్ని ఉద్యోగ అవకాశాలలో మహిళలు ముందుండాలి మహిళలకు ఇలాంటి ఉపాధి అవకాశాలు ఏర్పాటు చేయడం సిరిస్వచ్ఛంద సేవ సంస్థకు చాలా అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమానికి సిరి స్వచ్ఛంధ సంస్థ అధ్యక్షులు డాక్టర్ పరికి సుధాకర్, సిడబ్ల్యుసి మెంబర్ ప్రతినిధులు, టీచర్ మౌనిక, పద్మ సుప్రజ, సుజాత, సనా, అనూష, ప్రవలిక తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లోకి భారీ చేరికలు

నవతెలంగాణ-నయీంనగర్



కాంగ్రెస్ పార్టీలోకి వలసలు ముమ్మరంగా సాగుతున్నాయి. సుబేదారి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో సోమవారం గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ అధ్యక్షుడు కొంక హరిబాబు ఆధ్వర్యంలో గోపాల్‌పూర్ ఆటోడ్రైవర్స్ యూనియన్ సభ్యులు 50 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన వారందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని, నాయకుడే ఒక సేవకుడి లాగా పని చేస్తున్న తరుణంలో ప్రజలందరూ ఆకర్షితులై కాంగ్రెస్‌లో చేరుతున్నారని, వర్ధన్నపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ బలం రోజురోజుకు పుంచుకుంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పాత, కొత్త అనే విభేదాలు లేకుండా కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 56వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు చింతా రమేష్ గౌడ్,భూక్య శంకర్ నాయక్, రుద్రోజు మహీంద్రనాథ్,భూక్యవిజయ్, జనప సారంగపాణి, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కేయూకు సెలవులు ప్రకటిస్తే ఉద్యమిస్తాం

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కాకతీయ యూనివర్సిటీకి సెలవులు ప్రకటిస్తే ఉద్యమాలు చేస్తామని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. సోమవారం ఎస్ఎఫ్ఐ, బీఎస్ఎఫ్ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో కేయూ రిజిస్ట్రార్ మల్లారెడ్డికి సెలవులు ఇవ్వద్దని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంద శ్రీకాంత్ మాట్లాడుతూ కాకతీయ యూనివర్సిటీకి సెలవులు ప్రకటిస్తే గ్రూప్స్, టెట్ , టిఎస్ఏ అలాగే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారన్నారు. యూనివర్సిటీ విద్యార్థులు అంతా కూడా లైబ్రరీలలో ప్రభుత్వ ఉద్యోగాలకు సన్నాద్ధమవుతున్నారని పేర్కొన్నారు. ఈ సందర్భాల్లో యూనివర్సిటీకి సెలవులు ప్రకటిస్తే ప్రభుత్వ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న విద్యార్థులు తీవ్రంగా నష్టపోతారని వాళ్ల మేలుకోరి హాస్టల్స్ ను తెరిచే ఉంచాలని డిమాండ్ చేస్తున్న వినతిపత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ కేయూ ఉపాధ్యక్షులు బిరెడ్డి జశ్వంత్, బీఎస్ఎఫ్ ఇన్చార్జ్ కల్లెపల్లి ప్రశాంత్, అధ్యక్షులు శివ, రాజారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కడియం కావ్యకు టీడీపీ శ్రేణుల మద్దతు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా




లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి టీడీపీ మద్దతు పలుకుతోందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ ఎండి. రహీమ్ తెలిపారు.ఆ మేరకు సోమవారం హనుమకొండలోని ఎమ్మెల్యే కడియం శ్రీహరిని టీడీపీ నేతలతో కలిసి మద్దతు ప్రకటించారు. కడియం శ్రీహరి తో వారికి ఉన్న సంబంధాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ టీడీపీ మద్దతు ప్రకటించడం పట్ల స్వాగతిస్తున్నట్లు వారికి ఎల్లవేళలా తన అండ దండలు ఉంటాయని టీడీపీ శ్రేణులు తన కూతురు డాక్టర్ కడియం కావ్య గెలుపుకు సంపూర్ణ సహకారం అందించాలన్నారు. కడియం శ్రీహరి కలిసిన వారిలో తెలుగుదేశం పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఇన్చార్జి ఎండి రహీం తోపాటు నియోజకవర్గ నాయకులు బర్ల యాకూబ్, కుసుమ శ్యాంసుందర్, కిన్నెర సుధాకర్, మాడగాని మనోహర్, అనిశెట్టి సతీష్, బైరీ శేషాద్రి, హరిదాస్యం సురేష్, బింగి మల్లేష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మోడీ పాలనలో రైతులకు అన్యాయం

- కుడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాంరెడ్డి

నవతెలంగాణ-ఆత్మకూర్



కాంగ్రెస్ పార్టీ మాటల ప్రభుత్వం కాదని,చేతల ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రామ్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి కడియం కావ్య చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వెంకట్రాం రెడ్డి మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో 35 ఏళ్ల తర్వాత ఒక మహిళకు అవకాశం వచ్చిందని,సేవే లక్ష్యంగా కడియం కావ్య పేదలకు వైద్యం అందిస్తుందని,ప్రజలకు మరింత సేవ చేయాలనే లక్ష్యంతో మీ ముందుకు వచ్చిన కావ్య ను గెలిపించాలని అన్నారు. పరకాల నియోజకవర్గం నుండి 1 లక్ష మెజారిటీ ఇవ్వాలని కోరారు.బిజెపి అధికారంలోకి వస్తే ప్రజలకు కష్టాలు తప్పవని అన్నారు.

రాజ్యాంగంలోని హక్కులను కాలరాసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని, రాజ్యాంగంలో ఏదైనా మార్పు జరిగితే ప్రతి ఒక్కరిపై ప్రభావం చూపుతుందని, ప్రజలుగౌరవప్రదమైన జీవితాన్ని గడపలేరని,వారి హక్కులు, ప్రశ్నించే హక్కును కోల్పోతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎ సిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, స్థానిక మాజీ సర్పంచ్ పర్వతగిరి రాజు, కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మత్య శాఖ చైర్మన్ బయ్యా తిరుపతి, టౌన్‌పార్టీ ప్రధాన కార్యదర్శి అలువాల రవి, కిసాన్ సెల్ అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి, యూత్ ప్రధాన కార్యదర్శి తనుగుల సందీప్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అసలు సినిమా ఏమిటో బీజేపీ నేతలు చెప్పాలి ?

- నిజానిజాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్లాలి
- బీజేపీ బంధీఖాన నుండి దేశాన్ని విముక్తి చేద్దాం
- బుక్‌లెట్ ఆవిష్కరణలో సీపీఎం జిల్లా కార్యదర్శి చక్రపాణి



నవతెలంగాణ-హన్మకొండ

అసలు సినిమా ముందుందని అంటున్న బీజేపీ నేతలు అదేంటో ఎన్నికల ముందే చెప్పాలని బీజేపీ బందిఖానా నుంచి దేశాన్ని విముక్తి చేయాలని 10 ఏండ్ల మోడీపాలన ప్రజాకంటకంగా ఉందని సీపీఎం హనుమకొండ జిల్లాకార్యదర్శి బొట్ల చక్రపాణి విమర్శించారు. సోమవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సారంపెల్లి వాసుదేవరెడ్డి, ఎం.చుక్కయ్య, టి.ఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యులు గొడుగు వెంకట్, మంద సంపత్, నాయకులు డి.భాను నాయక్ లతో కలిసి 'బీజేపీ బందిఖానా నుండి దేశాన్ని విముక్తి చేద్దాం' అనే బుక్‌లెట్‌ను ఆయన ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా చక్రపాణి మాట్లాడుతూ. బీజేపీ నాయకులు, ప్రధాని మోడీ మళ్లీ మూడోసారి గెలవాలని తాపత్రయ పడుతున్నారని చెప్పారు. కానీ వారి మాటలు, వారి చేతలు చూస్తే తీవ్రమైన భయాందోళనలో ఉన్నట్టు అర్థమవుతోందని ఎద్దేవా చేశారు. అందుకే డంబాచారాలకుపోతూ, అబద్ధాలను వల్లె వేస్తూ మభ్యపెడుతున్నారని విమర్శించారు. ఈ క్రమంలో బీజేపీ బండారాన్ని బయట పెట్టేందుకు తెలంగాణ వ్యాప్తంగా విస్తతంగా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. రకరకాల రూపాల్లో దాని అబద్ధాల ప్రచారాన్ని ఎండగట్టాలని సూచించారు. లోక్‌సభ ఎన్నికల్లో 370 నుంచి 400 సీట్లు గెలుస్తామని ఊదరగొట్టిన మోడీ.. ఇప్పుడా మాటలకు విరామమిచ్చారని గుర్తుచేశారు. 'మంగళ సూత్రాలు కూడా గుంజు కుంటుందని, ముస్లింలకు రిజర్వేషన్లు తీసేస్తాం'అంటూ రెచ్చగొట్టే ప్రసంగాలు చేస్తున్నారన్నారని ఆందో ళన వ్యక్తం చేశారు. ప్రజలను సెంటిమెంటుతో పా టు మతోన్మాదాన్ని రెచ్చగొట్టటంద్వారా గెలవాలను కుంటున్నారని విమర్శించారు. కానీ ఆ పాలన ఎం త అధ్వాన్నంగా ఉందో పదేండ్లపాలన చూస్తే అర్థమవుతోందని వివరించారు. దేశంలో మోడీ హయాంలో నిరుద్యోగం విపరీతంగా పెరిగిందన్నారు. మొత్తం మీద 20శాతం చదువుకున్న వారు నిరుద్యోగులుగా ఉన్నారని చెప్పారు. అసమానతలు విపరీతంగా పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత పదేండ్లలో రూ. 7వేల కోట్లకు పైబడి ఆస్తి కలిగిన బిలియనీర్ల సంఖ్య 60 మంది నుంచి 220 మందికి ఎలా పెరిగిందో చెప్పాలని ప్రశ్నించారు. పారిశ్రామి కీకరణ పూర్తిగా స్తబ్దతలోకి పోయిందన్నారు. అవినీతి బాగా పెరిగిందని చెప్పారు. ఎలక్టోరల్ బాండ్లలో సగం బీజేపీ దక్కించుకుందనీ, ఆ రకంగా ఇచ్చిన వారికి రాయితీలు ఇచ్చిందనీ, వారి అవినీతి ఈ దెబ్బతో మాఫీ అయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ దేశంలో ప్రజాస్వామ్యాన్ని ఖూని చేస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు.

లౌకికవాదాన్ని పాతి పెట్టేందుకు అది శతవిధాలా ప్రయత్నిస్తోందని చెప్పారు. ఇదంతా కేవలం ట్రైలరే...అసలు సినిమా ముందుందంటూ చెబుతున్నారని గుర్తు చేశారు. అసలు సినిమా అంటే ఏమిటి? మూడు వ్యవసాయ నల్ల చట్టాలను తిరిగి రైతులపై బలవంతంగా రుద్దుతారా..? నాలుగు లేబర్ కోడ్‌లను రాష్ట్రాలతో నిమిత్తం లేకుండా అమలు జరిపి, కార్మికులపై భారం మోపుతారా? గిట్టుబాటు ధర ఇవ్వకుండా రైతులను అణచేస్తారా? సీఏఏను అమలు జరిపి, మైనార్టీలకు పౌరసత్వం లేకుండా, ద్వితీయ శ్రేణిపౌరులుగా పరిగణిస్తారా..? ప్రజాస్వామిక హక్కులు కాలరాస్తారా? వన్‌నేషన్, వన్ ఎలక్షన్ ద్వారా ఏకవ్యక్తి పరిపాలనను అమలు చేస్తారా? చెప్పాలంటూ నిలదీశారు. వీటి కోసమే అయితే.. అలాంటి సినిమా మనకొద్దనీ, ఆ సినిమాను వదిలించుకోవడం మంచిదని సూచించారు. లేకపోతే దేశానికి భవిష్యత్తే లేదని ఆయన హెచ్చరించారు.

అలాగే సీపీఐ (ఎం) చూపే ప్రత్యామ్నాయ విధానాలను కూడా ప్రజలకు వివరించాలని చక్రపాణి ఈ సందర్భంగా కోరారు. బీసీలకు కుల గణన కావాలి, అది చేయాల్సిన అవసముందని అన్నారు. 50శాతం రిజర్వేషన్ సీలింగ్‌ను ఎత్తివేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌ను అమలు చేయాలని కోరారు. మైనార్టీలకు, మహిళలకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. 'ఉపా'లాంటి చట్టాల్ని ఎత్తేయాల్సిన అవసరముందని చెప్పారు. ఇలాంటి ఒక ప్రత్యామ్నాయ ప్రణాళికతో సీపీఐ(ఎం) ప్రజల ముందుకు పోతోందని స్పష్టం చేశారు. మొత్తం ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాలనీ, కార్మికులకు కనీస వేతనాలిచ్చి వారి కొనుగోలు శక్తి పెంచాలన్నారు. లౌకికత్వాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే వారిని, అలాంటి వాటి కోసం పనిచేసే వారిని లోక్‌సభ ఎన్నికల్లో గెలిపించాల్సిన అవసర ముందని చెప్పారు. బీజేపీని చిత్తుచిత్తుగా ఓడించాలని, ఇండియా కూటమిలో భాగంగా సిపిఎం మద్దతుఇస్తున్న వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యాన్ని గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్, బీజేపీలకు ప్రజలను ఓటు అడిగే హక్కులేదు

- నన్ను గెలిపిస్తే వరంగల్ రూపురేఖలు మారుస్తా
- మీట్ ది ప్రెస్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్



నవతెలంగాణ-హన్మకొండ

గత పదేళ్లుగా కేంద్రంలో పరిపాలిస్తున్న బీజేపీకి ఐదు నెలలుగా రాష్ట్రంలో పరిపాలిస్తున్న కాంగ్రెస్ పార్టీకి పార్లమెంటు ఎన్నికల్లో ఓటు అడిగే హక్కు లేదని బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మారెపల్లి సుధీర్ కుమార్ అన్నారు. సోమవారం వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన మీట్ ద ప్రెస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను హనుమకొండ జిల్లాలో జన్మించానని విద్యాభ్యాసం కూడా హనుమకొండ జూనియర్ కాలేజీలో చదువుకున్నానని నేను పక్క లోకల్ అని వరంగల్ ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలవబోతున్నానని ఆశాభావం వ్యక్తం చేశారు. అయితే కొన్ని పార్టీలు జన్మభూమి ,కర్మభూమి లాంటి పదాలతో ఓటర్లను మభ్యపెడుతున్నారని అన్నారు. ఎంతో చారిత్రాత్మకమైన వరంగల్ నగరాన్ని సర్వనాశనం చేసింది కాంగ్రెస్ బీజేపీ పార్టీలే నని ఎప్పుడో రావలసిన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, మామునూరు విమానాశ్రయం రాకపోవడానికి ఆ పార్టీల నిర్లక్ష్యమే అన్నారు. విమానాశ్రయానికి సరిపోడే1975 ఎకరాల భూమి ఉన్న దానిని విమానయ సంస్థకు ప్రభుత్వాలు ఇవ్వడం లేదని అన్నారు. అంతర్జాతీయ విమానాశ్రయాలు 100కిలోమీటర్ల లోపు ఉండకూడదని గత కేంద్ర ప్రభుత్వాలు మభ్యపెడుతున్నాయని నేను కూడా నిజమైన అని అనుకున్నాను కానీ కేరళలో 98 కిలోమీటర్లకే రెండు విమానాశ్రయాలు ఉన్నాయని అన్నారు.

వరంగల్‌లో అజంజాహి మిల్లు మూతపడడానికి కారణం కూడా కాంగ్రెస్ పార్టీ అని దాంతోపాటు అనేక పరిశ్రమలు లేదర్ ఫ్యాక్టరీ, రంగషాయిపేట్ పేటలో హస్త గల అభివద్ధి పరిశ్రమ కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే మూతపడ్డాయని అన్నారు. మళ్లీ కాంగ్రెస్ ను గెలిపిస్తే భూపాలపల్లి ,ములుగు, హనుమకొండ, మహబూబాబాద్, జనగాం జిల్లాలు రద్దవుతాయని కాబట్టి ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు.

గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనే నన్ను గెలిపిస్తుంది...

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భంచిన తర్వాత గత పదేళ్ల టీఆర్ఎస్ పార్టీ పరిపాలన కెసిఆర్ దక్షతే నన్ను గెలిపిస్తుందని అన్నారు. వరంగల్లో 24 అంతస్తుల మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ,వస్త్ర పరిశ్రమను అభివద్ధి చేయడానికి సంగెం లో మెగా టెక్స్టైల్‌పార్క్, వరంగల్లో ఐటీ పరిశ్రమ లాంటి అనేక అభివద్ధి కార్యక్రమాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో పల్లె ప్రగతి పట్టణ ప్రాంతాల్లో పట్టణ ప్రగతితో రాష్ట్రం ఎంతో అభివద్ధి సాధించిందని అన్నారు. కెసిఆర్ పరిపాలనలో రైతులు సుఖంగా ఉన్నారని గత ఐదు నెలల కాంగ్రెస్ పాలనలో తిరిగి రైతులు ప్రమాదంలో పడ్డారని రైతుబంధు లాంటి పథకాన్ని పంటలు పండించే ముందు వేస్తారని కానీ రైతు పంటలు కోసుకున్న తర్వాత ప్రభుత్వం ఎన్నికల ముందు ఓట్ల కోసమే రైతుబంధు వేస్తామని అబద్ధపు హామీలు ఇస్తుందని అన్నారు.

వరంగల్ నగర రూపురేఖలు మారుస్తా....

నేను వామపక్ష భావాలు కలిగిన వ్యక్తినని ఎలాంటి భూ ఆక్రమణలు చేయలేదని అవినీతికి దూరంగా ఉంటానని నన్ను గెలిపిస్తే విభజన హామీలైన కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఒక ఫ్యాక్టరీ సాధించేందుకు కషి చేస్తానని భూపాలపల్లిలో రైల్వే స్టేషన్ ఏర్పాటుతోపాటు వరంగల్ అన్ని రంగాలలో అభివద్ధి చెందడానికి పార్లమెంట్ లో పోరాడుతానని అన్నారు

యువత ఆలోచించి ఓటు వేయాలి...

పార్లమెంటు ఎన్నికల్లో గెలుపు యువతపైనే ఆధారపడి ఉందని రాష్ట్రాన్ని విధ్వంసం చేయడం కోసం బిజెపి ప్రయత్నిస్తుందని యువతను అభివద్ధి పైనే ఆలోచించకుండా మతం పైకి ఆలోచింపచేసేలా కుటిల ప్రయత్నం చేస్తుందని కాబట్టి వరంగల్ అభివద్ధి కావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ మీట్ ద ప్రెస్ కార్యక్రమంలో వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, యూనియన్ నేతలు బిఆర్ లెనిన్, గడ్డం రాజిరెడ్డి, గాడి పెళ్లి మధు, టీడబ్ల్యూజేఎఫ్ హనమకొండ జిల్లా అధ్యక్షుడు టీవీ.రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-ఆత్మకూరు



మండలంలోని హౌజుబుజుర్గు గ్రామానికి చెందిన నిమ్మల మధు గురువారం సాయంత్రం గుండెపోటుతో మృతి చెందాడు. విషయం తెలుసు కు న్న జిల్లా కాంగ్రెస్ యువ నాయకుడు రేవూరి రణధీర్ రెడ్డి సోమవారం మధు కుటుంబ సభ్యులకు కలిసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మ ధు కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అనం తరం 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మార్క సుమలత రజనీకర్ గౌడ్, మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు షేక్ ఖాసిం, కుమారస్వామి, దామెర రాజు, యూత్ అధ్యక్షులు సయ్యద్ షరీఫ్, సయ్యద్ కరీం తదితరులు పాల్గొన్నారు.

నవధాన్యాల విత్తనాలతో అధిక దిగుబడి

నవతెలంగాణ-కమలాపూర్

రైతులు అధికంగా రసాయన ఎరువులు వాడకంతో భూమి సారవంతం తగ్గిపోతుందని బీసీఐ క్షేత్ర సహాయకుడు కంచం అనీల్ అన్నారు. సోమవారం మండలంలోని పంగిడిపల్లిలో డబ్ల్యూ డబ్ల్యూఎఫ్(బీసీఐ)నవక్రాంతి రైతు ఉత్పత్తిదారుల సంస్థ, ఎస్ఎల్ఎం ప్రాజెక్ట్ అధ్వర్యంలో పునరుత్పాదక వ్యవసాయంలో భాగంగా గ్రామంలోని బీసీఐ రైతు చేనులో నవధాన్యాల విత్తనాలు చల్లారు. ఈ కార్యక్రమంలో సార్థన్ స్వామి, డి శ్రీనివాస్, సురేష్, రాజు, సుధాకార్, శంకర్, చేరలు ,లింగయ్య, కష్ణయ్య, అశోక్ రాములు, రాజేందర్, కృష్ణ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు వొడితెల పరామర్శ

నవతెలంగాణ-ఎల్కతుర్తి



మండలంలోని దామెర గ్రామంలో సాతూరి అయిలయ్య చింతలపల్లిలో పక్కీర్ మహమ్మద్ , లొల్లెటీరమేష్, గోపాల్‌పూర్‌లో బుర్ర రాజేష్‌లు ఇటీవల మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను మాజీ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పరామర్శిం వారి మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పిట్టల మహేందర్, ఎంపీపీ మేకల స్వప్న, వైస్ ఎంపీపీ తంగడ నాగేష్, సొసైటీ చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ చైర్మన్ శేషగిరి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, సీనియర్ నాయకులు ఎల్తూరి స్వామి, హుజురాబాద్ బ్యాంకు డైరెక్టర్ తంగెడ మహేందర్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, అల్లకొండ రాజు, కోరే రాజకుమార్, వేముల సమ్మయ్య, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-ఐనవోలు

పార్లమెంటు ఎన్నికలలో భాగంగా వర్ధన్నపేటలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కును వినియోగించుకున్నట్లు టీఎస్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి చుంచుకాల లింగారావు ఒక ప్రకటనలో తెలిపారు. అలాగే ఉపాధ్యాయులందరు తమ పోస్టల్ బ్యాలెట్ ను ఈ నెల ఎనిమిదో తేదీ కల్లా వినియోగించుకోవాలని కోరారు.12%దీ టశీతీఎ% నింపిన వారికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం ఉండదని, డ్యూటీ పడ్డ పోలింగ్ కేంద్రంలో %జుణజ% ద్వారా ఓటు వేసే సౌకర్యం ఉంటుందని, అక్కడే 13వ తేదీన ఓటు వేయవలసి ఉంటుందని కోరారు.

నేడు పశ్చిమలో సీఎం రోడ్ షో కార్నర్ మీటింగ్

- ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం సాయంత్రం 6 గంటలకు హన్మకొండ లో వేయిస్థంబాల గుడి నుండి హన్మ కొండ చౌరస్తా వరకు ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రోడ్‌షో కార్యక్రమం అనంతరం చౌరస్తాలో కార్నర్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని కావున కాంగ్రెస్ పార్టీ నాయకులూ, కార్యకర్తలు, డివిజన్ అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షా కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చే యాలని ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి కోరారు.

సమస్యల పరిష్కారానికి సీఎం సానుకూలం

- మాజీ ఎమ్మెల్సీలు మోహన్‌రెడ్డి, పూల రవీందర్

నవతెలంగాణ-హన్మకొండ



ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించేందుకు, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని మాజీ ఎమ్మెల్సీలు బి. మోహన్‌రెడ్డి, పూల రవీందర్ పిలుపునిచ్చారు. వరంగల్ ప్రెస్ క్లబ్లో వారు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఉపాధ్యాయుల పెండింగ్ సమస్యలపై ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించామని, ఆయన సానుకూలంగా స్పందించారని చెప్పారు. ఎన్నికల కోడ్ ముగియగానే సమస్యల పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పెండింగులో ఉన్న నాలుగు డీఏల్లో రెండింటిని, ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఆరోగ్య కార్డులు, పెండింగ్ బిల్లులను జూన్ 30 లోగా విడుదల చేస్తామని చెప్పారని వివరించారు. ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులు చేపట్టాలని, ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని, పాఠశాలలకు ఉచితంగా విద్యుత్తు సరఫరా చేయాలని, సర్వీసు పర్సన్లను నియమించాలని, ఎస్‌జీటీ నుంచి స్కూల్ అసిస్టెంట్ ఉద్యోగోన్నతులకు ఐదేళ్ల టెట్ నుంచి మినహాయించాలని మోహన్‌రెడ్డి, రవీందర్ కోరారు.

ఈ సమావేశంలో పీఆర్‌టీయూ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు బాల్నే రామయ్య, ఎం.మధు, జి.సత్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయులు దు ప్పటి మొగిలయ్య అంజిరెడ్డి, మధుసూదన్ రెడ్డి, విజేందర్ రెడ్డి, ప్రభాకర్ రాజు, రాజిరెడ్డి, మల్లారెడ్డి, విశ్రాంత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎంపీటీసీలు

నవతెలంగాణ-శాయంపేట



మండల పరిధిలోని ఎంపిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, బీఆర్ఎస్ నాయకులు సోమవారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. మండలంలోని పెద్దకోడపాక, గట్లకానిపర్తి ఎంపిటిసిలు వావిలాల వేణుగోపాల ప్రసాద్, బత్తిని రజని, పరకాల ఏఎంసి వైస్ చైర్మన్ మారపల్లి నందం, రైతు కోఆర్డినేటర్ బత్తిని సత్యనారాయణ, మాజీ ఎంపిటిసిలు మంద ప్రభాకర్, చింతల భాస్కర్, వినుకొండ శంకరాచారి, నాయకులు మారపల్లి రంగుబాబు, ధైనంపల్లి పాపయ్యతో పాటు మరి కొంతమంది కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే జీఎస్సార్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈనెల 13న జరగనున్న పార్లమెంట్ ఎన్నికలలో పాత, కొత్త నాయకులు కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాష్, మాజీజెడ్పిటిసి చల్లా చక్రపాణి, నాయకులు మారపల్లి రవీందర్, చింతలభాస్కర్, మారేపల్లి కట్టయ్య, బాసానిరవి తదితరులు పాల్గొన్నారు.

నవజాత శిశువు బాధ్యత మహిళాభివృద్ధి శిశుసంక్షేమ శాఖదే

- జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ

నవతెలంగాణ-సుబేదారి



నవజాత శిశువు బాధ్యత మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖదే అని బాలల సంక్షేమ సమితి, కారా నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని, మెరుగైన వైద్యసహాయం అనంతరం శిశువును శిశు గృహకు అప్పగిస్తాం అని 60 రోజుల్లో చట్టబద్ధ దత్తత ప్రక్రియకు చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి కే.మధురిమ అన్నారు. శనివారం బతికుండగానే పూడ్చిపెట్టిన నవజాత శిశువు ప్రస్తుతం ఎంజిఎం ఆసుపత్రిలో మెరుగైన వైద్యసహాయాన్ని సంబంధిత విభాగ వైద్యులు అందిస్తున్నారని జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అన్నారు. గత శని ఆది, సోమవారాల్లో వివిధ మాద్యమాల ద్వారా వస్తున్న కథనాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా దత్తత వనరుల విభాగం చైల్డ్ హెల్ప్ లైన్ విభాగాల అధికారులకు ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం నిర్వహించి మాట్లాడుతూ ఇప్పటివరకు శిశువు భవిష్యత్ రక్షణ సంరక్షణ అంశాలకు సంబంధించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్, జిల్లా బాలల పరిర క్షణ విభాగం, చైల్డ్ హెల్ప్ లైన్ సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని అన్నారు. శిశువు తల్లితండ్రుల వివరాలు, ఆచూకీ తెలిస్తే వారికి అప్పగిస్తామని అయితే ఆ దిశగా దామెర పోలీస్ లు విచారణ కొనసాగిస్తున్నారని, ఆచూకీ దొరకనట్లైతే నిబంధనల ప్రకారం జిల్లా బాలల సంక్షేమ సమితి ఆదేశాలతో స్థానిక శిశు గహకు అప్పగించి బాలల న్యాయ చట్టం, అమెండ్మెంట్ 2022 ప్రకారం కేంద్ర దత్తత వనరుల సంస్థ నియమావళి ప్రకారం అరవై రోజుల్లో చట్ట బద్ద దత్తత ప్రక్రియకు చర్యలు తీసుకుంటామని అన్నారు.

నవజాత శిశువు ఆరోగ్యం గురించి ఎప్పటికప్పుడు ఎంజీఎం విభాగాల వారి సమన్వయంతో తెలుసుకొని తదుపరి చర్యలు తీసుకుంటామని అన్నారు. మహిళా శిశు సంక్షేమమే లక్ష్యంగా అన్ని వివిధ శాఖల సమన్వయంతో పని చేస్తున్నామని అన్నారు. సమీక్ష సమావేశం లో ఇన్చార్జి జిల్లా బాలల పరిరక్షణ అధికారి ఎస్ ప్రవీణ్ కుమార్, శిశు గహ మేనేజర్ దూడం నగేష్, చైల్డ్ హెల్ప్ లైన్ కో-ఆర్డినేటర్ సింగారం భాస్కర్, సోషల్ వర్కర్ సంగి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

ఆడపిల్లలు వద్దనుకుంటే మాకు అప్పగించండి ...

మొదటి రెండు సంతానంలో ఆడపిల్లే పుట్టింది, మూడవ సంతానంలో కూడా ఆడపిల్ల పుట్టింది అని వద్దనుకుంటే వద్దనుకొనే తల్లి తండ్రులు మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ అనుబంధ సంస్థ జిల్లా దత్తత వనరుల విభాగంకు అప్పగించాలని ఇట్టి విషయంలో నేరుగా సంప్రదించవచ్చని, మట్టిలో పూడ్చి పెట్టి, చెత్తకుప్పలో పడేసే లాంటి హదయవిదారక సంఘటనలకు పాల్పడవద్దని, ఆడ మగ శిశువు ఎవరు వద్దు అనుకున్నా నేరుగా సంప్రదించి అప్పగిస్తే చట్టబద్ధ దత్తత ప్రక్రియకు చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ అధికారి కే మధురిమ అన్నారు. దేశవ్యాప్తంగా పిల్లలు లేని వారు చట్టబద్ధమైన దత్తతకు దరఖాస్తు చేసుకున్నారని అలాంటివారికి పిల్లల్ని దత్తతకు అప్పగిస్తామని మధురిమ అన్నారు.

మూడో వార్డులో కాంగ్రెస్ ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆ పార్టీ జిల్లానాయకులు మోర్తాల ప్రభాకర్ ఆధ్వర్యంలో సోమవారం మూడో వార్డులో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. వార్డులోని జీఎంఆర్ కాలనీలో గడపగడపకు తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వార్డు పార్టీ అధ్యక్షులు మచ్చ ప్రవీణ్, ఉపాధ్యక్షులు గజ్జల నితిన్, సహాయ కార్యదర్శి గౌరోజు దేవేందర్, యూత్ అధ్యక్షులు గొలుసుల భాస్కర్, ప్రభాకర్, అంజనా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రేవన్న చర్యలను ఖండించిన మహిళా కాంగ్రెస్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్



అఖిలభారత కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు అల్కలంబ, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సునీతారావు ఆదేశాల మేరకు స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో మహిళా కాంగ్రెస్ నేతలు కర్నాటకలో జరుగుతున్న అమానవీయ సంఘటనలను ఖండిస్తూ సోమవారం నిరసన ప్రదర్శన చేశారు. అక్కడి నేత రేవన్నను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కర్నాటక రాష్ట్రంలో ఆడవారికి రక్షణ కరువైందని, చిన్నపిల్లల నుండి ముసలి వాళ్ళ వరకు అకృత్యాలకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు బడికె ఇందిర, మున్సిపల్ ఫ్లోర్ లీడర్, మహిళా కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ వంగాల కళ్యాణి, పట్టణ అధ్యక్షురాలు జక్కుల అనిత, జనగామ మండల అధ్యక్షురాలు కాముని జయ, మైనార్టీ అధ్యక్షురాలు మున్ని బేగం, సుజాత, నవనీత, ఉమామహేశ్వరి, తాటి సుమతి, సమీనా తదితర మహిళా నాయకులు పాల్గొన్నారు.



క్రీడా సామాగ్రి పంపిణీ చేసిన కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

మే 1 నుండి 31 వరకు జిల్లాలో నిర్వహించే వేసవి క్రీడా శిక్షణ శిబిరాలకు సంబంధించిన క్రీడాసామాగ్రిని సోమవారం కలెక్టరేట్‌లోనితన కార్యాలయంలో కలెక్టర్ రిజ్వాన భాషా షేక్ కోచ్‌లకు అందజేశారు. యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో వివిధ ప్రదేశాల్లో కబడ్డీ, అథ్లెటిక్స్, వాలీబాల్, పుట్బాల్, బాక్సింగ్, సాఫ్ట్బాల్ తదితర క్రీడల్లో 10 వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఏర్పాటు చేశారు. ఆయా శిక్షణ శిబిరాల్లో అందిస్తున్న శిక్షణను బాలబాలికలు సద్వినియోగం చేసుకోవాలని, తద్వారా తమ క్రీడా నైపుణ్యాన్ని మెరుగుపరుచుకోవాలని కోరుతూ కలెక్టర్ ఆయా క్రీడా సామాగ్రిని అందజేశారు. జనగామ మినీ స్టేడియంలో ఇచ్చే అథ్లెటిక్స్‌కు శిక్షకుడిగా టి.రంజిత్ కుమార్, ధర్మకంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించే కబడ్డీ శిక్షణ శిబిరానికి సురేందర్, స్టేషన్‌ఘన్పూర్‌లోని విద్యా జ్యోతి డిగ్రీ కళాశాల మైదానంలో ఇచ్చే ఫుట్‌బాల్ శిక్షణకు మహేష్, జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో ఇచ్చే బాక్సింగ్ శిక్షణకు రాజు,పాలకుర్తి మండలం చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఇచ్చే సాఫ్ట్ బాల్ శిక్షణకు సందీప్, పాలకుర్తి మండలం చెన్నూరు మహర్షి పాఠశాలలో వాలీబాల్ శిక్షణకు కుమార స్వామి శిక్షకుడిగా, దేవరుప్పుల మండలం కడవెండి సెయింట్ జోహుడి బిట్టో ఉన్నత పాఠశాలలో కబడ్డీకి శిక్షకుడిగా ఆంజనేయులు, జాఫర్‌ఘడ్ మండలం తమ్మడపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో మార్షల్ ఆర్ట్స్ శిక్షణకు రాజేంద్రన్, నర్మెట్ట ఉన్నత పాఠశాలలో మార్షల్ ఆర్ట్స్‌కు బాబు, చిల్పూర్ పాఠశాలలో కబడ్డీ శిక్షణకు నాగరాజు కోచ్‌లుగా వ్యవహరిస్తారని జిల్లా యువజన, క్రీడల అధికారి వెంకట్ రెడ్డి తెలిపారు.



పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్ : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ

ఈవీఎంల కమిషనింగ్‌ను అత్యంత జాగ్రత్తగా, పకడ్బందీగా పూర్తిచేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సిబ్బందిని ఆదేశించారు. లోక్‌సభ ఎన్నికల పోలింగ్ (మే 13)న జరగనున్న నేపథ్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో జరుగుతున్న జరుగుతున్న ఈవీఎం, వీవీ ప్యాట్‌ల కమిషనింగ్ ప్రక్రియను ఉప ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్‌తో కలిసి ఆయన పరిశీలించారు.ఈసందర్భంగా బ్యాలెట్ యూనిట్లు, వీవీ ప్యాట్లలో బ్యాలెట్ పేపర్, అభ్యర్థులకు కేటాయించిన ఎన్నికల గుర్తులను అమరుస్తున్న తీరును పర్యవేక్షించారు. పోలింగ్ కేంద్రాల వారీగా కమిషనింగ్ పూర్తిచేయాలన్నారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను తప్పనిసరిగా అమలయ్యేలా చూడాలన్నారు.జనగామనియోజకవర్గానికి చెందిన (278) పోలింగ్ కేంద్రాలకు సంబంధించి (25 శాతం రిజర్వుతో కలుపుకొని) (1042) బ్యాలెట్ యూనిట్లు, (347) కంట్రోల్ యూనిట్లు, (40 శాతం రిజర్వుతో కలుపుకొని) (389) వీవీ ప్యాట్‌లను (32) టెబుల్స్ ద్వారా కమిషనింగ్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్వో, ఆర్డీఓ డి.కొమురయ్య, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి, జెడ్పీ సీఈఓ అనిల్ కుమార్, తహసీల్దార్ వెంకన్న పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపు కోసం ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ అహర్నిశలు ముమ్మరంగా ప్రచారం చేస్తోందని ఆ పార్టీ ఓవర్సీస్ జనరల్ సెక్రెటరీ వంగాల సందీప్ రెడ్డి తెలిపారు. ప్రచారంలో భాగంగా తనతోపాటు ఇండియన్ ఓవర్సీస్ కాంగ్రెస్ చైర్మన్ శ్యామ్ పెట్రోడా, పలువురు ఓవర్సీస్ నేతలు తెలంగాణలోని పలు ప్రాంతాలతో పాటు భువనగిరి నియోజకవర్గంలో విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అందులో భాగంగానే సోమవారం గాంధీభవన్‌లో ఓవర్సీస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించి పార్టీ గెలుపు కోసం అనుసరిస్తున్న వ్యూహాలను ప్రకటించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫోర్ లీడర్ వంగాల కళ్యాణి, చీటకోడూర్ పిఏసిఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డిల కుమారుడే సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మీట్యా నాయక్ కుటుంబానికి పరామర్శ

నవతెలంగాణ-జనగామ

సీపీఎం సీనియర్ నాయకులు, మరిగడి గ్రామ మాజీ సర్పంచ్ రామావత్ మీట్యా నాయక్ సతీమణి రామావత్ కనకలక్ష్మి అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని లంబాడి గిరిజన సంఘం నాయకులు పరామర్శించారు. సోమవారం మూడో రోజు దశదిన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న లంబాడి గిరిజన సంఘం నాయకులు మీట్యా నాయక్ కు రూ. 53000 వేల ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం మూడ్ లక్ష్మణ్ నాయక్, డాక్టర్ లకావత్ లక్ష్మీనారాయణ నాయక్‌లు మాట్లాడుతూ అత్యంత నిరుపేద కుటుంబంలో జన్మించిన మీట్యా నాయక్ చిన్ననాటి నుండే ఆదర్శవంతమైన జీవితాన్ని గడిపారన్నారు.ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘంలో పనిచేస్తూ అనేక ఉద్యమాలలో, అదేవిధంగా గిరిజన హక్కుల పోరాటాలలో ముఖ్య భూమిక పోషించారని అనంతరం సిపిఎం పార్టీలో గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అనేక బాధ్యతలు నిర్వర్తించి మరిగడి గ్రామానికి సర్పంచ్‌గా పనిచేస్తూ ప్రజలందరికీ ధైర్యం చెప్పిన వ్యక్తి అని అన్నారు. గ్రామంలో మంచినీటి సౌకర్యం, వాటర్‌ప్లాంట్, సబ్ స్టేషన్ నిర్మాణం చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బానోత్ శంకర్ నాయక్, డాక్టర్ భూక్యా రఘునాయక్,ఎల్‌హెచ్‌పిఎస్ సీనియర్ నాయకులు గుగులోత్ లచయ్య నాయక్, బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్యా వాసు నాయక్, బానోత్ హరిలాల్ నాయక్, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా చందు నాయక్, ఉద్యోగ సంఘాల జిల్లా అధ్యక్షులు లకావత్ లాల్యా నాయక్, వాంకుడోత్ బికోజి నాయక్, దరావత్ నాగేందర్ నాయక్, ధరావత్ సోమ్లా నాయక్, ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు లకావత్ నరేష్‌నాయక్,మాజీ ఎంపీటీసీ కాలురాం నాయక్, గిరిజన లంబాడి సంఘం నాయకులు దరావత్ కిమా నాయక్, బానోత్ దర్రు నాయక్, జాటోత్ నరసింహనాయక్, బానోత్ శంకర్ నాయక్,విజయ్ కుమార్, అజ్మీరా సురేష్ నాయక్, అజ్మీరా దయాకర్ నాయక్, ఈర్య నాయక్,కుటుంబ సభ్యులు రామవత్ బిక్కు, ధరావత్ వినోద్ తండ పెద్దలు పాల్గొన్నారు.



రాజ్యాంగం మార్చే కుట్రలు చేస్తున్న బీజేపీని ఓడించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపు
- సీపీఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్

నవతెలంగాణ-జనగామ





భారత రాజ్యాంగాన్ని మార్చాలని కుట్ర చేస్తున్న బిజెపిని పార్లమెంట్ ఎన్నికల్లో ఓడించాలని సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి కోరారు. సోమవారం జనగామ మండలంలోని పెద్దపహాడ్, గోపిరాజుపల్లి గ్రామాలలో జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ ఆధ్వర్యంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. అలాగే ఆ గ్రామాలలోఉపాధి హామీ పని ప్రదేశాలలో ఉపాధి కూలీలను కలుస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కనకారెడ్డి పాల్గొని మాట్లాడుతూ పోరాటల అడ్డా భువనగిరి కోటపై ఎర్ర జెండా ఎగురావేయాలంటే భువనగిరి పార్లమెంట్ సీపీఎం అభ్యర్థిగా మీముందుకు వస్తున్న సీపీఎంఅభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు. దేశంలో భారత రాజ్యాంగాన్ని సంపూర్ణంగా మార్చి, ఆ స్థానంలో మనుధర్మాన్ని తిసుకోచ్చి ఫ్యూడల్ పద్ధతులు ప్రవేశపెట్టడం కోసం బీజేపీ కృషి చేస్తుందని అన్నారు. దీని ద్వారా బిజెపి కుల, మత, ప్రాంత విద్వేషాలు సృష్టిస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఆలోచనలకుఅడ్డుగాఉన్న భారత రాజ్యాంగాన్ని మార్చడమే బీజేపీ ధ్యేయంగా పనిచేస్తుందన్నారు.ఇప్పటికే సిఏఏ, పౌరసత్వ రద్దు, జ్యోతిష్యశాస్త్ర అమలు, విద్యా కాషాయికరణ, ఈడీ, సీబీఐ లాంటి సంస్థలను ఉపయోగించి ప్రతిపక్షాలను బెదిరించడం, వారిని లొంగదీసుకోవడం, మేధావులను జైల్లల్లో పెట్టడంలాంటి వాటిని బలవంతంగా అమలుచేస్తుందన్నారు. ఎలక్ట్రోల్ బాండ్స్ రూపంల్ రూ.1600 కోట్ల అవినీతి జరిగితే రూ.800 కోట్ల బిజెపికి పార్టీకి చేరాయన్నారు. ఈ ఎలెక్ట్రోల్ బాండ్స్ చట్టవిరుద్ధమైనవని సీపీఎం పోరాడిందన్నారు. సుప్రీంకోర్టు జోక్యం చేసుకోవడం వల్ల అవినీతి బయటికి వచ్చిందన్నారు. నాడు వ్యాపారస్తులు వేరు, రాజకీయ నాయకులు వేరుగా ఉండేవారని అన్నారు. కానీ నేడు వ్యాపారస్థలే రాజకీయ నాయకులుగా మారారన్నారు. నేటి ఎన్నికల్లో వేల కోట్ల రూపాయలు ఉన్న అధిపతులు పోటీ చేస్తున్నారని వారు ఇంకా ఎక్కువ సంపాదించడానికి ప్రయత్నాలు చేస్తారన్నారు.

అందుకే నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థిగా యండి జహంగీర్ పోటీ చేస్తున్నారని, జనగామ నియోజకవర్గం ప్రజలు ప్రజాసమస్యల పరిష్కారం కోసం పోరాడే అభ్యర్థిని ఆశీర్వదించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాములు, పరుశురాములు, కరుణాకర్, నర్సింహా,యాదగిరి, గట్టయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్‌ను గెలిపించండి : సీపీఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్

బిజెపిని ఓడించి ప్రజల పక్షాన నిలిచి పోరాడే భువనగిరి పార్లమెంటు సీపీఎం అభ్యర్థి ఎండి జహంగీర్‌కు ఓటేసి గెలిపించాలని సీపీఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శ్రీకాంత్ కోరారు. సోమవారం జనగామ మండలంలోని వడ్లకొండ్ల గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధన బలం, ప్రజాబలం మధ్య బోనగిరిలో పోటీ జరుగుతోందన్నారు. ప్రజల పక్షాన ప్రశ్నించే గొంతును ప్రజలు ఆదరించి భువనగిరి సీపీఎం పార్లమెంటు అభ్యర్థి జహంగీర్‌ను గెలిపించాలని కోరారు.భువనగిరి గడ్డపైన సీపీఎం గెలిస్తే ప్రజల పక్షాన పార్లమెంటులో ప్రజా గొంతుకై కమ్యూనిస్టులు వినిపిస్తారని పేర్కొన్నారు.భువనగిరి పార్లమెంటు పరిధిలోజరుగుతున్న పార్లమెంటు ఎన్నికలలో ఒకపక్క ధన బలంతో వస్తున్న అభ్యర్థులకు, మరోపక్క ప్రజల బలంతో వస్తున్న అభ్యర్థికి జరుగుతున్న యుద్ధంలో ఎగిరేది ఎర్రజెండా అనే అని ధీమా వ్యక్తం చేశారు. రాజ్యాంగం రక్షించాలన్న ప్రజాస్వామ్యంను పరిరక్షించాలన్న కేంద్రంలో బిజెపిని సాగనంపాలన్నారు. ఈ కార్యక్రమంలో జనగామ మండల కార్యదర్శి బోడ నరేందర్ రాములు, యాదగిరి, గట్టయ్య, రాజు, బి.రామచోక్కం, సత్తయ్య పాల్గొన్నారు.



కోతల అనంతరం మొదల్లను కాల్చవద్దు

- వ్యవసాయ శాఖ అధికారుల సూచన

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గ్రామాల్లోని రైతులు వరి మొక్కజొన్న పంటల కోతల అనంతరం పంట మొదల్లను రైతులు మంటతో కాలుస్తున్న పరిస్థితి నెలకొన్నది. వ్యవసాయ శాఖ అధికారులు తరచూ రైతులకు విత్తనము నాటిన నుండి పంటకోత పూర్తయ్య వరకు, పంటకోతల అనంతరం విత్తనాలు నాటేవరకు తీసుకొనవలసిన జాగ్రత్తలు, సూచనలు చేస్తూనే ఉన్నామని వారు అంటున్నారు. సమాచారం కొరకు జిల్లా వ్యవసాయ అధికారి వి. వినోద్ కుమార్‌ను వివరణ కోరగా పంటకోతల అనంతరం మిగిలిన అవశేషాలను మంటలతో కాల్చకూడదన్నారు. సహజ సిద్ధంగా భూమిలోనే వర్షాలకు కుళ్లిపోయి భూములోనే కలిసే విధంగా చేసినట్లయితే భూమి సారవంతంగా ఉంటుంది అని పేర్కొన్నారు.మంటల ద్వారా కాల్చడంవల్ల భూమిలో పంట మొక్కలు ఎదుగుదలకు ఉపయోగపడే కర్బనమ్‌ను నష్టపోయే అవకాశం ఉంటుందని వారు తెలిపారు. కనుక రైతులు ఎప్పుడు కూడా పంట కోతల అనంతరం పంటఅవశేషాలను ఎప్పుడూ మంటలతో కాల్చకూడదని వారు సూచించారు.



కాంగ్రెస్ అభ్యర్థి కావ్యను గెలిపించండి

- సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు

నవతెలంగాణలి-లింగాలగణపురం

వరంగల్ పార్లమెంటు నియోజవర్గంలో సీపీఎం బలపరిచినకాంగ్రెస్ అభ్యర్థి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం గోసంగి శంకరయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా రాపర్తి రాజు ముఖ్య అతిథిగా మాట్లాడుతూ దేశంలో బిజెపి అనుసరించిన విధానాలు దేశానికి తీరని నష్టం చేశాయని అన్నారు. దేశంలో పేదరికం ఆకలి చావులు నిరుద్యోగం రైతాంగ ఆత్మహత్యలు పెరిగిపోయాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ, ఆదానీ ప్రైవేటు కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పారని విమర్శించారు. దేశంలో ప్రజాస్వామ్యం రాష్ట్రాల హక్కులు హరించి వేయబడ్డాయన్నారు. భారతరాజ్యాంగం పెనుప్రమాదంలో ఉందన్నారు. దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలంటే ఇండియా కూటమిని గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.వరంగల్ పార్లమెంటు పరిధిలో బిజెపిని ఓడించాలని ఇండియా కూటమి అభ్యర్థి కడియం కావ్యను గెలిపించేందుకు సీపీఎం పార్టీ శ్రేణులు కృషి చేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల బాధ్యులు తూటి దేవదానం, మండల నాయకులు రాపోలు సమ్మయ్య, చెన్నూరు ఉప్పలయ్య లగ్గాల రమేష్, జీ.సరస్వతి, రేణుక పాల్గొన్నారు.

సమయపాలన పాటించని అధికారులు ఇబ్బందుల్లో రైతులు

నవతెలంగాణ-బచ్చన్నపేట



మండలంలోని తహసీల్దార్ కార్యాలయం ఉదయం 11:30 నిమిషాలు అయినప్పటికీ ఒక అధికారి గాని సిబ్బంది గాని రాకపోవడంతో ఇక్కడి రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. సోమవారం సుమారుగా 200 కిలోమీటర్ల దూరం నుండి సోమవారానికి స్లాట్ బుక్ చేసుకుని కార్యాలయానికి చేరుకోగా 11:30 సమయం తర్వాత ఒక అధికారి వచ్చి ఈరోజు రిజిస్ట్రేషన్లు కావు ఇక్కడ ఇన్చార్జికి ఆర్డీవో కార్యాలయంలో డ్యూటీ వేశారని చెప్పడంతో తీవ్ర నిరాశకు గురైన రైతులు వెనుతిరగాల్సిన పరిస్థితి ఏర్పడింది. సోమవారం రిజిస్ట్రేషన్లు కావు అని అధికారులు తెలియజేయకపోవడంతో ఈరోజు జరగాల్సిన రిజిస్ట్రేషన్లు ఆగిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకొని కొనుగోలుదారులను ఇబ్బందులు పాలు చేయకుండా చూడాలని అలాగే ఎండలు తీవ్రంగాఉండడంతో కొనుగోలుదారులు అమ్మకం దారులు ఇబ్బందులకు గురవుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రధాన పార్టీల ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కొడకండ్ల

పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ బిజెపి నాయకులు మండల కేంద్రంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ బీఆర్ఎస్ ముఖ్య నాయకులు మండల కేంద్రంలో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించాలని కోరుతూ మండలంలోని నరసింగాపురం గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

రాజకీయ అవినీతికి చిహ్నాం 'కడియం'

- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి
- కడియం అంతమే బీఆర్ఎస్ పంతం : రాజయ్య

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



బీఆర్ఎస్‌తో రాజకీయ విభేదాలుంటే స్వచ్ఛందంగా వెళ్లిపోవచ్చు కానీ ఎమ్మెల్యేగా గులాబీ జెండాపై గెలిచాక, కూతురికి ఎంపీ టికెట్ తీసుకుని, మాజీ సీఎం కేసీఆర్‌తో కలిసిన మరునాడే పార్టీ సరిగ్గా లేదని, అవినీతి మయమైందనే సాకుతో పార్టీ మారడం సిగ్గు మాలినతత్వం అన్నారు.నీతి,నిజాయితని చెప్పుకుంటున్న కడియం, గులాబీ జెండాపై గెలిచి తద్వారావచ్చిన గెలుపు సీటుకు రాజీనామా చేయాలని, రాజకీయ అవినీతికి చిహ్నాం కడియం శ్రీహరి అని వర్ణించారు. స్టేషన్‌ఘనపూర్, చిల్పూర్ మండలాల నాయకులతో కలిసి వరంగల్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం మండలాధ్యక్షుడు మాచర్ల గణేష్ అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే రాజయ్యతో కలిసి, జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడారు. రాజకీయంలో మోసానికి మోసం చేసేది కడియం శ్రీహరని అన్నారు. ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లో చేరానని అంటున్న కడియం, అదే మాటతో ఎన్టీరామారావు, నుండి చంద్రబాబు, అటు తరువాత కేసీఆర్ పార్టీలో చేరాడని, విద్యాశాఖ మంత్రిగా నియోజక వర్గంలో ఒక్క డిగ్రీ కళాశాల తేలేదు ఎందుకని ప్రశ్నించారు. మునిసిపాలిటీ, వందపడకల ఆసుపత్రికి ఎందుకు అడ్డుపడ్డావో ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు. దేవాదుల సృష్టికర్త అని చెప్పుకుంటున్న కడియం నియోజకవర్గంలో ఒక్క ఎకరాకైనా సాగునీరు అందించాడాని ప్రశ్నించారు. నిరూపిస్తే తాను రాజీనామా చేస్తానని పల్లా సవాల్ విసిరారు. గడిచిన ఎన్నికల్లో గులాబీ జెండాకు ఓట్లేసారే తప్ప ప్రజలు, కడియంకు కాదని, సిగ్గు శరముంటే బీఆర్ఎస్ తరపున గెలిచిన ఎమ్మెల్యే పదవికి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. పల్లాను, రాజయ్యను ఎలా అరెస్టు చేయాలని చూస్తున్నారని, ఎన్ని కేసులు పెట్టిన కొట్లాడడానికి సిద్ధమని అన్నారు. ఎమ్మెల్యే రాజయ్య మాట్లాడుతూ కాలకూట విషం కల్గిన వ్యక్తి కడియమని నియోజకవర్గ ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. రాజకీయ దురుద్దేశంతో అప్రజాస్వామికంగా, తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర పోషించిన పలువురు నాయకులపై అక్రమ కేసులు పెట్టించాడని అన్నారు. ఘనపూర్ ప్రజలు గెలిపిస్తే విజయోత్సవ సభల పేరిట తనకు ఓట్లు ఎందుకు తక్కువ వచ్చాయంటూ, పార్టీ శ్రేణులను నిలబెట్టి అవమానపరచడమే కాకుండా, స్వయంగా జిల్లా అధ్యక్షుడు, దివంగత జడ్పీ చైర్మన్ సంపత్ రెడ్డిని జిల్లా కార్యాలయంలో నిలబెట్టి, రాజవరంలో ఎలా తక్కువచ్చాయని, మానసిక క్షోభకు గురిచేస్తే, మనోవేదనకు గురై సంపత్ రెడ్డి మరణించాడని, ఇన్‌డైరెక్ట్‌గా కడియం చేసిన హత్యేనని విమర్శించారు. కడియంకు రెండు నాలుకలు కాదని 10 నాలుకలున్న నయవంచకుడు అన్నారు.

కడియం ఎమ్మెల్యే కాకముందు ఆస్తులె న్ని.. ఇప్పుడేన్ని ఉన్నాయో అంతా తెలుసునని,తానుస్వయంకృషితో ఎదిగానని అన్నారు. రాబోయే రోజుల్లో కడియం బాగోతం ఒక్కొక్కటిగా బయటకు వస్తుందని, కడియం రాజకీయ అంతమే... నియోజక వర్గ బీఆర్ఎస్ పంతమని అన్నారు. అనంతరం నియోజక వర్గ కేంద్రంలో ఆపార్టీ నూతన కార్యాలయం పల్లా చేతుల మీదుగా ప్రారంభం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎడవెల్లి క్రిష్టారెడ్డి, సీనియర్ నాయకులు ఆకుల కుమార్, ఇనుగాల నర్సింహరెడ్డి, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, జనగాం యాదగిరి, బంగ్లా శ్రీనివాస్, పొన్న రంజిత్, సోమిరెడ్డి, మల్లేశం, మహేందర్ రెడ్డి, ఉద్దేమారి రాజ్ కుమార్, దయాకర్, మాలోత్ రమేష్ నాయక్, కో ఆప్షన్ సభ్యులు మైబు పాషా, ఎన్నకూస రాంనర్సయ్య రంగు హరీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

నవతెలంగాణ-కొడకండ్ల

మండలంలో ఆదివారం సాయంకాలం ఈదరు గాలులతో ఉరుములు మెరుపులతో పడిన భారీ వర్షానికి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం సర్వే నిర్వహించే ఆదుకోవాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సింధె రామోజీ కోరారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అకాల వర్షానికి మామిడి తోటలు, వరి పంట, కూరగాయల తోటలు వేసిన రైతులకు తీవ్రంగా నష్టం జరిగిందని, ప్రభుత్వ అధికారులు సర్వే నిర్వహించి నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకొని నష్టపరిహారం చెల్లించాలని, అదేవిధంగా మొక్కజొన్న, వరి పంటకు రూ. 500 బోనస్ చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

మిత్రుని కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కొడకండ్ల



మండల కేంద్రానికి చెందిన మర్రి వీరేష్ కుటుంబ సభ్యులను 10వ తరగతి విద్యార్థులు ఆ కుటుంబాన్ని పరామర్శించి 8000 రూపాయల ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు మంజుల, హైమావతి, సోమన్న పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న కలిసిన సతీష్ గౌడ్

నవతెలంగాణ-కొడకండ్ల

కాంగ్రెస్ పార్టీ బలపరిచిన పట్టభద్రులు ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న సోమవారం ఆయన కార్యాలయంలో సీనియర్ కాంగ్రెస్ నాయకుడు దూలం సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.

బీఆర్ఎస్‌కి మరో బిగ్ షాక్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు ఐవిఎఫ్ జిల్లా యూత్ అధ్యక్షుడు సామాజికవేత్త జిల్లా సందీప్ కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. సోమవారం జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి తనయుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వారితోపాటు గుర్రపు బాలరాజు, జంగిటి సిద్ధులు, హరికృష్ణ, విజయభాస్కర్, వేముల భద్రయ్య, దేవరకొండ మల్లేష్‌లు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా యువ నాయకుడు జిల్లా సందీప్ మాట్లాడుతూ కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని, రానున్న ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు నూకల బాలిరెడ్డి, బాలకిషన్ గౌడ్, జంగిటి విద్యనాథ్, దిడిగా రమేష్, మల్లవరం అరవింద్ రెడ్డి, ఎద్దు హరీష్, మహాత్మ చారి, దాచేపల్లి నర్సింగరావు, మాసాపేట రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



క్యామ మల్లేశం గెలుపుకు కృషి చేయాలి

- ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

నవతెలంగాణ-బచ్చన్నపేట



భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశం గెలుపు కొరకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని శ్రీనిధి గార్డెన్లో జరిగిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీలను నెరవేర్చక పోవడంతో పాటు అడిగితే ఓట్లు పెడుతున్నారు తప్ప చేస్తామని సోయి లేకుండా పోయిందని అన్నారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిని అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అభ్యర్థి మల్లేశం, ఇరి రమణారెడ్డి, గంగం సతీష్ రెడ్డి, భావనల కృష్ణంరాజు, ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

బైక్ ఓనర్‌కు జరిమానా, జైలు శిక్ష

నవతెలంగాణ-డెస్క్

మైనర్ బాలుడికి బైక్ నడపటానికి ఇచ్చినందుకు, బైక్ ఓనర్‌కి రెండు రోజుల జైలు శిక్ష విధిచిన ఘటన నర్మెట్టలో చోటు చేసుకుంది. నర్మెట్ట ఎస్సై శ్రీకాంత్ వాహనాలు తనిఖీలు చేస్తున్న క్రమంలో రఘునాథ్‌పల్లి మండలం మేకలగట్టు గ్రామానికి చెందిన 15 ఏళ్ల మైనర్ అబ్బాయి బైక్ నడుపుతూ పట్టుబడ్డాడు. బాలుడికి వాహనం ఇచ్చిన కారణంగా బైక్ ఓనర్ ధరావత్ ప్రవీణ్‌పై ఎస్ఐ కేసు నమోదు చేయగా, నర్మెట్ట కోర్టు కానిస్టేబుల్ వెంకటేష్ సదరు ధరావత్ ప్రవీణ్ కోర్టులో హాజరు పరచగా సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ వెంకటరామ్ నర్సయ్య ప్రవీణ్ కు రూ. 1,000 జరిమానా, 2 రోజులు జైలు శిక్ష విధించారు.



చామల గెలుపు కోసం విస్తృత ప్రచారం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని ఆలింపూర్ గ్రామంలో కాంగ్రెస్ జోరుగా ప్రచారం చేస్తుంది. కాంగ్రెస్ జిల్లా పార్టీ అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం ఎంపిటిసి మసూద్ ఆధ్వర్యంలో హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గడపగడపకు ప్రచారం చేస్తూ ఉపాధి పనుల దగ్గర కూలీలను కలుస్తూ చామల కిరణ్ కుమార్ రెడ్డిని ఎంపీగా గెలిపించాలని ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలింపూర్ కాంగ్రెస్ గ్రామాధ్యక్షులు పాకాల కర్ణాకర్, సీనియర్ నాయకులు మంతపూరి రాములు, శాంతయ్య, సత్యనారాయణ, పెదపాటి కరుణాకర్, ఎండి నజీర్, భాస్కర్, శ్రీనివాస్, పోరెడ్డి రాజు, ఎలికట్టే యాదగిరి, పాకల యాదగిరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పారుపల్లి సంపత్, పరమేశ్వర్, కర్ణాకర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీహెచ్‌సీని తనిఖీ చేసిన డీఎంహెచవో కళావతి

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని తీగలవేని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి బి.కళావతి ఆకస్మికంగా సోమవారం తనిఖీ చేపట్టారు. పలు రికార్డులను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్వహణ తీరు, సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.అన్ని జాతీయ కార్యక్రమాలు గురించి సమీక్షను నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ కాన్పులు జరిగే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.విధులుపట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వేసవికాలంలో కావలసిన మందులు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉంచుకోవాల్సిందిగా ఆదేశించారు.ఈతనిఖీలో ఇంచార్జ్ డిపిహెచ్ఎన్ కే.మంగమ్మ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ రాంబాబు, యునాని డిస్పెన్సరీ వైద్యాధికారి డాక్టర్ కిరణ్ కుమార్, స్టాఫ్ నర్స్ ఉదయశ్రీ, సూపర్వైజర్ షాను బేగం, ఫార్మసిస్ట్ అమల, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

మండలంలో బీఆర్ఎస్ ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-బయ్యారం



మహబూబాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపును కాంక్షిస్తూ సోమవారం మండల పరిధిలోని గౌరారంలో, బాలాజీపేట గ్రామపంచాయతీని వెంకట్రాంపురం ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలో ఉపాధి హామీ పని చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి కవిత కారు గుర్తుపైన ఓటు వేయాలని మహబూబాబాద్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ అంగోత్ బిందు నాయక్ అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షులు, వైస్ ఎంపీపీ తాత గణేష్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ గంగుల సత్యనారాయణ, జిల్లా నాయకులు అంగోత్ శ్రీకాంత్ నాయక్, ఏనుగులు ఐలయ్య, శ్రీను, మండల ప్రచార కార్యదర్శి రెపాకుల వెంకన్న, మాజీ సర్పంచ్ జగన్, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్‌తోనే సబండ వర్గాలకు న్యాయం

- పాలకుర్తి కాంగ్రెస్ ఇన్‌చార్జి ఝాన్సీ రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ-తొర్రూరు

కాంగ్రెస్‌తోనే సబ్బండా వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి అనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ముస్లిమ్ పెద్దలతో సమావేశం నిర్వహించి పార్లమెంట్ ఎన్నికల్లో పూర్తి మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల్లో పూర్తి మద్దతు తెలిపారని, పార్లమెంట్ ఎన్నికల్లో కూడా వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు ఓటు వేస్తే తుంగలో తొక్కినట్టే అని అన్నారు.ఎవరికి ఏ కష్టం వచ్చినా నాదగ్గరకి రండి, మీ అందరి కష్టసుఖల్లో పాలుపంచుకుంటానని తెలిపారు. అనంతరం నియోజకవర్గంలోని వివిధ గ్రామల నుండి బీఆర్ఎస్‌ని విడి కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువా కప్పిఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాల అధ్యక్షులు,సీనియర్ నాయకులు, ముస్లిమ్ మత పెద్దలు పాల్గొన్నారు.

ఉస్మాన్ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

- మాజీ గ్రంథాలయ చైర్మన్ నవీన్ రావు

నవతెలంగాణ-మరిపెడ



మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 13వ వార్డులో పిడుగు పాటు గురైన షేక్ ఉసాన్ పాషా కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ జిల్లా గ్రంథాలయం చైర్మన్ గుడిపూడి నవీన్ రావు అన్నారు. ఆదివారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షంలో పిడుగు పాటుకు ఉస్మాన్ ఇంట్లోని రూ.3 లక్షలనష్టం వాటిల్లింది. టీవీ, ఫ్యాన్, ఫ్రిడ్జ్, మొబైల్‌తో పాటు ఇతర వస్తు సామగ్రి చింద్రావందరం అయ్యాయి. ఈ ఘటనలో తల్లితో పాటు ఇద్దరు చిన్నారులకు తృటిలో ప్రాణాపాయం తప్పింది. విషయం తెలుసుకున్న నవీన్‌రావ్ సోమవారం ఉదయం బాధిత కుటుంబానికి పరామర్శించారు. ప్రభుత్వం జరిగిన నష్టాన్ని అంచనా వేసి రూపాయలు మూడు లక్షలు ప్రకృతి విపత్తు కింద అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ తరపున బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు రామడుగు అచ్యుతరావు, పార్లమెంటు ఇంచార్జ్ కుడితి మహేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీపీ జి.వెంకన్న, కౌన్సిలర్లు ఎడెల్లి పరుశురాములు, బయ్య బిక్షం, గంట్ల నాగమణి, శ్రీనివాస్ రెడ్డి, చింతల వెంకన్నలు పాల్గొన్నారు.

మోడీ మళ్లీ వస్తే దేశాన్ని అమ్మేస్తారు

- మండలాధ్యక్షుడు కురెల్లి సతీష్

నవతెలంగాణ-ఇనుగుర్తి



నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ మరోసారి అధికారంలోకి వస్తే దేశాన్ని స్వదేశీ, విదేశీ కార్పొరేట్ శక్తులకు హెూల్ సేల్‌గా అమ్మేస్తారని మండలాధ్యక్షుడు కురెల్లి సతీష్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని చిన్ననాగారం గ్రామంలో పార్టీ అధ్యక్షుడు తుమ్మనపల్లి సతీష్ ఆధ్వర్యంలో పోరిక బలరాం నాయక్ గెలుపు కోసం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా బీజేపీ కార్మికులు, రైతు, పేదల వ్యతిరేక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని, పౌర హక్కులను కాపాడుకునేందుకు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పాలని, బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కోఆర్డినేటర్ బైర్ అశోక్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి బైరు శ్రీనివాస్, జిల్లా నాయకులు గుజ్జునూరి బాబురావు, బైరు వెంకటయ్య, గుండ్ల యాకయ్య, బైరువేణు, రాజేష్ గ్రామ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పిడుగుపాటు బాధితులకు ఎమ్మెల్యే పరామర్శ, ఆర్థిక సహాయం

నవతెలంగాణ-మరిపెడ

మండలంలో ఆదివారం సాయంత్రం భారీ ఈదురుగాలులతో కూడిన వర్షంతో మరిపెడ గ్రామంలోని షేక్ ఉస్మాన్ ఇంటిపై పిడుగు పడింది. ఈ ప్రమాదంలో ఇంట్లోని గృహెూపకరణాలు కాలిపోగా, ఉస్మాన్ భార్య పిల్లలకు స్వల్ప గాయలైయ్యాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే జాతోత్ రాంచంద్రు నాయక్ సోమవారం బాధితుడి ఇంటికి చేరుకుని పరామర్శించారు. ఇంటిని పరిశీలించి వస్తు నష్టం జరగడంతో బాధితులను ఆదుకోవాలని స్థానిక తహశీల్దార్‌కు రిఫర్ చేశారు. తక్షణ సాయంగా బాధిత కుటుంబానికి రూ.2500 అందించారు. ఆయన వెంట టౌన్ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, ఎస్సిసెల్ అధ్యక్షుడు రవికాంత్, మైనార్టీ నాయకులు షేక్ అఫ్జల్, అజీజ్, అఫ్సర్, సత్తార్, పట్టణ నాయకులు ముదిరెడ్డి లక్ష్మారెడ్డి, కుడితి వెంకట్ రెడ్డి, కుడితి నర్సింహ రెడ్డి, సంతోష్, దేవరశెట్టి లక్ష్మీ నారాయణ, బాషిపంగు ఉపేందర్, రామస్వామి,పరశురాములు, వెంకన్న, సైదులు, వికాస్, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎమ్మెల్యే ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



మండల కేంద్రంలో బీఆర్ఎస్ అభ్యర్థి మాలోత్ కవిత గెలుపు మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఇంటింటి ప్రచారం చేశారు. సోమవారం కేసముద్రం స్టేషన్‌లో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఓలం చంద్రమోహన్, మాజీ మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్, మండలాధ్యక్షులు నజీర్ అహ్మద్, మండల ప్రధాన కార్యదర్శి కంటం శ్రీనివాస్, కొండ్రెడ్డి రవీందర్ రెడ్డి, గణపురపు రమేష్, బానోత్ వెంకన్న నాయక్, రేణిగుంట్ల సుధాకర్, గుంజపొడుగు కొమ్మన్న, తరాల వెంకన్న, నర్సింగ్, వెంకన్న, మిట్టగడుపుల మహేందర్, గొట్టం లక్ష్మణ్, గొట్టం సుభాష్, రాపోలు శ్రీను, గుల్లపల్లి రాజేష్, లలిత, మాలోత్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్, బీజేపీ తోడు దొంగలే : మంత్రి సీతక్క

నవతెలంగాణ-గంగారం/ కొత్తగూడ



కొత్తగూడ గంగారం మండలంలో సోమవారం మంత్రి సీతక్క సుడిగాలి పర్యటన చేశారు. కొత్తగూడెం మండలంలోని శ్రీ గుంజేడు ముసలమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణలో 14 ఎంపీ సీట్లు పక్కా గెలుస్తామని అన్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు బాగుపడాలంటే రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయడమే ఏకైక లక్ష్యం అన్నారు. రాజ్యాంగాన్ని మార్చేందుకు బిజెపి కుట్ర పన్నుతుందన్నారు. మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కాంగ్రెస్ శ్రేణులకు కార్యకర్తలకు పిలుపు నిచ్చారు. సీతక్క మండలంలోని పెద్దఎల్లపురం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన కార్యకర్తలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. బీఆర్ఎస్ బిజెపి తోడుదొంగలు చెప్పే మాయ మాటలు నమ్మి పది సంవత్సరాలు రాష్ట్రాన్ని దేశాన్ని దోచుకున్నారని విమర్శించారు. రాష్ట్రంలో ఎన్నికల అనంతరం పక్క ఆరుగారంటీలు అమలు చేస్తామని అన్నారు. కేటీఆర్, కేసీఆర్ గారడీ మాటలతో మళ్లీ ప్రజల ముందుకు వస్తున్నారని, ప్రజలు నమ్మద్దని అన్నారు. ఈకార్యక్రమంలో మండలాధ్యక్షుడు జాడి వెంకటేశ్వర్లు, జడ్పిటిసి ఈసం రమ, ఎంపీపీ సువర్ణపాక సరోజన జగ్గారావు, వైస్ ఎంపీపీ ముడియా వీరభద్ర, గంగారం మండలం ఇన్చార్జి సుంకర బోయిన మొగిలి, మండల ప్రధాన కార్యదర్శి రాధారపు కొమరయ్య, యూత్ అధ్యక్షులు ముడిగా విజయ్, గ్రామాధ్యక్షుడు జున్ను అశోక్, సోషల్ మీడియా ఇంచార్జ్ గుండగాని శ్రీధర్, కాంగ్రెస్ మండల, జిల్లా నాయకులుయ పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే పేద ప్రజలకు న్యాయం

- ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు



కాంగ్రెస్‌తోనే పేద ప్రజలందరికీ న్యాయం జరుగుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని బస్టాండ్ ప్రాంతంలో ఇంటింటి ప్రచారం నిర్వహించిన అనంతరం ఉపాధి కూలీల వద్ద అభివృద్ధి చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్, బిజెపి పేద ప్రజల గురించి పట్టించుకున్న పాపాన పలేదని వారి పదేళ్ల పాలనలో పేద ప్రజలు ఎంతో ఇబ్బందులకు గురయ్యారని అన్నారు.అందుకోసం ఆపార్టీలను పక్కకు పెట్టి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎంచుకున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన గ్యారంటీలను కేవలం నాలుగు నెలలలోనే ఎక్కువ పథకాలను అమలు చేసిందని అన్నారు. త్వరలోనే రైతులకు రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయబోతున్నామని అన్నారు. గ్రామాలలో బూతుల వారీగా ఒక్కొక్క బూతుకి ఐదుగురు చొప్పున కమిటీలు వేయాలని అన్నారు. ఈ కమిటీలతోనే గ్రామ అభివృద్ధి పనులు గ్రామంలోని సమస్యలను గుర్తించి నిధులు కేటాయించబడతాయని అన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన మునిగిల వీడు గ్రామస్తులు...

మండలంలోని మునిగలవీడులో కొంతమంది నాయకులతో కలిసి ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఈసంపల్లి వెంకన్న ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ సమక్షంలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి వారిని పార్టీ కండువా కప్పి స్వాగతించారు. బీసీ సంఘం జిల్లా నాయకుడు బీఆర్ఎస్ నాయకుడు గట్టు ప్రభాకర్, ఈసంపల్లి మల్లయ్య, వెంకటేష్, వీరయ్య, మల్లయ్య, శ్రీనులు కాంగ్రెస్ తీర్థం సోమవారం పుచ్చుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్, వైస్ ఎంపీపీ జిల్లా వెంకటేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎదల యాదవ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ప్రధాన కార్యదర్శులు గుగులోతు బాలాజీ నాయక్, కాసం లక్ష్మారెడ్డి, మాజీ జెడ్పిటిసి హెచ్.వెంకటేశ్వర్లు, మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాయిని సత్యపాల్ రెడ్డి, నాయకులు రత్నపురం యాకయ్య, వారిపల్లి పూర్ణచందర్, సల్లు పూర్ణచందర్, కుమ్మరికుంట్ల మానేందర్, మద్ది రాజేష్, వెన్నం క్రాంతి రెడ్డి, నరేష్, పులి వెంకన్న, హెచ్ మల్లేష్, నరసయ్య, నాగన్న, కొమురయ్య, పులి శ్రీను, పట్నంశెట్టి నాగరాజు, జాగిరి యాక సాయిలు, చిన్న బోయిన శ్రీనివాస్, కొంపల్లి శ్రీశైలం యాదవ్, జిల్లా, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

ఇండియా కూటమి అభ్యర్థి బలరాం నాయక్‌ను గెలిపించండి

- సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యులు మండా రాజన్న

నవతెలంగాణ-బయ్యారం



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు జనరల్ బాడీ సమావేశం సోమవారం స్థానిక వేజెళ్ల సైదుల్ రావు భవనంలో మండల కార్యదర్శి నంబూరి మధు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో మండా రాజన్న ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో మహబూబాబాద్ పార్లమెంట్ స్థానం నుండి ఇండియా కూటమి తరపున పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను గెలిపించాలని ప్రజలకు, పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈడీలను, ఐటీలను, సిబిఐలను ఉపయోగించి ప్రతిపక్ష పార్టీ నాయకులను లొంగ తీసుకోవడం, లొంగని నాయకులపై అక్రమ కేసులు పెట్టించడం అన్యాయమని అన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని మోడీ అమలు చేయలేదని విమర్శించారు.రైతు వ్యతిరేక 3 అగ్రి చట్టాలు తెచ్చి రైతాంగం పెద్ద ఎత్తున ఉద్యమించటం వలన ఆ తప్పనిసరి పరిస్థితులలో రద్దు చేసుకోవాల్సిన దౌర్భాగ్య పరిస్థితి మోడీ సర్కార్‌కి ఎదురైందని అన్నారు. అయినా ఇంకా కనీసం మద్దతు ధర ప్రకటించినటువంటి పరిస్థితి ఉందని, ఉపాధి హామీ చట్టంలో రోజుకు రూ.600 రూపాయలు సంవత్సరానికి 200 రోజుల పనిగా కల్పిస్తామని నిధులు కేటాయించలేదని, మున్సిపాలిటీ ఏరియాలలో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేయలేదని అన్నారు. బీజేపీని ఓడించి మతోన్మాదాన్ని ఎండగట్టాలని చెప్పి ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మెర్గు వెంకన్న, చంటి, మోహన్, వళ్యాల వెంకన్న, జుజ్జూరి శ్రీను, యాకూబ్, విజయ, మాదూరి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కే పట్టం కట్టాలి : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

నవతెలంగాణ-పెద్దవంగర



గడ్డపార చేతపట్టి, ప్రచారం చేపట్టి వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య గెలుపు కోసం కృషి చేయాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో పాల్గొని కాంగ్రెస్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చిందన్నారు. ఆగస్టు 15 లోపు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేస్తుందని చెప్పారు. గతంలో రుణమాఫీ చేసిన ఘనత కూడా కాంగ్రెస్ పార్టీకే దక్కిందని పేర్కొన్నారు. త్వరలోనే నియోజకవర్గంలోని అర్హులందరికీ ఇళ్లు ఇస్తామన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత నెల రోజుల్లో ఆసరా పెన్షన్లు ఇస్తామని హామీఇచ్చారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాలకుర్తి నియోజకవర్గానికి చేసింది శూన్యం అని విమర్శించారు. అందుకే పాలకుర్తి ప్రజలు తనను భారీ మెజార్టీతో గెలిపించారని గుర్తు చేశారు. అదే రీతిలో కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బీజేపీతో దేశానికి ప్రమాదకరమని, రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను రద్దు చేసే కుట్ర చేస్తుందని మండిపడ్డారు. బీజేపీ, బీఆర్ఎస్‌లను ప్రజలు తరిమికొట్టాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బొమ్మెరబోయిన కల్పన రాజు యాదవ్, మండలాధ్యక్షుడు ముద్దసాని సురేష్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు, దుంపల కుమారస్వామి, పొడిశెట్టి సైదులు గౌడ్, రంగు మురళి గౌడ్, బీసు హరికృష్ణ గౌడ్, చిలుక దేవేంద్ర, బెడద మంజుల, ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, బానోత్ గోపాల్ నాయక్, దాసరి శ్రీనివాస్ సమ్మయ్య, ఆవుల మహేష్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాద బీజేపీని ఓడించండి : లింగన్న

నవతెలంగాణ-నెల్లికుదురు

ఆర్ఎస్ఎస్ మతోన్మాద బిజెపిని ఓడించండి అని సిపిఐ ఎంఎల్ న్యూ డమోక్రసీ తొర్రూర్ డివిజన్ కార్యదర్శి, ఉడుగుల లింగన్న అన్నారు. మండలంలోని తండా గ్రామంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ అభ్యర్థి కామ్రేడ్ మోకాళ్ళ మురళీ కృష్ణను గెలిపించాలని కోరుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఆర్ఎస్ఎస్ మతోన్మాద- బిజెపి ప్రభుత్వం పౌర ప్రజాస్వామిక హక్కులను అణిచి వేస్తూ ఫాసిస్టు పాలనను కొనసాగిస్తూ దేశంలోని ఖనిజ సంపదను భూములను కార్పొరేట్ సంస్థలకు కట్ట బెట్టటానికి చట్ట సవరణలు తీసుకొస్తుందని అన్నారు. హక్కుల కోసం పోరాడే సిపిఐ ఎంఎల్ డెమోక్రసీ పార్టీ అభ్యర్థి మోకాళ్ళ మురళి కృష్ణను గెలిపించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ నాయకులు ఇరుగు నాగన్న, రవి, వీరన్న, మంగమ్మ, సోనీ, దూల తదితరులు పాల్గొన్నారు.

టీఎంహెచ్ పీఎస్ యూత్ అధ్యక్షుడిగా మదార్ పాషా



కేసముద్రం రూరల్ : కేసముద్రం స్టేషన్‌కు చెందిన మహమ్మద్ మదార్ పాషాను తెలంగాణ ముస్లిం హక్కుల పోరాటసమితి కేసముద్రం మండల యూత్ ప్రెసిడెంట్‌గా ముస్లిం హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.ఏ అజీమ్ సోమవారం నియమించారు. ఈ మేరకు కేసముద్రంలో నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మదర్ పాషా మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా, మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీఎంహెచ్పిఎస్ సోషల్ మీడియా చైర్మన్ షేక్ షాహిద్, మహమ్మద్ సాజిద్ తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిక

నవతెలంగాణ-నెల్లికుదురు

కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు కాంగ్రెస్ జిల్లా నాయకుడు నలమస శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండలంలోని వావిలాల గ్రామం నుండి బీఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరిన వారిని జిల్లా అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మీకు అండగా ఉంటుందన్నారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో తవిశెట్టి ప్రవీణ్, నల్ల అనిల్ రెడ్డి, నల్ల భూపాల్ రెడ్డి, వద్రే రామ్మల్లు, బెడద ఉమేష్, బెడద శేఖర్, వరిపెల్లి మల్లయ్య, వరిపెల్లి యాకన్న, మొరిమెకల శ్రీనివాస్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నలమాస శ్రీనివాస్, నలమాస బిక్షపతి, గోగుల అశోక్, బొల్లెపల్లి సతీష్, రాకేష్ వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బైక్ అదుపు తప్పి వ్యక్తికి గాయాలు

గంగారం : మండలంలోని చింతగూడెం తల్లగుంపుకు చెందిన కల్తీ సారయ్య సొంత పనులమీద కొత్తగూడ వెళ్లి వస్తుండగా గంగారాం కొత్తగూడ మార్గ మధ్యలో బైక్ అదుపు తప్పి క్రింద పడడంతో సారయ్యకు తీవ్ర గాయాలతో పాటు కాలు విరిగింది. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు 108లో ఏరియా ఆసుపత్రికి తరలించారు.

కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వం : ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

కాంగ్రెస్ ప్రజల ప్రభుత్వమని ఎమ్మెల్యే మురళి నాయక్ అన్నారు. మండలంలోని చిర్రకుంట తండాలో బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన వారిని సోమవారం చిర్రకుంట తండాలో గూడూరు మండలాధ్యక్షులు చిట్టి వెంకన్న అధ్యక్షతన ఎమ్మెల్యే మురళి నాయక్ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచులు, ఉపసర్పంచ్లు కార్యకర్తలు కాంగ్రెస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమ ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వమని కాంగ్రెస్ ఇందిరమ్మ రాజ్యంలో అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మాధవ్ పెద్ది రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్‌రెడ్డి, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, జిల్లావైస్ ప్రెసిడెంట్ చంటిస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల నరేష్‌రెడ్డి, జిల్లా సహకారదర్శి అర్రం వీరస్వామి, మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ ధరావత్ కిషన్ నాయక్, ఎస్సీ సెల్ మండలాధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు సయ్యద్, సీనియర్ నాయకుడు చీకటి శ్రీనివాస్, సీనియర్ నాయకుడు పూజారి శంకర్, వాంకుడోత్ శ్రీనివాస్ ధరావత్ కిషన్ నాయక్, వాంకుడోత్ రవి పాల్గొన్నారు.

సుధీర్ కుమార్ గెలిపించాలి : సోమేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

పార్లమెంట్ ఎన్నికలలో వరంగల్ పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి సుధీర్ కుమార్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని బీఆర్ఎస్ నాయకులు పొనుగోటి సోమేశ్వరరావు అన్నారు. సోమవారం తొర్రూరు పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పలు వార్డులలో వార్డు అధ్యక్షులు కౌన్సిలర్లు, మహిళా నాయకులు గడప గడపకు ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికార కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలు గడిచిన ప్రజలకు ఇచ్చిన హామీలు తీర్చలేకపోయిందని ఆరోపించారు. తొర్రూరు పట్టణంలో అభివృద్ధి మొత్తం కుంటుబడిపోయినదని, ఎక్కడ రోడ్లు అక్కడ ఆగిపోయాయని, వారానికి రెండు రోజులు కూడా త్రాగునీళ్లు రావడం లేదని, 24 గంటల కరెంటు లేదని మళ్లీ పాత రోజులు రావాలంటే కారు గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో సుధీర్ కుమార్‌ని గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు పట్టణ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి కుర్ర శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ హనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, వార్డు అధ్యక్షులు, బూత్ కమిటీ సభ్యులు, మహిళా నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కావ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి

- మున్సిపల్ చైర్మన్ రామచంద్రయ్య

నవతెలంగాణ-తొర్రూరు

వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులలో ఇంటింటికీ బొట్టు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి, బీఆర్ఎస్ పార్టీలకు డిపాజిట్ దక్కదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే పేదలకు న్యాయం జరుగుతుందన్నారు.ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జీనుగా సురేందర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య, చాపల బాపురెడ్డి, కౌన్సిలర్లు తూనం రోజా ప్రభుదాస్, దొంగరి రేవతి శంకర్, శ్రావణ్ కుమార్, నల్లపు రాజు, వేల్పుల మహేష్, చిన్ను మహేందర్, యాకయ్య రవి, మధు, చట్ల చరణ్, రమేష్ నాయక్, బీకు నాయక్, పూల నాయక్, మంగళపల్లి స్వామి, రమేష్, అర్వపల్లి, హరిత, వెలుగు మహేశ్వరి, అమల, అనిత, రాణి,యశోద పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని మారిస్తే మట్టిలో కలుపుతాం

- మాలమహానాడు జిల్లా అధికారప్రతినిధి చిట్టిమల్ల మహేష్

నవతెలంగాణ-తొర్రూరు

భారత రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మార్చాలని చూస్తున్న బిజెపిని మట్టిలో కలపాలని జాతీయ మాల మహానాడు మహబూబాబాద్ జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ అన్నారు. సోమవారం జాతీయ మాలమహానాడు తొర్రూర్ పటణాధ్యక్షులు గార అనిల్ ఆధ్వర్యంలో పట్టణకేంద్రంలో మాల మహానాడు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధికార ప్రతినిధి చిట్టిమల్ల మహేష్ హాజరై మాట్లాడారు. అహంకారంతో బిజెపి 400 సీట్లు ఇస్తే రాజ్యాంగాన్ని, రిజర్వేషన్లను మారుస్తానని ప్రకటించడం సిగ్గుచేటని అన్నారు. అలాంటి మనువాదుల పార్టీకి కులాలు, మతాలకతీతంగా సకల జనులు ఏకమై బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డివిజన్ అధ్యక్షులు గొడిశాల నవీన్, మండల అధ్యక్షులు అనపర్తి నాగేష్, డివిజన్‌నాయకులు ఎనమాల రాకేష్, రాయపల్లి రవి, సీనియర్ నాయకులు ఎనమాల అంజయ్య, శ్రీనివాస్, ధర్మయ్య, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో విలేకరి మృతి

నవతెలంగాణ-పెద్దవంగర



విద్యుదాఘాతంతో ఓవిలేకరి మృతిచెందిన సంఘటన మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండల పరిధిలోని కొరిపల్లి గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తాళ్లపల్లి నవీన్ (36) ఓ దినపత్రికలో విలేకరిగా పని చేస్తూ, తనకున్న కొద్దిపాటి పొలంతో వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. తన ఇంట్లో ఉన్న వాటర్ ట్యాంక్‌ను శుభ్రం చేసి, పైకి ఎక్కుతున్న క్రమంలో పేలిపోయిన కరెంట్ తీగలు మోచేయికి తాకాయి. దీంతో విద్యుదాఘాతానికి గురై నవీన్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య సప్న, ఇద్దరు కుమారులు ఆయన్స్, అరియాన్ ఉన్నారు.

విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి

నవతెలంగాణ-ఇనుగుర్తి



మండలంలో ఆదివారం కురిసిన అకాల వర్షం వలన కరెంటు వైర్లు తెగి పడిపోవడంతో విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వలన మండల పరిధిలోని చిన్నముప్పారం గ్రామానికి చెందిన నర్ర వెంకన్న, బానోత్ భిక్యా పెద్దతండకు చెందిన రైతుల గేదెలు (బర్రె) రోజువారీగా మేతకు వెళుతున్న క్రమంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో అక్కడికక్కడే మృతి చెందాయి. ఒక్కో గేదె 40 వేలు విలువ ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

కిషన్‌కు ఎమ్మెల్యే ఘన సన్మానం

నవతెలంగాణ-బయ్యారం

ఏబీసీసీ చేత మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం కోఆర్డినేటర్, లీగల్ హ్యూమన్ రైట్స్ ఆర్టీఐ డిపార్ట్మెంట్‌గా ఎన్నిక కాబడిన బయ్యారం మాజీ ఎంపీపీ, మాజీ టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ గుగులోత్ కిషన్ నాయక్‌ను సోమవారం ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య శాలువాతో ఘనంగా సన్మానం చేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
5
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం మే 07, 2024 www.navatelangana.com

పెగడపల్లిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ- ములుగు



ములుగు మండలంలోని పెగడపల్లి గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణరావు ఆదే శాల మేరకు ములుగు జెడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఆధ్వర్యంలో సోమవారం మండల అధ్యక్షులు పాలేపు శ్రీనివాస్ కార్యకర్తలతో కలిసి మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి మాలోత్ కవితను గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు మల్లయ్య, గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

ఈఎంసీ కో-ఆర్డినేటర్‌గా ఆర్ఎన్ఆర్

నవతెలంగాణ-మొగుళ్ళ పల్లి



ఎలక్షన్ మేనేజ్మెంట్ కమిటీ(ఈఎంసి) కో-ఆర్డినేటర్‌గా మండలంలోని ఆకినపల్లి గ్రామానికి చెందిన కటంగూరి రాం నర సింహారెడ్డిని నియమించినట్లు ఈఎంసీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నియమా క పత్రాన్ని ఏఐసీసీ ఓబీసీ చైర్మన్ కత్తి వెంక టస్వామి అందజేశారు. ఈ సందర్భంగా ఆర్ఎస్ఆర్ మాట్లాడుతూ తనకు బాధ్యతలు అప్పగించినందుకు జరుగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు, జిల్లా, రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

కడియం కావ్యను అధిక మెజార్టీతో ఆదరించాలి : ఇండియా కూటమి



నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

వరంగల్ ఎంపీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యను అధిక మెజా ర్టీతో గెలిపించాలని ఇండియా కూటమి నాయకులు కోరారు. సోమవారం భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధి 4, 22, 23వ వార్డుల్లో భూపాలపల్లి పట్టణ అధ్యక్షుడు ఇస్లావత్ దేవన్ ఆధ్వర్యంలో కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ (ఎం) నాయకులు, కార్యకర్తలు కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా దేవన్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి బందు సాయిలు మా ట్లాడుతూ... తెలంగాణలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను 100 రోజుల్లో ఐదు గ్యారెంటీలను పూర్తి చేశామని తెలి పారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించి రాహుల్ గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఐదు గ్యారెంటీ హామీలతో మేనిఫెస్టో విడుదల చేసిందని ఇచ్చిన హామీలను 100 శాతం పూర్తి చేస్తామని తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీని గద్దె దించే వరకు పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ కార్యదర్శి సోత్కు ప్రవీణ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సల్లూరి సమ్మయ్య కౌన్సిలర్లు, నంద్యాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, చిరుత అనిల్, పిల్లలమర్రి నారాయణ, కురిమిళ్ళ రజితశ్రీనివాస్, పట్టణ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ పిప్పల రాజేందర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఖ్యాతిరాజు సాంబ మూర్తి, పైడిపల్లి రమేష్, తదితరులు పాల్గొన్నారు.

బాధితుల సమస్యలు తెలుసుకోవాలి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే



నవతెలంగాణ-భూపాలపల్లి

వివిధ సమస్యలతో పోలీసులను ఆశ్రయించే బాధితుల సమస్యలను నేరుగా తెలుసుకోవడం ద్వారా సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చవచ్చని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యా లయంలో ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా ఎస్పి ప్రజల నుండి 12 ఫిర్యాదులు స్వీకరించి, వారి సమస్య లు తెలుసుకుని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. ప్రజల సమస్యలు ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. బాధితులతో స్నేహపూర్వకంగా వ్యవహరించాలని, పోలీస్ స్టేషన్‌లో మౌలిక వసతులు కల్పించాలన్నారు.



జిల్లా క్రీడల సమ్మర్ క్యాంప్ పరిశీలన

నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లా యువజన క్రీడల శాఖ సమ్మర్ క్యాంప్‌ను సోమవారం క్రీడలశాఖ అధికారి చిర్ర రఘు పరిశీలిం చారు జడ్‌పిహెచ్ఎస్ పాఠశాలలో జరుగుతున్న సమ్మర్ కోచింగ్ క్యాంప్ నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాలుగు రోజులుగా బాల్ బ్యాట్మెంటన్ క్రీడలు క్యాంప్ కోచ్ మామిడిశెట్టి రవీందర్ ఆధ్వర్యంలో జరుగుతున్నాయన్నారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున ఉదయం 6 గంటల నుండి 9 గంటల వరకు క్రీడలు కొనసాగుతాయన్నారు. విద్యార్థుల్లో ప్రతిభను వెలికి తీసేందుకు. ఈ కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ అశోక్, వెంకన్న, సారంగపాణి, శ్రీనివాస్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించాలి : బీఆర్ఎస్

నవతెలంగాణ-మల్హర్‌రావు



పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ గోనె శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు రాఘవరెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ రామారావు ఉపాధి హామీ కూలీలను అభ్యర్థించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భా గంగా బీఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి, పెద్దపల్లి జెడ్పీ చైర్మెన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని మల్లారం గ్రామంలో ఉపాధి హామీ కూలీలతో మమేకమై ఈశ్వర్‌ను ఆదరించాలిన విజ్ఞప్తి చేశారు. ఎన్నికలు వస్తేనే కాంగ్రెసోళ్లకు పథకాలు గుర్తుకొస్తాయని, ఎన్నికల తర్వాత వాటి అమలును దాటవేస్తారని అన్నారు. మళ్లీ పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేస్తే ఆగమైపోతామన్నారు. కొప్పుల ఈశ్వర్ గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారన్నా రు. ఈ కార్యక్రమంలో యాదగిరిరావు, రాజు, సమ్మయ్య, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

భానుడి 'భగభగ'

- ఎరిగిన కూలర్ల వినియోగం
- ఆకాశాన్నంటిన ధరలు


నవతెలంగాణ-మంగపేట

వేసవి తాపం తీవ్రమైంది ఎండలు మండు తున్నాయి. నిప్పుల కొలిమిని తలపిస్తున్న భానుడి భగభగలకు జనం తాళలేక పోతు న్నారు. మునుపెన్నడూ లేని విధంగా ఉష్ణో గ్ర తలు 46 డిగ్రీలు దాటుతుండడంతో ఉదయం తొమ్మిది గంటలకే రోడ్లన్నీ నిర్మానుష్యంగా మా రుతున్నాయి. ఎండల నుండి చల్లదనం కోరు కుంటున్న సామాన్య ప్రజలు పేదవాడి ఏసీ కూలర్‌ను ఆశ్రయిస్తున్నారు. గ్రామీణ ప్రాంతా ల్లో ఇండ్లల్లో మాత్రమే కనిపించే కూలర్లు ఈ వేసవి ఎండల దెబ్బకు హెూటళ్ళు, కిరాణా షా పులు, మిఠాయి కొట్లు, మెడికల్ షాపుల్లో సై తం దర్శనమిస్తున్నాయి. ఎండల తీవ్రత పెరగ డంతో ఉపశమనం పొందేందుకు కూలర్ల వినియోగం కూడా గణనీయంగా పెరిగింది. ప్రజల నుండి కూలర్ల డిమాండ్ పెరగడంతో వ్యాపారులకు వేసవిలో కూలర్ల వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగు తోంది. పది రోజుల క్రితం వరకు రూ.3000 నుండి రూ.3500 వరకు లభించిన సాధారణ కూలర్లు ప్రస్తుతం రూ.5000 నుండి రూ. 6000 వరకు విక్రయిస్తున్నారు. రూ.3000 కూలర్ రూ.6000 వరకు పెరగడం ఏంటని వ్యాపారులను అడిగితే మార్కెట్‌లో కూలర్ల కొరత ఏర్పడిందని, అందుకే ధరలు పెరిగాయ ని చెబుతున్నారు. ఏదేమైనా వేసవి ఎండల ప్రభావం ప్రత్యక్షంగా పరోక్షంగా సామాన్యుడి పై ప్రభావాన్ని చూపిస్తూ కూలర్ కొనే పరి స్థితులు కూడా లేకుండా చేసింది.

పనులు చేసుకోలేక పోతున్నాం

గతంలో ఎన్నడూ లేని విధంగా ఎండలు కొడుతున్నాయి. తీవ్రమైన ఉక్కపోత, వేడి కారణంగా షాపులో పని చేయలేక పోతున్నాం దుకాణం కు వచ్చే వినియోగ దారులు నిల్వ లేక పోతున్నారు. ఉక్కపోత వేడి నుండి తప్పించుకోవడానికి ధరలు అధికంగా ఉన్నా కూలర్ కొనక తప్పలేదు.

-బొల్ల నాగేందర్, కిరాణా షాపు నిర్వాహకుడు





అభ్యర్థుల గుర్తులు స్పష్టంగా కనిపించేల ఏర్పాట్లు

- వరంగల్ ఎస్సి పార్లమెంటు నియోజకవర్గ సాధారణ పరిశీలకులు
- బండారి స్వాగత్ రణ్వీర్ చంద్

నవతెలంగాణ-భూపాలపల్లి



బ్యాలెట్ యూనిట్లలో ఓటర్లుకు గుర్తులు స్పష్టం గా కనిపించేలా పకడ్బందీగా అమరుస్తున్నట్లు వరం గల్ ఎస్సీ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీ లకులు బండారి స్వాగత్ రణ్వీర్‌చంద్ తెలిపారు. సోమవారం సింగరేణి మినీ ఫంక్షన్ హల్‌లో కొనసా గుతున్న ఈవీఎం, వీవీ ప్యాట్ ల కమిషనింగ్ రెండో రోజు కమిషనింగ్ ప్రక్రియను, జెడ్పీహెచ్ఎస్ పాఠ శాలలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేం ద్రాన్ని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రాతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్వాగత్ రణ్వీర్‌చంద్ మాట్లాడుతూ... భూపాలపల్లి నియోజకవర్గ పరిధిలో 317 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని అన్నారు. వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గంలో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున మూడు బ్యాలెట్ యూనిట్లు వినియోగిం చాల్సి ఉన్నట్లు తెలిపారు. మొత్తం ఈ ఎన్నికల ప్రక్రియకు 1236 బ్యాలెట్ యూనిట్లు, 412 కంట్రో ల్ యూనిట్లు, 412 వీవీ ప్యాట్‌లు కమిషనింగ్ ప్ర క్రియ పగడ్బందిగా చేపట్టినట్లు తెలిపారు. కమి షనింగ్ ప్రక్రియకు 30 సెక్టార్లుగా విభజించి టేబుల్స్ ఏర్పాటు చేశామన్నారు. ప్రతి 10 టేబుల్స్ పరి శీలనకు ప్రత్యేక అధికారులను నియమించామన్నా రు. వీవీ ప్యాట్లను, కంట్రోల్ యూనిట్లను పోలింగ్ కేంద్రాల వారిగా నంబర్లను వేసి భద్రపరుస్తున్నట్లు తెలిపారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున కమి షనింగ్ కేంద్రంలో అత్యవసర చికిత్స కేంద్రం, చల్లదనం కొరకు కూలర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ప్రతిష్టాత్మకంగా ఈవీఎం కమిషనింగ్ ప్రక్రియ జరుగుతున్నట్టు తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో కలిసి భూపాలపల్లిలోని జెడ్పీహెచ్ఎస్ పాఠశా లలో జరుగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ కేంద్రా న్ని పరిశీలించారు. స్వేచ్ఛగా ఓటు హక్కు విని యో గానికి అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. పోలింగ్ ముగిసిన అనంతరం స్ట్రాంగ్ రూంలో పటిష్ట భద్రత, వీడియో గ్రఫి మధ్య భద్రపరుస్తున్నట్లు తెలి పారు. జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా మాట్లాడుతూ.. 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అవకాశం ఉందని తెలిపారు. 7, 8 తేదీలు రెండు రోజులు మాత్రమే సమయం ఉన్నందున పోస్టల్ బ్యాలెట్ పొందిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఉదయం 9 గంటల నుండి సాయత్రం 5 గంటల వరకు ఓటు హక్కు వినియోగానికి సమయం ఉందని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ విధానాన్ని పర్యవేక్షణకు డిపిఓ నారాయణరావును నోడల్ అధికారిగా నియ మించామన్నారు. అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, పోస్టల్ బ్యాలెట్ నోడల్ అధికారి నారాయణరావు, ఆర్డీఓ, సహాయ రిటర్నింగ్ అధికారి మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.



పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం : జిల్లా కలెక్టర్

నవ తెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న వరంగల్ ఎస్సి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో విధులు ని ర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే అవకాశం కల్పించామని, జిల్లాలో మొత్తం పోస్టల్ బ్యాలెట్ ఓట్లు 2245 జారీ చేయగా రెండో రోజున 511 మంది (22.76) సిబ్బంది ఓటు హక్కు వినియోగించుకున్నారని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి భవేశ్ మిశ్రా తెలిపారు. రెండు రోజుల్లో మొత్తం 934 పోస్టల్ బ్యాలెట్ ఓట్లు న మోదయ్యాయని, 41.6శాతం ఓట్లు నమోదైనట్లు తెలిపారు. ఈ నెల 8వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటు హక్కు వినియోగానికి అవకాశం ఉందన్నారు. 85 ఏండ్లు పైబడిన వయోవృద్ధులు 54, దివ్యాంగులు 24మంది మొత్తం 78మంది హోం ఓటింగ్‌కు దరఖాస్తు చేసుకున్నారని, వారిలో 76 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారన్నారు. రేపటి నుం డి అధికసంఖ్యలో ఓటర్లు వచ్చే అవకాశం ఉందని, తగు జాగ్రత్తలు పాటిస్తూ అన్ని ఏర్పాట్లు చేయా లని అధికారులను ఆదేశించారు.

ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి.



నవతెలంగాణ -ములుగు

పకడ్బందీగా ఈవీఎంల కమిషనింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారిని ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ఈవీఎం గోదాంలో జరుగుతున్న మహబూబా బాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధి ములుగు అసెంబ్లీ సెగ్మెంట్ లోని ఈవీఎం, వీవీప్యాట్, సీయూ కమీషనింగ్ ప్రక్రియను అసిస్టెంట్ రిట ర్నింగ్ అధికారి, ఐటీడీఏ పీఓ చిత్రా మిశ్రా, అదనపు కలెక్టర్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారిని పి శ్రీజ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. మే 13వ తేదీన లోకసభ ఎన్నికల పోలింగ్ జరగనున్న దృష్ట్యా ఈవీఎం గోదాంలో నిర్వహిస్తున్న ములుగు అసెంబ్లీ సెగ్మెంట్‌కు చెందిన బ్యాలెట్ యూనిట్స్ 768, కంట్రోల్ యూనిట్స్ 384, 430వీవీప్యాట్స్‌ను 25 టేబుల్స్ ద్వారా కమీషనింగ్ నిర్వహిస్తున్న ట్లు తెలిపారు. కమీషనింగ్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లు జరగకుండా చూడాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీ ల్దార్లు విజయ భాస్కర్, రవీందర్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ విజయ్ కుమార్, ఇతర ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

బలరాంనాయక్‌ను అత్యధిక మెజారిటీతో ఆదరించాలి : యూత్ కాంగ్రెస్



నవతెలంగాణ -ములుగు

కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్‌ను అత్యధిక మెజారిటీతో ఆదరించాలని యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోత్ రవిచందర్, మండల అధ్యక్షుడు ఎండీ చాంద్ పాషా, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె జయపాల్ రెడ్డి కోరారు. సోమవారం ములుగు మండలం జాకారంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసి గడప గడపకు ప్రచారం నిర్వహించారు. జాకరం గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఉపాధి హామీ కూలీలకు దినసరి రోజు కూలీ రూ.400 పెంపు, ఎస్సి,ఎస్టీ,బీసీ బడుగుబలహీన వర్గాల ఆత్మగౌరవ రిజర్వేషన్‌లను తీసేసే కుట్ర బీజేపీ చేస్తుందని ఆరోపించారు. రాష్ట్రంలో, కేంద్రంలో లేని బీఆర్ఎస్ కు ఓటు వేస్తే ప్రయోజనం లేదనేది ప్రజలు గ్రహించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జిల్లా నాయకులు సొసైటీ చైర్మన్‌లు, మాజీ సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, గ్రామ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో ఘనంగా వార్షికోత్సవం



నవతెలంగాణ-మల్హర్‌రావు

అంగన్‌వాడీల మహదేవ్‌పూర్ ప్రాజెక్టు సీడీపీఓ రాధిక, మండల సూపర్‌వైజర్ సరస్వతి ఆదేశాల మేరకు మండలంలోని కొండంపేట అంగన్‌వాడీ కేంద్రాల్లో సోమవారం వార్షికోత్సవ వేడుకలు ఘనంగా టీచ ర్లు నిర్వహించారు. 3నుంచి 6 సంవత్సరాల చిన్నారులతో విభిన్నమైన వేషధారణ వేయించి ఆటలు, పాటలు, నృత్యాలు చేయించారు.ప్రీస్కూల్ విద్యార్థులకు అభివృద్ధి నివేదికలు అందించారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, కిషోర్ బాలికలు, గర్భిణులకు అనేక సేవలందిస్తున్న ట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో, ఆయాలు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీని చిత్తుగా ఓడించాలి : ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి



బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రమాదకర పాసిజాన్ని నివారించేందుకు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించాలని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రజలకు, కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం మండలం లోని రంగాపురం, ఇస్సిపేట, మొగుళ్లపల్లి, ములుకల పల్లి, వేములపల్లి, ఆకినపల్లి, మెట్టుపల్లి, మొట్లపల్లి, పర్లపల్లి, పిడిసిల్ల గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి అధ్యక్షతన ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రభుత్వ రంగ సంస్థలైన సీబీఐ, ఈడీ, ఐటీ సంస్థలను బీజేపీ అనుబంధ సం స్థలుగా మార్చుకుని దేశ వినాశకరమైన, దేశ అస్తి త్వానికి ప్రమాదకరమైన పాలనను కొనసాగిస్తోందని విమర్శించారు. దేశం కోసం గాంధీ కుటుంబం సర్వం త్యాగం చేసిందని, ఇప్పుడు ఆ కుటుంబం నుండి వచ్చిన రాహుల్ గాంధీని ప్రధానిని చేయా లని కోరారు. వరంగల్ పార్లమెంట్‌లో డాక్టర్ కడియం కావ్యను అత్యధిక మెజారిటీతో గెలిపిం చాలన్నారు. వచ్చే ఆగస్టు 15న రుణమాఫీని అమలు చేస్తామని ప్రతీ మీటింగ్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్తున్నప్పటికీ, కొందరు దాన్ని తప్పుదారి పట్టించేలా మాట్లాడుతున్నారని అటువంటి వారికి ఈ ఎన్నికలలో బుద్ధి చెప్పాలని సూచించారు. నాయ కులు ఏఐసిసి ఓబీసి చైర్మన్, రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, ఈఎంసి కో-ఆర్డినేటర్ కటంగూరు రాం నరసింహారెడ్డి, విజయ్‌కుమార్, దొమ్మటి సాంబయ్య, పోలునేని లింగారవు, తక్కళ్లపల్లి రాజు, క్యాతరాజు రమేష్, పున్నం చందర్ రావ్,వెంకటేశ్వర్ రెడ్డి,బక్కిరెడ్డి, రాజేశ్వర్ రావు, రఫీ,స్వామి, అజయ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని బేగ్లూర్, కుదురుపల్లి గ్రామా లలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమ వారం ముమ్మర ప్రచారం నిర్వహించారు. మంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు, శ్రీను బాబు ఆదేశాలతో ఉపాధి హామీ కూలీలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. వేసవికాలో భాగంగా అధికంగా ఎండలు ఉండ డంతో ఉపాధిహామీ కూలీలకు చల్లని మజ్జిక ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం వారు ఉపాధి హామీ కూలీలతో మాట్లాడుతూ... ఉపాధిహామీ కూలీలకు రోజుకు రూ.400పెంపుతోపాటు ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ అమలు చేస్తుందన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణను గెలిపించాలని కోరారు. బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కోట రాజబాపు, కాంగ్రెష్ పార్టీ మండల అధ్యక్షు లు అక్బర్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ చల్లా తిరుపతి రెడ్డి, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీని వాస్, ఎంపీపీ బి రాణిబాయిరామారావు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటకం అశోక్, మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్, మండల నాయకులు ములుకల పోచమల్లు, నాయకులు పాల్గొన్నారు.

కుదురుపల్లి గ్రామంలో...

మహాదేవపూర్ మండలం కుదురుపల్లి గ్రా మంలో సోమవారం పార్లమెంట్ ఎన్నికల ప్రచా రంలో ఉపాధిహామీ కూలీల పని ప్రదేశం వద్ద కాంగ్రెస్ నాయకులు ప్రాచరం చేశారు. అనంతరం



ఉపాధిహామీ కూలీలకు మజ్జిక ప్యాకిట్లు పంపిణీ చేశారు. మండల ఉపాధ్యక్షులు కోట సమ్మయ్య, మాజీ ఉపసర్పంచులు దొడ్ల అశోక్, గోగుల లక్ష్మణ్ గ, సీనియర్ నాయకులు చల్ల సమ్మిరెడ్డి, సిద్ధి శంకర్, ప్రవీణ్, మధు, నాగరాజు, పాల్గొన్నారు.

కాళేశ్వరంలో...

మండల పరిధి కాళేశ్వరంలో ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి సోమవారం కాళేశ్వరం కాంగ్రెస్ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస అభ్యర్థి గడ్డం వంశిక్రిష్ణను అత్యధిక మెజరిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఎంపీటీసీ మమత, జిల్లా ప్రధాన కార్యదర్శి కామిడీ శ్రీనివా స్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ కార్యదర్శి మంగని అశోక్, మహిళ మండల అధ్యక్షు రాలు బందల సత్తమ్మ, ఎస్సీ సెల్ మండల అధ్య క్షులు లేతకరి రాజబాబు, గ్రామశాఖ అధ్యక్షులు లక్ష్మణ్ మాజీ వర్డు సభ్యురాలు కవిత, సీనియర్ నాయకులు గండసిరి సత్యనారా యణ, మాచర్ల సారయ్య, షకీల్, కొండ్ర రాజబాబు, మైనార్టీ జిల్లా నాయకులు జానీ, యూత్ అధ్యక్షులు నగేష్, రవి, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలో చేరిక

కాటారం మండలం ధన్వాడలో మహదేవపూర్ మాజీ ఎంపీపీ గుర్సింగ బాపు, మాజీ సర్పంచ్ వేమూనూరి రమ శేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు జాడి బాలమల్లు ఆధ్వర్యంలో చంద్రుపల్లి మాజీ సర్పంచ్ జాడి సురేందర్, ఉపసర్పంచ్ ఎలాది ఇంద్రాసేన, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు కొండగొర్ల సంతోష్, మాజీ వార్డు సభ్యుడు జాడి రాజసడవల్, నాయకులు సోదారి సమ్మయ్య, బుడే లింగయ్య,జాడి నరేందర్, జాడి శ్రావణ్, బుడే రాజయ్య, జాడి బాపు సోదారి సత్యనారాయణ, పూతల సాంబమూర్తి కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి శ్రీధర్‌బాబు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎస్సీ సెల్ మండల ప్రధానకార్యదర్శి జాడి శివరామకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కోట రాజబాపు, జెడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్, సీనియర్ నాయకులు వెన్నెపురెడ్డి తిరుపతి రెడ్డి, కోడిపెల్లి మల్లయ్య, బాపు రెడ్డి, యూత్ మండల అధ్యక్షులు కటకం అశోక్, ఎంపీటీసీలు దుర్గయ్య, సుధాకర్, తిరుపతి రెడ్డి, ఎంపీపీ రానిభాయి రామా రావు, సమ్మరాజు, గాలి నరేష్ పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వరంగల్
మంగళవారం మే 7, 2024 www.navatelangana.com

మనువాద బిజెపిని, కపటప్రేమ కాంగ్రెస్‌ని చిత్తుగా ఓడించాలి

టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి

నవతెలంగాణ- హన్మకొండ

ప్రాణాలకు తెగించి కొట్లాడి తెలంగాణ సాధించిన కెసిఆర్ కు మాత్రమే తెలంగాణ అభివద్ధి పట్ల, అనగారిన వర్గాల, పేద వర్గాల ప్రజల పట్ల చిత్తశుద్ధి ఉందని కెసిఆర్ కి తప్ప మరే నాయకుడు తెలంగాణ కోసం పరితపించలేరని అందుకే బిఆర్ఎస్ వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ నే గెలిపిస్తామని వంగపల్లి శ్రీనివాస్ మాదిగ అన్నారు. సోమవారం హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు ఇల్లందుల రాజేష్ ఖన్నా అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో టీఎస్ ఎంఆర్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం కోసం జరిగిన పోరాటంలో లాఠీ దెబ్బలు



కేసుల పాలై జైలు జీవితాన్ని అనుభవించి ప్రాణాలకు తెగించి కేసీఆర్ మాత్రమే తెలంగాణ సాధించగలిగారని అన్నారు. 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం, సచివాలయం, అమరవీరుల స్మారక చిహ్నం దాంతో పాటు పచ్చగా విరిసిల్ల పంటలు, గలగల పారే నదులు సుభిక్షంగా ఉన్న తెలంగాణ కెసిఆర్ చేసిన సంతకం లాంటిదని అన్నారు.

కోరం లేక వాయిదా పడిన మండల సభ

నవతెలంగాణ-ఖానాపురం

మండల సర్వసభ్య సమావేశం సోమవారం నిర్వహించడానికి ఏర్పాటు చేయగా కోరం లేక సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశం ఏర్పాటు చేసుకొని సమస్యల పరిష్కారానికై చర్యలు చేపడతారు. కానీ సోమవారం ఏర్పాటుచేసిన సర్వసభ్య సమావేశానికి ఇద్దరు ఎంపీటీసీలు మాత్రమే హాజరు కావడంతో కోరం లేక సమావేశం వాయిదా పడింది. దానికి తోడు అధికారులు సైతం ఎలక్షన్ వీధి నిర్వహణలో ఉండడంతో వాయిదా వేస్తున్నట్లు ఎంపీపీ తెలిపారు.

మేనిఫెస్టో కరపత్రాలతో ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-చెన్నారావుపేట

చేతి అందిస్తూ.. చేతి గుర్తును మరువద్దంటూ మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, క్లస్టర్ ఇన్చార్జులు నన్నే బోయిన రమేష్ యాదవ్, బొంత శ్రీనివాస్,మండల యూత్ అధ్యక్షుడు బండి హరీష్ స్థానిక కాంగ్రెస్ శ్రేణులతో సోమవారం మండల పరిధిలోని గుంటూరు పల్లెలో, లింగాపురం చెన్నారావుపేట గ్రామాలలో ఉపాధి హామీల కూలీల దగ్గరకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో కరపత్రాలతో విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు ప్రజలందరూ ముక్తకంఠంతో కాంగ్రెస్ పార్టీ చేతు గుర్తుకు ఓటు వేసి మెహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నరసయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ ఈర్యనాయక్,జోరు వీరయ్య, గ్రామయూత్ అధ్యక్షుడు లక్కరాజు, తోట రాముడు, చెవ్వ వెంకటేశ్వర్లు, పరకాల కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

అవినీతి అవకాశవాద రాజకీయాలను ఓడించాలి

ఎంసిపిఐ(యు) మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్

నవతెలంగాణ-సంగెం

మండలంలోని కుంటపల్లి, సంగెం గ్రామాలలో బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బిఎల్ఎఫ్) బలపరిచిన ఎంసిపిఐ(యు) పార్లమెంటు అభ్యర్థి కొత్తపల్లి సావిత్రిని గెలిపించాలని మండల కార్యదర్శి ఎండి ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇస్మాయిల్ మాట్లాడుతూ స్వదేశీ జపం చేసి అధికారంలోకి బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత, గతంలో ఎన్నడూ లేని విధంగా దేశవ్యాప్తంగా దళితులపై ఆదివాసులపై బీసీలపై మైనార్టీలపై మహిళలపై మేధావులపై హత్యలు అత్యాచారాలు విపరీతంగా పెరిగాయని అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తూ, 44 కార్మిక చట్టాలను నాలుగుగా మార్చి కార్మిక హక్కులను పూర్తిగా కాలరాసారన్నారు. కార్పొరేటు,పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ, వ్యవసాయ రంగం క్షీణించి రైతులు ఆత్మీయతలు జరుగుతుంటే రైతు వ్యతిరేక 3వ్యవసాయ నల్ల చట్టాలను తీసుకువచ్చి మునుపెన్నడూ లేని విధంగా లక్షలాది పరిశ్రమలు మూతపడి కోట్లాదిమంది బహుజన కార్మిక వర్గం రోడ్డున పడే విధంగా చేసిందన్నారు. ప్రజావ్యతిరేకతను ఎదుర్కొంటున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారం రావడం కోసం ఆరు గ్యారంటీలని నమ్మబలికి నట్టేట ముంచి, ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికల్లో పాంచ్ న్యాయ్ పేరుతో మరో అవకాశవాద హామీలతో ప్రజల ముందుకు వస్తున్నారని వారికి తగిన గుణపాఠం చెప్పాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం ద్వారా 1975 అనంతరం కమ్యూనిస్టు ఆధ్వర్యంలో ప్రజలు పోరాడి సాధించుకున్న భూములను ధరణి పేరుతో లక్షల ఎకరాల భూములను గుంజుకొని ఫామ్ హౌస్ల నిర్మాణం చేశారు. ఇప్పటికైనా ఈ పెట్టుబడి పార్టీలను ఓడించి ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సావిత్రక్క కంప్యూటర్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గోనె రామచందర్, రౌతుశ్రీనివాస్, ఎర్రరాజు, ఏ అశోక్, సాంబయ్య, రమేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.



విలువలకు తిలోదకాలు..

అధికారమే ముఖ్యం...పదవులకే ప్రాధాన్యం....
అసలు కాంగ్రెస్‌కు ఎసరు ?
నువ్వు గెలిపించేది ఏంది? ఏది గెలిస్తే అదే నా పార్టీ
నాయకుల తీరుతో అవాక్కవుతున్న ఓటర్లు
తలలు పట్టుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-సంగెం



విలువలతో కూడిన రాజకీయం అంటే ఒకప్పుడు గౌరవం ఉండేది. కబడ్డీ ఆట ఆడినట్టుగా గీత గీసుకొని అది నీ పార్టీ.. ఇది నా పార్టీ అని గెలుపోటముల స్ఫూర్తితో ఆడే ఆటలాగా రాజకీయాలు ఉండేవి, కానీ ఇప్పుడు అధికారం ఎటు ఉంటే అటే వెళ్దాం అనే విధంగా మండలంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు హాస్యాస్పదంగా ఉన్నాయి. మొన్నటి వరకు బిఆర్ఎస్ లో ఉండి పదవులను అనుభవించిన నాయకులు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఆ పార్టీలో చేరడానికి తమ విలువలను పక్కనపెట్టి అధికార దాహంతో పార్టీ మారుతున్నారనేది అధికార పార్టీ నాయకుల ఆరోపణ. 10 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ జెండా మోసి, అధికారం కోసం అహర్నిశలు కష్టపడి, పార్టీ ప్రయోజనాల కోసం ఇంట్లో నుండి డబ్బులు ఖర్చు పెట్టి పార్టీ పటిష్టతకు పాటుపడితే ఆఖరికి అధికారంలోకి రాగానే పక్క పార్టీ ప్రజా ప్రతినిధులు వచ్చి మా పార్టీలో చేరి మాకు విలువ లేకుండా, వారే పెత్తనం చెలాయిస్తున్నారనేది కాంగ్రెస్ నాయకుల వాదన. పక్క పార్టీ ప్రజా ప్రతినిధులను కాంగ్రెస్ లో చేర్చుకుంటూ కాంగ్రెస్ కరుడుగట్టిన నాయకులకు తీవ్ర నిరాశకు గురి చేస్తున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎంతోకాలంగా ఎదురుచూసి అధికారం చేచిక్కినప్పటికీ వలసవాదుల కబంధహస్తాల్లో కాంగ్రెస్ కార్యకర్త విలవిల్లాడుతున్నాడనేది వారి ఆరోపణ.

ఇది ఇలా ఉంటే బీఆర్ఎస్ తరుపున ఎంపీటీసీలుగా గెలిచిన నలుగురు ఎంపీటీసీలు ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరటం, బీఆర్ఎస్ సానుభూతి సర్పంచులుగా ఎన్నికైన మాజీలు కాంగ్రెస్ పార్టీలో చేరడం అనేది మండలంలో ప్రజలు, ఓటర్లు హాస్యాస్పదంగా తిలకిస్తున్నారు. మా కేనా పార్టీలు, నాయకులు, వారు మాత్రం అధికారం ఎటువుంటే అటే వెళ్తూ మా నమ్మకాన్ని వమ్ము చేస్తున్నారనేది గ్రామాలలో వివిధ పార్టీల కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎవరికైతే అభిమానంతో ఓటు వేస్తామో, వారికోసం కష్టపడతామో, నమ్మినవారికి న్యాయం చేయకుండా స్వప్రయోజనాల కోసం వ్యక్తిగత లబ్ధి కోసం పార్టీలు మారుతుంటే ఓటర్లు చీదరించుకుంటున్నారు. ఎవరికి ఓటు వేసిన ఏం ప్రయోజనం ఆఖరికి అందరూ ఒకే దగ్గరికి చేరుతున్నారు కదా! అని ప్రజాప్రతినిధుల, నాయకుల తీరుతో ఓటర్లు విసుక్కుంటున్నారు. గ్రామాలలో పేరుకుపోయిన ప్రజా సమస్యలను గాలికి వదిలేసి పార్టీల మార్పుకే ప్రాధాన్యత ఇస్తున్నారని, ప్రజలకు సేవ చేసే ఆలోచనకు ఆమడ దూరంలో ప్రజా ప్రతినిధులు ఉన్నారని ప్రజలు అనుకుంటున్నారు. ఎండాకాలం కాబట్టి నీటి కొరత, పారిశుద్ధ్య సమస్యలు, కరెంటు కోతలు, సాగునీటి ఇబ్బందులు, బస్సు సౌకర్యాలు రవాణా మార్గాలు, ఉపాధి హామీ కూలీల వ్యధలు, రైతుల ఇబ్బందులను చూడకుండా, పార్టీ మారే మార్పు కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారే తప్ప, ప్రజల సమస్యలపై అనాసక్తిగా ఉన్నారు. ఇది రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎవరికి లాభం చేకూరుతుంది? ఎవరికి నష్టం చేకూరుతుందో? వేచి చూడాలి.

మాజీ ఎమ్మెల్యే నోరు తెరిస్తే అబద్ధమే : దొంతి

నవతెలంగాణ-చెన్నారావుపేట

అబద్దాల పునాదులపైనే బీఆర్ఎస్ పార్టీ నిర్మితమైందని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నోరు తెరిస్తే అబద్ధమే, అని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. మండల పరిధిలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది, సోమవారం తిమ్మరాయనీ పహాడ్ గ్రామంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఎన్నికల ప్రచార సభలో క్లస్టర్ ఇన్చార్జీలు జిల్లా కార్యదర్శి మొగిలి వెంకటరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మంచాల సదయ్య ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి ఏటుకూరి బాలజోజీ, మాజీ ఉప సర్పంచ్ పుదోట మార్లయ్య, గ్రామ పెద్దలు నాగోతు గోవయ్య లతోపాటు 30 కుటుంబాలకు చెందిన పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ చేరారు. పార్టీ చేరిన నాయకులకు కాంగ్రెస్ కండువాలు కప్పి ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి మాట్లాడుతూ, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి స్థాయిని మించి మాట్లాడుతున్నాడని నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడకపోతే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామాల్లో తిరుగనివ్వరని హెచ్చరించారు.



పది సంవత్సరాలుగా భూములు కబ్జా చేసి తుపాకి రాముడు మాటలతో అంతులేని హామీలుస్తూ దొంగ జీవోలతో ప్రజలను మరోసారి మోసం చేయాలని చూస్తే, ప్రజలు తగిన బుద్ధి చెప్పిన సిగ్గు రాలేదని ఘాటుగా విమర్శించారు. కేంద్రంలో సోనియా గాంధీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐదు గ్యారెంటీలను అమలు చేసిందన్నారు. కెసిఆర్ రాష్ట్రాన్ని అప్పుల ఊబిలో కి తెచ్చారని రాష్ట్రంలో పేద ప్రజలపై 7 లక్షల కోట్ల అప్పుల భారం మోపాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన రైతులకు రెండు లక్షల రుణమాఫీ పేదలకు ఇండ్లు పలు సంక్షేమ పథకాలు పార్లమెంటు ఎన్నికలు అయిన వెంటనే అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇంద్రమ్మ రాజ్యం పాలన కొనసాగుతుందని కేంద్రంలో బిజెపి ప్రభుత్వానికి గద్దదించి రాహుల్ గాంధీని ప్రధానమంత్రి చేసేందుకు ఎంపీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బానోత్ మోహన్ లల్ నాయక్, మండల పార్టీ అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, డి సి సి అధికార ప్రతినిధి తక్కల్లపల్లి రవీందర్రావు, జిల్లా కిషన్ సెల్ ఉపాధ్యక్షుడు సాదు మధుసూదన్ రెడ్డి, మార్కెట్ మాజీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ కేతిడీ వీరారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు సిద్ధన రమేష్, తప్పెట రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షుడు మండల నాయకుడు ఈశ్వర్, అమీరొడ్డిన్, భాస్కర్ పాల్గొన్నారు.

ఉపాధి కూలీలకు సౌకర్యాలు కల్పించాలి

జిల్లా అంబుడ్స్‌మెన్ నాగరాజు

నవ తెలంగాణ-కమలాపూర్

మహాత్మ జాతీయ ఉపాధి హామీ పనులను అకస్మికంగా జిల్లా ఉపాధి హామీ అంబుడ్స్ మెన్ నాగరాజు పరిశీలించారు. సోమ వారం మండలంలోని ఉప్పల్, దేశరాజ్ పల్లి, శ్రీరాములపల్లి గ్రామాలలో ఉపాధి హామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పని ప్రదేశంలో తప్పనిసరిగా ఉపాధి హామీ కూలీలకు సరిపోయే విధంగా మంచినీటి సౌకర్యము, నీడ ప్రథమ చికిత్స సౌకర్యాలు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. కూలీలు పనికి వచ్చేటప్పుడు తప్పని సరిగా ఉపాధి బుక్ తీసుకుని రావాలని, కూలీలు తప్పనిసరిగా ఉదయం ఆరు గంటలకే పని ప్రారంభించాలని, కనీసం ఐదు గంటలైనా పని చేయాలని, ఉపాధి హామీ ఉద్యోగులు ఇచ్చిన కొలతల ప్రకారం పని చేసినట్లయితే తప్పనిసరిగా రూ.300 పొందవచ్చని, కుటుంబానికి వంద రోజుల పనికిగాను 33000ల రూపాయలు సంపాదించుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమములో ఉపాధి హామీ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
7
జయశంకర్
ములుగు - భూపాలపల్లి
మంగళవారం మే 07, 2024 www.navatelangana.com

రాపల్లికోట గ్రామంలో కార్డన్ సెర్చ్



నవతెలంగాణ-మహాదేవపూర్

మండలంలోని రాపల్లికోట గ్రామంలో సోమవారం కాటారం డీఎసీప గడ్డం రామ్మోహన్ రెడ్డి మహాదేవపూర్ సీఐ రాజేశ్వరరావు, ఎస్సై కే పవన్‌కుమార్, సివిల్ ఫోర్స్ ఆధ్వర్యంలో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. రాపల్లికోట గ్రామంలో మావోయిస్టులకు మద్దతివ్వొద్దని అన్నారు. అనంతరం లొంగిపోయిన మావోయిస్టులు, గ్రామస్తులతో సమావేశమై మాట్లాడారు. అటవీ ప్రాంతంలో విద్యుత్ తీగలు ఏర్పాటు చేయకూడదని, రోడ్డు భద్రత, గుడుంబా, గంజాయి, సీసీ కెమెరాలు, జాతర ఎన్నికల నిబంధనలు, తదితర వాటిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ ఉద్యోగ నోటిఫికేషన్ లకు సంబంధించి యువతకు సూచనలు ఇచ్చారు. నంబర్ ప్లేట్లు లేని బైక్‌లు, ఆటోలు తనిఖీ చేసి వాహన పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

కాళేశ్వరం ఎస్సై భవాని సేన్



నవతెలంగాణ-మహాదేవపూర్

లోక్ సభ ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా నిర్భయంగా ఓటు హక్కు వినియోగిం చుకోవాలని కాళేశ్వరం ఎస్సై భవాని సేన్ అన్నారు. సోమవారం మహాదే వపూర్ మండలంలోని బిరాసాగర్ గ్రామంలో ఎస్సై భవాని సేన్ ఆధ్వర్యంలో ఆకస్మికంగా కార్డన్ సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలోకి కొత్త అనుమానిత వ్యక్తులు వస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు. అనంతరం గ్రామాల్లో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. గుడుంబా మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. అటవీ ప్రాంతంలో వన్య ప్రాణుల కోసం విద్యుత్ వైర్లు అమర్చితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఆ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మత తత్వ బీజేపీని గద్దె దించాలి

- పూజారి సురేందర్

నవతెలంగాణ-మంగపేట

అధికారం కోసం మతతత్వాన్ని పెంచి పోషించే బీజేపిని గద్దె దింపాలని కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు ఎన్నికల ఇన్‌చార్జీలు పూజారి సురేందర్, ఇర్సవడ్ల వెంకన్న అన్నారు. సోమవారం మండలంలోని నరసింహసాగర్ గ్రామంలో ఆ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు తాతినేని హరికృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా వారు హాజరై రాహుల్‌గాంధీని గెలిపించుకుని కేంద్రంలో బీజేపీ ఆట కట్టించాలన్నారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు దొందు దొందూదొందేనన్న విషయం ప్రజలకు తెలిసేలా కాంగ్రెస్ నాయకులు కృషి చేయాలన్నారు. నేడు మండలంలో నిర్వహించే బైక్ ర్యాలీ కార్యక్రమంలో ప్రతి కార్యకర్త పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, ప్రజా నాయకుడు పోరిక బలరాం నాయక్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అయ్యోరి యానయ్య, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, మండల ఉపాధ్యక్షులు గాదె శ్రవణ్ కుమార్, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాటేబోయిన నరసింహారావు, సీనియర్ నాయకులు లోకసత్యం, రాసకొండ చిన్న వెంకన్న, అన్నాల వెంకన్న కొంగరి వచ్చి రాములు, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురి చేరిక

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మాజీ ఎంపీటీసీ చాగర్ల రవీందర్ బీఆర్ఎస్ సీనియర్ నాయకులు జనగామ పోశం, తోట వెంకన్న సోమవారం పెద్దపల్లి నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి గోమాస శ్రీనివాస్‌కు మద్దతుగా చల్లా నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ లో చేరారు. వారికి పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబర్ సత్య ప్రకాష్ నియోజకవర్గ కన్వీనర్ మల్కా మోహన్ రావు, మహాదేవపూర్ మండల అధ్యక్షులు ఆకుల శ్రీధర్, మాజీ సర్పంచ్ కల్వచర్ల రాజు, క్రాంతి, బీజేపీ యూత్ అధ్యక్షులు మనోజ్, ఐలయ్య యాదవ్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.



ఎండ తీవ్రత నుండి రక్షణ కల్పించాలి

జాక్టో జిల్లా చైర్మన్ ఏళ్ళ మధుసూదన్

నవతెలంగాణ- ములుగు

రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు పైన నమోదవుతున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి ఎండలతీవ్రత నుంచి రక్షణ కల్పించాలని జాక్టో ములుగు జిల్లా చైర్మన్ ఏళ్ళ మధుసూదన్ సోమవారం ఎన్నికల కమిషన్‌కు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. అధిక ఉష్ణోగ్రతల దష్యా ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల సిబ్బందిని పోలింగ్ స్టేషన్‌లో తీసుకెళ్లే వాహనాలు ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉంచాలన్నారు. రిసెప్షన్ సెంటర్‌లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ప్రతి ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రంలో, పోలింగ్ స్టేషన్‌లో తప్పని సరిగా కూలర్లు, చల్లని తాగునీరు, ఓఆర్ఎస్ అందుబాటులో ఉండే విధంగా అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఎన్నికల సిబ్బందికి తిరుగు ప్రయాణంలో సొంత ప్రాంతలకు వెళ్లే విధంగా వాహనాల సౌకర్యం కల్పించాలని కోరారు.

ఎన్నికల సిబ్బందికి రక్షణ కల్పించాలి

- టీఆర్టీఎఫ్ ములుగు జిల్లా కమిటీ

నవతెలంగాణ -ములుగు

రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఉష్ణోగ్రతలు 46 డిగ్రీలకు పైన నమోదవుతున్న నేపథ్యంలో ఎన్నికల సిబ్బందికి ఎండలతీవ్రత నుంచి రక్షణ కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు టిఆర్టీఎఫ్ తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ ములుగు జిల్లా ప్రధాన కార్యదర్శి అజ్మీర రాజు నాయక్ విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన నవతెంగాణతో మాట్లాడుతూ రాష్ట్రంలో ఈనెల 13న జరగనున్న లోక్‌సభ ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ ఉపాధ్యాయులకు అన్ని సదుపాయాలు కల్పించాలని కోరారు. రిసెప్షన్ సెంటర్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు అవసరమైన వైద్య సదుపాయాలు కల్పించాలని సూచించారు. ఎన్నికల సమ యాన్ని పెంచిన దృష్ట్యా సిబ్బంది రాత్రి సమయంలో సొంత ప్రాంతలకు వెళ్లే విధంగా వాహనాల సౌకర్యం కల్పించాలని అజ్మీర రాజు నాయక్ విజ్ఞప్తి చేశారు.

కాబోయే ప్రధాని రాహుల్‌గాంధీ : కత్తి వెంకటస్వామి

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

భారతదేశానికి కాబోయే ప్రధాని రాహుల్ గాంధీయేనని ఏఐసిసి ఓబిసి చైర్మన్ కత్తి వెంకటస్వామి ధీమా వ్యక్తం చేశారు. సోమవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.ఎన్నికల సమయంలో రాష్ట్రంలో కేసీఆర్, కేంద్రంలో మోడీ అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారన్నారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ కులమతాలకు అతీతంగా జనరంజక పాలన అందించదని గుర్తు చేశారు.మోడీ ప్రభుత్వం దేశాన్ని విడగొట్టాలని అనేక ప్రయత్నాలు చేస్తోందని విమర్శించారు. వాగ్దానాలను నమ్మి మోసపోయిన ప్రజలు మళ్ళీ నమ్మి మోస పోయి బిజెపి కి



ఓటు వేయరని తెలిపారు. త్యాగాల కుటుంబం రాహుల్ గాంధీ కుటుంబమని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం రావాలని భవితకు భరోసా కలగాలంటే రాహుల్ గాంధీ ప్రధాని కావాలని పిలుపునిచ్చారు. వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కడియం కావ్య ను అధిక మెజార్టీతో గెలిపించి సోనియాగాంధీకి కానుకగా ఇవ్వాలన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేసి కడియం కావ్య గెలుపు కోసం కషి చేయాలన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధికార ప్రతినిధి గాజర్ల అశోక్,ఈ ఎం సి కో ఆర్డినేటర్ కటంగూరి రాం నరసింహా రెడ్డి,విజయ్ కుమార్,కుమారస్వామి, పున్నం చందర్ రావ్, రమేష్, ధర్మారావు, అజయ్ రెడ్డి,గాంధీ, రాజేశ్వర్ రావు, తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో ట్రాక్టర్ డ్రైవర్ మృతి

- రుద్రారంలో ఘటన...

కేసు నమోదు చేసిన పోలీసులు

నవతెలంగాణ-మల్హర్‌రావు

ప్రమాదవశాత్తు విద్యుత్ఘాతానికి గురై ధోనిపెళ్లి హరికష్ణ (27) అనే ట్రాక్టర్ డ్రైవర్ మరణించిన సంఘటన మండలంలోని రుద్రారం గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. కొయ్యూర్ పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. చిన్న కాళేశ్వరం అభివృద్ధి పనుల్లో భాగంగా రుద్రారం గ్రామ ఊర చెరువుకు మూడేళ్ళ క్రితం పడిన గండి తోపాటు చెరువు కట్ట



మరమ్మతుల పనులు ఇటీవల చేపట్టారు. కట్టపై పోసిన మట్టిపై నీళ్లు పోసేందుకు వాటర్ ట్యాంకర్ ద్వారా ఓ రైతుకు చెందిన బోర్ మోటార్ వద్ద నుంచి నీటిని తెస్తున్నారు. ఈ క్రమంలో ట్యాంకర్ మూత పెట్టకపోవడంతో నీరు పోతోంది. గమనించి ట్యాంకర్ డ్రైవర్ హరికృష్ణ ట్యాంకర్ మూత వేస్తున్న క్రమంలో ప్రమాదకరంగా కిందికి ఉన్న 11 కేవీ విద్యుత్ తీగలకు అతని చేతులు తగలడంతో విద్యుత్‌షాక్‌తో అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడి స్వగ్రామం కరీంనగర్ జిల్లా మారేడు పెళ్ళికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. మృతుని తండ్రి రామయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు కొయ్యూర్ ఎస్ఐ నరేశ్ తెలిపారు.

ఇసుక క్వారీలలో రేజింగ్ కాంట్రాక్టర్ల అక్రమ ఇసుక దందాను అరికట్టాలి

- తాహసీల్దార్‌కు

ఆదివాసీ సంఘాల ఐక్యవేదిక వినతి

నవతెలంగాణ-వాజేడు

వాజేడు మండలం లోని ఇసుక క్వారీలలో రేజింగ్ కాంట్రాక్టర్ల అక్రమ ఇసుక దందాను అరికట్టాలని తాహసీల్దార్‌కు సోమవారం ఆదివాసి సంఘాల ఐక్యవేదిక నాయకులు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆదివాసి సంఘాల నాయకులు మాట్లాడుతూ వాజేడు మండలంలో అయ్యవారిపేట, భీమారం, రాంపురం గిరిజన ఇసుక సొసైటీ క్వారీలలో నిబంధనలో పాటించకుండా రేజింగ్ కాంట్రాక్టర్లు మిషనరీల సహాయంతో పగలు రాత్రి



తేడా లేకుండా ఇసుక దందాను విచ్చలవిడిగా చేస్తున్నారన్నారు. మండల రెవెన్యూ సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా నిమ్మకు నీరెత్తి నట్లు వ్యవహరిస్తున్నారని వాపోయారు. గోదావరి పరిధిలో పేసా గ్రామ సభలకు వనరులపై అధికారం ఉన్నప్పటికీ దురదృష్టవశాత్తు ఏజెన్సీలో బానిసత్వ రాజకీయ వ్యవస్థ వేళ్లనుకుపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక ర్యాంపులలో దళారులు గోదావరి నుండి అర్ధరాత్రి సమయంలో అక్రమ ఇసుక తవ్వకాలు జెసిబి, టిప్పరుల సహాయంతో డంపింగ్ యార్డ్‌కు తరలించడం చట్ట విరుద్ధమని అన్నారు. అలాంటి ర్యాంపులను రద్దు చేయాలని కోరారు. దళారుల వ్యవస్థకు అడ్డుకట్ట వేసి ఇసుక ర్యాంపులలో మ్యాన్ పవర్‌ను ఉపయోగించి ఆదివాసులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి ఐక్య సంఘాల నాయకులు పూనెం రాం చందర్, ఎట్టి రాజబాబు, పర్షిక సతీష్, బోదె బోయిన సురేష్,తుర్సకృష్ణబాబు, పూనెం పవన్‌కుమార్, మాడ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగులకు టీఎన్‌జీఓస్ సన్మానం

నవతెలంగాణ-సుబేదారి

పదవీ విరమణ పొందిన వైద్యశాఖలోని అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అరిక్ స్వామి, ఆప్తాల్మిక్ ఆఫీసర్ ప్రకాశంను హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ పక్షాన కలెక్టరేట్‌లోని టిఎన్జిఎస్ భవన్ లో సోమవారం ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. పదవీ విరమణ చేసిన ఉద్యోగులు వారి అనుభవాన్ని టీఎన్జీవోస్ యూనియన్ సభ్యులకు అందజేయాలని కోరారు. సర్వీస్ మేటర్లలో సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనునిత్యం టిఎన్జీవోస్ భవన్ స్కూల్లోని ఉద్యోగులకు అందుబాటులో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికల రాజేష్ కేంద్ర సంఘ నాయకులు



రామినేని శ్రీనివాసరావు, శ్యాంసుందర్, కత్తి రమేష్, రాము నాయక్, మోయిస్, లక్ష్మీప్రసాద్ జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, బింగి సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ బైక్ ర్యాలీ విజయవంతం చేయాలి

- హాజరుకానున్న మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, దనసరి సీతక్క
- జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి పొరిక బలరాంనాయక్ ఎన్నికల ప్రచారం లో భాగంగా నేడు(మంగళవారం) ఉదయం 6 గంటలకు మంగపేట మండలం లోని బ్రహ్మణ పల్లి చెక్ పోస్ట్ నుండి ఏటూరు నాగారం వరకు బైక్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, బైక్ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కాం



గ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ పిలుపునిచ్చారు. మధ్యాహ్నం 2 గంటలకు ఏటూరు నాగారం మండల కేంద్రంలో మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి కన్నాయి గూడెం మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ముఖ్య అతిథిలుగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి సీతక్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరవుతారని అన్నారు. ములుగు నియోజక వర్గం లోని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మండల అధ్యక్షులు, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు, అనుబంధ సంఘాల జిల్లా,మండల అధ్యక్షులు పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు అనుబంధ సంఘాల గ్రామ కమిటీ అధ్యక్షులు మంత్రి సీతక్క అభిమానులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.

గడ్డం వంశీ గెలుపుతో ఉపాధిహామీ కూలీలకు పని దినాలు, వేతనం పెంపు

- కాంగ్రెస్ ఎస్సీ సెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్
- ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

పెద్దపల్లి ఎంపీగా కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం వంశీ చేతి గుర్తుకు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ఆయన గెలిస్తే కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే ఉపాధిహామీ కూలీలకు పని దినాలు పెంపుతోపాటు,రూ.400 వేతనాలు అందుతాయని కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, ఎంపీపీ చింతలపల్లి మలహల్‌రావు ఓటర్లను కోరారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పెద్దపల్లి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీని ఆదరించాలని కోరుతూ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర



ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీదర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ దుద్దిళ్ల శ్రీనుబాబు ఆదేశాల మేరకు సోమవారం మండలంలోని ఆన్‌సాన్ పల్లి, నాచారం గ్రామాల్లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పెద్దపల్లి ఎంపీగా గడ్డం వంశీని గెలిపిస్తే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలుగుతాయన్నారు. కేంద్ర ప్రభుత్వం మేనిఫెస్టో లో పెట్టిన ఐదు గ్యారెంటీలు అమలు చేయడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఇస్నపు రవి, మాజీ జెడ్పిటిసి కొండ రాజమ్మ, ఎంపిటిసి ప్రకాష్ రావు, మాజీ సర్పంచ్ లు జగన్ నాయక్,జంపయ్య,రాజైలు, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజిరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మండల రాహుల్, యూత్ నాయకులు సవెందర్,మంథని రాజ సమ్మయ్య, కాంగ్రెస్ వేల్పుల రవితోపాటు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



బలరామ్‌నాయక్‌కు మంత్రి పరామర్శ

నవతెలంగాణ -ములుగు

మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరాంనాయక్ తల్లి లక్ష్మీబాయి శనివారం అనారోగ్యంతో మృతిచెందింది. విషయం తెలుసుకున్న రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి సీతక్క హన్మకొండలో లక్ష్మి బాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బలరాం నాయక్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మంత్రి వెంట ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్, డాక్టర్ అనీల్ తదితరులు ఉన్నారు.



మానవత్వం చాటుకున్న ట్రాన్స్ జెండర్స్

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట

ఇటీవల రోడ్డు ప్రమాదంలో మతి చెందిన మండలంలోని కమలాపురం గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ బందెలా సాంబయ్య కుటుంబానికి సోమవారం ట్రాన్స్ జెండర్స్ ఈసం ఇందు, ఈసం లహరి, ఈసం ఇంద్రజ కలిసి రూ.6000 ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న సాంబయ్య మరణించడం బాధాకరం అన్నారు. మంగపేట మండల ఫోటో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు అక్కపెల్లి నరేష్ సాంబయ కు ఇద్దరు పిల్లలున్నారని వారికి ఉండానికి ఇల్లు కూడా లేదని చెప్పడంతో ఆ పేద కుటుంబానికి మాకు తోచిన సహాయం చేసామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫోటో గ్రాఫర్లు నాని, సాయికుమార్, రమేష్, వడ్లకొండ శ్రీనివాస్,బండి రాకేష్ పాల్గొన్నారు.

బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడిగా నక్క మహేష్

నవతెలంగాణ-మల్హర్‌రావు

బహుజన సమాజ్ పార్టీ మండల అధ్యక్షుడుగా మండలంలోని పెద్దతూండ్ల గ్రామానికి చెందిన నక్క మహేష్‌ను నియమించడం జరిగిందని మంథని నియోజకవర్గ ఇన్‌చార్జి జనగామ రవి కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన మంథని నియోజక వర్గ ఇన్‌చార్జి జనగామ రవికుమార్ కోశాదికారి పులిపాక బొంద్యాలు మంథని రాజు లకు మహేష్ ప్రత్యే కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, పెద్దపల్లి ఎంపీ బిఎస్పీ అభ్యర్థి విజయానికి తన వంతుగా కషి చేయునట్లుగా తెలిపారు.

కాంగ్రెస్ పార్టీలో చేరికలు


నవతెలంగాణ-మహాదేవపూర్

మహదేవ్‌పూర్ మండలం సంద్రుపెల్లి, మహాముత్తరం మండలం వజినపెల్లి బొల్లగూడెం గ్రామాల నుండి 40 మంది బీఆర్ఎస్, బీజేపీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం వారికి తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు అభిమానులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌గా ప్రశాంత్‌రెడ్డి

నవతెలంగాణ-మహాదేవపూర్

కాటారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులుగా ప్రశాంత్ రెడ్డి ఎన్నికయ్యారు. సోమవారం సింగిల్ విండో కార్యాలయంలో జరిగిన సమావేశంలో గంగారం డైరెక్టర్‌గా ఉన్న ప్రశాంత్ రెడ్డిని డైరెక్టర్లు ఎన్నుకున్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా సహకార అధికారి సమక్షంలో బాధ్యతలు స్వీకరించారు. గతంలో అధ్యక్షులుగా ఉన్న నారాయణరెడ్డి పై అవిశ్వాసం నెగ్గడంతో డైరెక్టర్లు నూతన అధ్యక్షులుగా ప్రశాంత్ రెడ్డిని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వేమునూరు ప్రభాకర్ రెడ్డి, చీమల సత్యం, బాసాని హిమాకర్, సీతఊఓ సతీష్ ఉన్నారు.



బిజినెస్

ఇండియన్ బ్యాంక్ ఫలితాలు ఆకర్షణీయం

- తగ్గిన స్థూల ఎన్‌పీఏలు
- నికర లాభాల్లో 55 శాతం వృద్ధి



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగంలోని ఇండియన్ బ్యాంక్ ఆకర్షణీయ ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. గడిచిన ఆర్థిక సంవత్సరం 2023-24 మార్చితో ముగిసిన నాలుగో త్రైమాసికం (క్యూ4)లో 55 శాతం వృద్ధితో రూ.2,247 కోట్ల నికర లాభాలు సాధించింది. బ్యాంక్ ఆదాయం పెరగడంతో పాటుగా మొండి బాకీలు తగ్గడం మెరుగైన ఫలితాలకు దోహదం చేసింది. 2022-23 ఇదే క్యూ4లో రూ.1,447 కోట్ల లాభాలను నమోదు చేసింది. ఇదే సమయంలో బ్యాంక్ మొత్తం ఆదాయం రూ.14,238 కోట్లుగా ఉండగా.. గడిచిన క్యూ4లో 19 శాతం ఎగిసి రూ.16,887 కోట్లకు చేరింది. బ్యాంక్ స్థూల నిరర్థక ఆసుతలు 3.93 శాతానికి దిగివచ్చాయి. 2023 మార్చి ముగింపు నాటికి స్థూల ఎన్‌పిఎలు 5.95 శాతంగా ఉన్నాయి. కాగా.. 0.90 శాతంగా ఉన్న నికర నిరర్థక ఆస్తులు.. 2024 మార్చి ముగింపు నాటికి 0.43 శాతానికి పరిమితమయ్యాయి. గడిచిన క్యూ4లో బ్యాంక్ నికర వడ్డీ ఆదాయం (ఎన్‌ఐఐ) 9 శాతం పెరిగి రూ.6,015 కోట్లుగా చోటు చేసుకుంది. 2022-23 ఇదే క్యూ4లో ఎన్‌ఐఐ రూ.5,508 కోట్లుగా నమోదయ్యింది.2023-24 మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఇండియన్ బ్యాంక్ నికర లాభాలు 53 శాతం వృద్ధితో రూ.8,063 కోట్లకు పెరిగాయి. 2022-23లో రూ.5,282 కోట్ల లాభాలు ప్రకటించింది. ఇదే సమయంలో రూ.52,085 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం.. గడిచిన ఆర్థిక సంవత్సరంలో 22 శాతం పెరిగి రూ.63,482 కోట్లకు చేరింది. ఏడాదికేడాదితో పోల్చితే 2024 మార్చి ముగింపు నాటికి బ్యాంక్ మొత్తం డిపాజిట్లు 11 శాతం పెరిగి రూ.6,88,000 కోట్లుగా నమోదయ్యాయి. కరెంట్ ఎకౌంట్ సేవింగ్ ఎకౌంట్ (కాసా) డిపాజిట్లు 8 శాతం వృద్ధి చోటు చేసుకుంది. స్థూల రుణాలు 13 శాతం పెరిగి రూ.5,33,773 కోట్లకు చేరాయి. 2023 మార్చి ముగింపు నాటికి స్థూల రుణాలు రూ.4,73,586 కోట్లుగా నమోదయ్యాయి. సోమవారం బీఎస్‌ఈలో ఇండియన్ బ్యాంక్ షేర్ 1.93 శాతం తగ్గి రూ.533.05 వద్ద ముగిసింది.

ఆగస్టులో దేశ వ్యాప్తంగా 4జీ సేవలు

- బీఎస్ఎన్ఎల్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రభుత్వ టెలికం సంస్థ బీఎస్ఎన్ఎల్ వచ్చే ఆగస్ట్ నుంచి దేశ వ్యాప్తంగా 4జీ సేవలను పూర్తి స్థాయిలో అందుబాటులోకి తేవడానికి సిద్ధం అవుతోంది. దేశంలో 4జి, 5జి సేవల కోసం బీఎస్ఎన్ఎల్ 1.12 లక్షల టవర్లను అప్‌గ్రేడ్ చేస్తోంది. ఇప్పటికే దేశవ్యాప్తంగా 4జీ సేవల కోసం 9,000 టవర్లను ఇన్‌స్టాల్ చేసింది. పూర్తిగా స్వదేశీ సాంకేతికతను ఉపయోగించి ఈ సేవలు అందించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ వర్గాలు తెలిపాయి. 700 మెగాహెర్జ్ ప్రీమియం స్పెక్ట్రమ్ బ్యాండ్‌తో పాటు పైలట్ దశలో 2,100 మెగాహెర్జ్ బ్యాండ్‌లో రూపొందించిన 4జీ నెట్‌వర్క్ ద్వారా సెకనుకు 40-45 ఎంబి స్పీడ్‌తో ఇంటర్నెట్ ఉంటుందని అధికారులు తెలిపారు. నెట్‌వర్క్‌ను అప్‌గ్రేడ్ చేసేందుకు ఐటీ సేవల దిగ్గజం టీసీఎస్, ప్రభుత్వ టెలికాం రీసెర్చ్ ఆర్గనైజేషన్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. 4జీ పైలట్ ప్రాజెక్ట్ పంజాబ్‌లో చాలా బాగా పని చేస్తోందని అధికారులు అంటున్నారు. గత 4-5 ఏండ్లుగా బీఎస్ఎన్ఎల్ 4జి సామర్థ్యమున్న సిమ్‌లను మాత్రమే విక్రయిస్తోంది.

ఎన్నికల వేళ ప్రయాణాలు 47 శాతం పెరగొచ్చు

- రెడ్‌బస్ అంచనా

హైదరాబాద్ : ప్రస్తుత సార్వత్రిక ఎన్నికల వేళ తెలుగు రాష్ట్రాల మధ్య ప్రయాణికుల సంఖ్యలో 47 శాతం పెరుగదల ఉండొచ్చని రెడ్‌బస్ అంచనా వేసింది. మే 13న ఒకే విడతలో జరగనున్న ఎన్నికల్లో తమ విలువైన ఓటుని వేసేందుకు ఓటర్లు ఇప్పటికే వారి ప్రాంతాలకు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారని పేర్కొంది. దీంతో తమ ప్లాట్ ఫామ్‌లో టిక్కెట్ల బుకింగ్ గణనీయంగా పెరిగిందని రెడ్ బస్ పేర్కొంది. మే 10, 11, 12 తేదీల్లో తమ సొంత ఊర్లకు వెళ్లే వారి సంఖ్య దాదాపు 47 శాతం పెరుగుదల ఉంటుందని రెడ్ బస్ అంచనా వేసింది. బస్ ఆపరేటర్లు రోజుకు 3000 కంటే ఎక్కువ సర్వీసులను నడుపుతున్నారని పేర్కొంది.

బీఎఎస్ఎఫ్ నుంచి ఎఫికాన్ కీటకనాశిని



నవతెలంగాణ : ప్రముఖ వ్యవసాయ క్రిమిసంహారకాల కంపెనీ బిఎఎస్ఎఫ్ కొత్తగా ఎఫికాన్ కీటకనాశినిని విడుదల చేసింది. దీనిని సోమవారం హైదరాబాద్‌లో బిఎఎస్ఎఫ్ అగ్రికల్చర్ సొల్యూషన్స్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రు సిమోన్ బర్గ్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా సిమేన్ మాట్లాడుతూ.. గుచ్చి తిను, రసంపీల్చు పురుగులను సమర్థవంతంగా నియంత్రించేందుకు ఎఫికాన్ మద్దతునిస్తుందన్నారు. ఎఫికాన్ కీటకనాశిని తొలిసారి 2023లో ఆస్ట్రేలియాలో అందుబాటులోకి తెచ్చామన్నారు. రైతులకు మద్దతునివ్వడానికి భూమిపై అతిపెద్ద పని అయిన కీటకాల నుంచి పంటలను రక్షించడం, ఉత్పాదకతను పెంచడమే భారీ సవాలును విజయవంతంగా ఎదుర్కొనేందుకు సహాయపడటానికి తమ నైపుణ్యాన్ని వినియోగిస్తున్నామన్నారు.

జీ మీడియా సీఈవో అభయ్‌కు ఉద్వాసన



న్యూఢిల్లీ : జీ మీడియా కార్పొరేషన్‌కు చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సిఇఒ)గా ఉన్న అభయ్ ఓజాను ఆ సంస్థ అనుహ్యంగా తొలగించింది. మే4న జరిగిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ విషయాన్ని జీ మీడియా సోమవారం రెగ్యులేటరీ సంస్థలకు తెలిపింది. కాగా.. అభయ్ తొలగింపునకు కారణాలను వెల్లడించలేదు. 2022లో చీఫ్ బిజినెస్ ఆఫీసర్‌గా చేరిన ఓజా.. గతేడాది సిఇఒగా బాధ్యతలు స్వీకరించారు.

ఆరేండ్ల గరిష్టానికి పి నోట్స్

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లలో ఫిబ్రవరి ముగింపు నాటికి పార్టిసిపేటరీ నోట్స్ (పి-నోట్స్) పెట్టుబడులు రూ.1.5 లక్షల కోట్లతో.. ఆరేండ్ల గరిష్ట స్థాయికి ఎగిశాయి. ఎలాంటి రిజిస్ట్రేషన్, గుర్తింపు లేకుండా విదేశీ ఇన్వెస్టర్లు పి-నోట్స్‌లో పెట్టుబడులు పెడతారు. జనవరి ముగింపు నాటికి రూ.1,43,011 కోట్లుగా ఉన్న పి-నోట్స్.. ఫిబ్రవరి ముగింపు నాటికి రూ.1,49,517 కోట్లకు చేరాయని సెబీ గణంకాలు వెల్లడించాయి. 2017 జూన్‌లో రూ.1.65 లక్షల కోట్లతో గరిష్ట పెట్టుబడులు నమోదయ్యాయి.

ఫోన్‌పే 'అక్షయ తృతీయ' క్యాష్‌బ్యాక్ ఆఫర్

న్యూఢిల్లీ : ప్రముఖ ఫిన్‌టెక్ ప్లాట్‌ఫామ్ ఫోన్‌పే ఈ ఏడాది అక్షయ తతీయ సందర్భంగా క్యాష్‌బ్యాక్ ఆఫర్‌ను అందిస్తున్నట్లు తెలిపింది. మే 10న యూజర్లు ఫోన్‌పే యాప్‌లో గోల్డ్‌ను కొనుగోలు చేస్తే రూ.2000 వరకు గ్యారంటీ క్యాష్‌బ్యాక్‌ను పొందవచ్చని పేర్కొంది. ఈ ఆఫర్‌ను పొందాలంటే కనీసం రూ.1000 విలువ చేసే గోల్డ్‌ను ఆర్డర్ చేయాలని తెలిపింది. ఇది 24 క్యారెట్ డిజిటల్ గోల్డ్ కొనుగోలుపై ఒకసారి మాత్రమే వర్తిస్తుందని వెల్లడించింది.

ప్రజ్వల్ తలెత్తుకోకుండా చేయాలి

బాధితురాలి సోదరి ఆగ్రహం





బెంగళూరు : రాసలీలల ప్రజ్వల్ రేవణ్ణకు విధించే శిక్ష ఆయన్ని తలెత్తుకొని తిరగకుండా చేయాలని అత్యాచార బాధితురాలి సోదరి మాల (పేరు మార్చడం జరిగింది) అభిప్రాయపడ్డారు. జేడీఎస్ ఎంపీ, హసన్ లోక్‌సభ నియోజకవర్గ ఎన్డీఏ అభ్యర్థి ప్రజ్వల్ రికార్డు చేసిన మూడు వేల వీడియో క్లిప్పింగుల్లో బాధితురాలు మృదుల (పేరు మార్చడం జరిగింది) కూడా ఉన్నారు. అయితే ఆ విషయాన్ని మృదుల కుటుంబసభ్యులు గుర్తించే లోగానే రేవణ్ణ కుటుంబ సన్నిహితుడు సతీష్ బాబన్న ఆమెను కిడ్నాప్ చేసి తీసికెళ్లాడు. వీడియోల వ్యవహారాన్ని మృదుల బంధువులు, స్నేహితులు ఆమె కుమారుడి దృష్టికి తీసికెళ్లారు.

మృదుల, ఆమె భర్త ఇద్దరూ ప్రజ్వల్ తండ్రి హెచ్‌డీ రేవణ్ణ వ్యవసాయ క్షేత్రంలో పనిచేశారు. మూడు సంవత్సరాల క్రితం అక్కడ పని మానేసి గర్భిణిగా ఉన్న కుమార్తె బాగోగులు చూసుకోవడానికి మైసూరు జిల్లాలోని స్వగ్రామం వచ్చారు. 'ఆమె తనపై జరిగిన అత్యాచారం గురించి అప్పుడు కూడా ఎవరికీ చెప్పలేదు. మేము ఆమెను తిడతామేమోనని భయపడి ఉంటుంది. కానీ ఆమె అత్యాచారానికి గురైంది. ఆమె ఏ తప్పూ చేయలేదు. కానీ ప్రజలేమో ఆమెదే తప్పని అంటున్నారు. మా తప్పేమీ లేకపోయినా పరిస్థితిని ఎలా ఎదుర్కోవాలో తెలియడం లేదు' అని మృదుల సోదరి మాల చెప్పారు.

సతీష్‌ను ఈ నెల 3న పోలీసులు అరెస్టు చేసి మృదులను కాపాడారు. ఆ మరునాడు బెంగళూరు తీసుకొచ్చారు. అదే రోజు హెచ్‌డీ రేవణ్ణను కూడా అరెస్టు చేశారు. రెండు లుక్అవుట్ నోటీసులు జారీ చేసినప్పటికీ ప్రజ్వల్ ఇంకా పరారీలోనే ఉన్నారు. కుటుంబసభ్యులు మృదులను చిట్టచివరి సారిగా గత నెల 24న చూశారు. సతీష్‌తో కలిసి వెళ్లిన మృదుల పోలింగ్ రోజు తిరిగి వచ్చారు. రెండు రోజుల తర్వాత సతీష్ మళ్లీ వచ్చి తనతో రావాలని మృదులను ఒత్తిడి చేశాడు. మృదులకు సంబంధించిన ఓ పోలీసు కేసుకు సంబంధించి మాట్లాడేందుకు రమ్మని హెచ్‌డీ రేవణ్ణ చెప్పారని తెలిపాడు. దీంతో ఆమె సతీష్ వెంట వెళ్లారు.

ఆ తర్వాత మృదులను కలిసేందుకు కుటుంబసభ్యులు ఎంతగానో ప్రయత్నించారు. అయితే మృదులను పోలీసులు అరెస్ట్ చేశారని, బెయిల్ కోసం ప్రయత్నిస్తున్నామని సతీష్ వారికి చెప్పాడు. మృదులను బంధించి అత్యాచారం జరిపిన వీడియో బయటకు వచ్చిన తర్వాతే ఆమె కుమారుడికి విషయం తెలిసింది. మృదులను కిడ్నాప్ చేశారని అర్థం చేసుకున్న కుటుంబసభ్యులు ఈ నెల 2న కేఆర్ నగర పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టారు. ప్రజ్వల్ రాజకీయ ప్రత్యర్థులు ఆ వీడియోలను పెన్‌డ్రైవ్‌లలో అప్‌లోడ్ చేసి హసన్ జిల్లాలోని పార్కులు, రైల్వే స్టేషన్లు, బస్ స్టాపులు, దుకాణాల్లో పంపిణీ చేశారు. హసన్‌లో పోలింగుకు ముందు ఈ వీడియోలు వైరల్ అయ్యాయి.

మృదుల సోదరి మాలకు రేవణ్ణ, ప్రజ్వల్ గురించి పెద్దగా తెలియదు. ఆమె ఓ పండుగ కోసం గత నెల 29న స్వగ్రామానికి వచ్చారు. తమకు ఏ అవసరం వచ్చినా రేవణ్ణ భార్యను కలిసేవారమని, ఉద్యోగం ఉన్నదని సతీష్ చెప్పడంతో అంగీకరించామని అంటూ ఇలా జరుగుతుందని ఎవరు ఊహిస్తారు అని ఆవేదనతో ప్రశ్నించారు. మృదుల కుటుంబం రెండు గదులు చిన్న ఇంటిలో నివసిస్తోంది. కేసు నమోదైనప్పటి నుండి వారి ఇంటి వద్ద పోలీసులు కాపలాగా ఉన్నారు. ఇప్పుడు రేవణ్ణ కుటుంబం అంటే తామేమీ భయపడడం లేదని మృదుల బంధువులు తెలిపారు. రేవణ్ణ కుటుంబంపై మృదుల గ్రామస్తులు మండిపడుతున్నారు. తమ ఊరి పేరు నాశనం చేశాడంటూ శాపనార్థాలు పెడుతున్నారు.

తూర్పు రఫాను ఖాళీ చేయండి

- ఇజ్రాయిల్ ఆదేశాలు
- పాలస్తీనియన్లలో పెరిగిన భయాందోళనలు
- మూటా ముల్లె సర్దుకుని వీధుల్లో గుంపులు, గుంపులుగా : ప్రతిఘటనకు సిద్ధమయ్యామన్న హమాస్
- రఫాను మానవతా సంస్థలు వీడరాదని విజ్ఞప్తి
- కైరో చర్చల్లో ప్రతిష్టంభన?



గాజా, జెరూసలేం : తూర్పు రఫా నగరాన్ని ఖాళీ చేయాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశాలు జారీ చేసింది. దీంతో పది లక్షల మందికి పైగా ప్రజలు తలదాచుకుంటున్న ఈ నగరంపై పూర్తి స్థాయిలో మిలటరీ దాడి జరగబోతోందన్న భయాందోళనలు ప్రజల్లో పెరిగాయి. కాగా, రఫా నగరంపై జరిగే ఏ దాడైనా ఇజ్రాయిల్ బలగాలకు 'పిక్నిక్' లా వుండబోదని హమాస్ వ్యాఖ్యానించింది. ఏదేమైనా పాలస్తీనియన్లను రక్షించుకోవడానికి తాము పూర్తిగా సంసిద్ధంగా వున్నామని చెప్పింది. సాయుధ విభాగం అల్ కసమ్ బ్రిగేడ్ల నేతృత్వంలో వీరోచితంగా ఇజ్రాయిల్ బలగాలను ప్రతిఘటించేందుకు సమాయత్తమయ్యామని హమాస్ ప్రకటించింది. ఆదేశాలు వెలువడిన గంటల వ్యవధిలోనే వేలాదిమంది ప్రజలు మూటా ముల్లె సద్దుకుని, పిల్లలు, వృద్ధులతో సురక్షిత ప్రాంతాలకు తరలిపోతున్నారు. ముఖ్యమైన వస్తువులను తీసుకుపోని స్వంత వాహనాల్లో రఫా సెంట్రల్, అల్ మవసి ప్రాంతాలకు వెళుతుండడం కనిపిస్తోంది. నుస్రత్, డేర్ ఎల్ బాలాహ్ వీధుల్లో ప్రజలు గుంపులు, గుంపులుగా తరలుతున్నారు. ఎక్కడ సురక్షిత ప్రాంతం వుందో కూడా తమకు అర్థం కావడం లేదని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఇజ్రాయిల్ ఆదేశాలు వెలువడిన వెంటనే అమెరికా అధ్యక్షుడు బైడెన్, నెతన్యాహుతో మాట్లాడారు. మరో ఊచకోత మొదలవబోతోందని జోర్డాన్ వ్యాఖ్యానించింది. పరిస్థితులేమీ బాగా లేవని మానవతా సాయం కార్యకర్తలు తెలిపారు. మొండిగా ముందుకు సాగుతున్న ఇజ్రాయిల్‌పై మరిన్ని ఆంక్షలు విధిస్తామని బెల్జియం ప్రకటించింది. దీనిపై కసరత్తు జరుగుతోందని తెలిపింది.

ఎవరెంత చెప్పినా వినకుండా మొండిపట్టుతో, మూర్ఖత్వంతో ఒక పద్ధతి ప్రకారం రఫాపై దాడికి ఇజ్రాయిల్ సిద్ధమవుతున్న తరుణంలో అంతర్జాతీయ సమాజం అత్యవసరంగా చర్యలు తీసుకుని ఈ నరమేథాన్ని ఆపాలని హమాస్ కోరింది. అనూహ్యమైన విపత్తు చోటు చేసుకుంటుందని హెచ్చరించింది. తూర్పు రఫాలోని కొన్ని ప్రాంతాల్లో నివసించే దాదాపు లక్ష మందిని అక్కడ నుండి తరలిపోవాల్సిందిగా ఇజ్రాయిల్ మిలటరీ ఆదేశించిన నేపథ్యంలో మహిళలు, చిన్నారులు, వృద్ధులతో సహా వందల వేల సంఖ్యలో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లనుందని పేర్కొంది. అలాగే రఫా నగరాన్ని వీడి వెళ్ళవద్దని పాలస్తీనియన్ల వ్యవహారాలు చూసే ఐక్యరాజ్య సమితి శరణార్థ సంస్థ (యుఎన్ ఆర్‌డబ్ల్యుఎ)తో మానవతా సంస్థలకు హమాస్ విజ్ఞప్తి చేసింది. మరోవైపు, ఈజిప్ట్ రాజధాని కైరోలో కాల్పుల విరమణ చర్చలపై అనుమానాలు తలెత్తుతున్నాయి. రఫా తరలింపు వున్నా చర్చలు కొనసాగించాలని భావిస్తున్నట్లు హమాస్ తెలిపింది. సానుకూల ధోరణితోనే చర్చలు కొనసాగించాలనుకుంటున్నామని అబ్దుల్ లతీఫ్ మీడియాకు తెలిపారు. శాశ్వతంగా కాల్పుల విరమణ కోసం ఒప్పందం కుదుర్చుకోవడం అవసరమని హమాస్ ప్రతినిధి చెప్పారు. కాగా ఇజ్రాయిల్ కాల్పుల విరమణ ప్రతిపాదనలను బహిరంగంగానే తోసిపుచ్చుతోంది. కాగా, ఇజ్రాయిల్ వైఖరి వెంటనే తెలియరాలేదు. గత ఏడు మాసాలుగా సాగుతున్న యుద్ధంలో 34,735 మంది పాలస్తీనియన్లు మరణించగా, 78,108మంది గాయపడ్డారని పాలస్తీనా అధికారులు సోమవారం తెలిపారు.

దిక్కుతోచడం లేదు

సోమవారం రఫాలో ఇజ్రాయిల్ మిలటరీ వైమానిక దాడులు జరిపిందని ప్రజలు తెలిపారు. రఫాలోని పలు ప్రాంతాలను ఖాళీ చేయాలంటే ఇజ్రాయిల్ ఆదేశించిన కొన్ని గంటల వ్యవధిలో ఈ దాడులు జరిగాయి. తరలిపోవాలని ప్రజలు ఆదేశాలు అందుకున్న ప్రాంతాలకు సమీపంలోనే ఇజ్రాయిల్ ఆర్మీ ఈ వైమానిక దాడులు చేపట్టింది. ఈ పరిస్థితుల్లో రఫాలో చాలా ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. దాడులు ముంచుకొస్తున్న నేపథ్యంలో ఎక్కడకు వెళ్ళాలోకూడా తెలియడం లేదని పాలస్తీనియన్లు వాపోతున్నారు. 'ఇజ్రాయిల్ ఆదేశాల నేపథ్యంలో తమకు దిక్కుతోచని పరిస్థితులు నెలకొన్నాయని ఉత్తరప్రాంతంలో తలదాచుకున్న అబూ ముహే వ్యాఖ్యానించారు. భారీగా వర్షం పడుతోంది, ఎక్కడకు వెళ్ళాలో తెలియడం లేదు. ఇలాంటి రోజొకటి వస్తుందని భయపడుతునే వున్నాను. నా కుటుంబాన్ని ఎక్కడకు తీసుకెళ్ళాలో చూడాల్సి వుంది.' అని మరో శరణార్థి అబూ రయీద్ వ్యాఖ్యానించారు.

ఆమోదయోగ్యం కాదు

రఫాను ఖాళీ చేయాలంటూ ఇజ్రాయిల్ జారీ చేసిన ఆదేశాలు ఎంత మాత్రమూ ఆమోదయోగ్యం కాదని యురోపియన్ యూనియన్ దౌత్యవేత్త జోసెఫ్ బొరెల్ వ్యాఖ్యానించారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్టు పెట్టారు. భద్రతా మండలి ఆమోదించిన 2728 తీర్మానాన్ని ఇజ్రాయిల్ తప్పనిసరిగా అమలు చేయాలని ఆయన కోరారు.

బ్రిటన్ వర్సిటీల్లో నిరసన శిబిరాలు


గత కొద్ది వారాలుగా అమెరికా, కెనడా, ఫ్రాన్స్ సహా పలు దేశాల్లో సాగుతున్న విద్యార్థుల నిరసన శిబిరాలు తాజాగా బ్రిటన్‌కు పాకాయి. ఆక్స్‌ఫర్డ్, కేంబ్రిడ్జి వర్సిటీల్లో విద్యార్థులు పాలస్తీనా అనుకూల శిబిరాలను ఏర్పాటు చేశారు. పాలస్తీనియన్లకు సంఘీభావం తెలియచేయడమే తమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. కొన్ని రోజుల పాటు ఈ శిబిరాన్ని ఇలాగే కొనసాగిం చాలని భావిస్తున్నట్లు విద్యార్థులు తెఇపారు. గాజాలో మారణహోమాన్ని, వర్ణవివక్షతను తక్షణమే నిర్మూలించాలని కోరారు. ఇజ్రాయిల్ ఆక్రమణల పట్ల ఉదాసీనంగా వ్యవహరించే సంస్థలు, కంపెనీల్లో పెట్టుబడులను ఉపసంహరించుకోవాలని కోరారు. గాజాలో ఉన్నత విద్యా రంగాన్ని పాలస్తీనా నేతృత్వంలో పునర్నిర్మిస్తామని ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ హామీ ఇవ్వాలని కూడా వారు కోరారు.

15న సెంథిల్ బాలాజీ బెయిల్ పిటిషన్ విచారణ

న్యూఢిల్లీ : తమిళనాడు మాజీ మంత్రి వి సెంథిల్ బాలాజీ దాఖలు చేసిన బెయిల్ పిటీషన్‌పై విచారణను సుప్రీంకోర్టు ఈ నెల 15కు వాయిదా వేసింది. సోమవారం ఈ పిటీషన్‌ను జస్టిస్ ఎ.ఎస్. ఒకా నేతృత్వంలోని ధర్మాసనం విచారించింది. 328 రోజుల నుంచి కస్టడీలో ఉన్నానని, తనకు బెయిల్ మంజూరు చేయాలని సెంథిల్ బాలాజీ ఈ పిటీషన్‌లో కోరారు. అయితే బెయిల్ మంజూరు చేస్తే సాక్ష్యులను, బాధితులను సెంథిల్ బాలాజీ ప్రభావితం చేస్తారని ఇడి అభ్యంతరం వ్యక్తం చేసింది. 2014-15 మధ్య జరిగిన జాబ్ రాకెట్ స్కామ్‌లో సెంథిల్ బాలాజీని ఇడి గత ఏడాది జూన్‌లో అరెస్టు చేసింది. సెంథిల్ బాలజీ బెయిల్ పిటీషన్‌ను ఏప్రిల్ 1న మద్రాస్ హైకోర్టు తిరస్కరించింది. దీంతో ఆయన సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

13లోగా నా పిటిషన్‌ను విచారించండి

- సుప్రీంను కోరిన హేమంత్ సోరెన్



న్యూఢిల్లీ : మనీ లాండరింగ్ ఆరోపణలపై తనను అరెస్టు చేయడాన్ని సవాలు చేస్తూ పెట్టుకున్న పిటిషన్‌పై అత్యవసరంగా విచారించాల్సిందిగా జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ సుప్రీం కోర్టును కోరారు. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై .చంద్రచూడ్ నేతృత్వంలోని బెంచ్ ముందు సోరెన్ తరపు న్యాయవాది కపిల్ సిబల్ మాట్లాడుతూ, ఈ నెల 13న జార్ఖండ్‌లో పోలింగ్ జరగనుందని, తన పార్టీకి ప్రచారం చేసుకోవడానికి తనను అనుమతించాలని కోరారు. దీర్ఘకాలం నుండి హైకోర్టు తీర్పును పెండింగ్‌లో పెడుతోంది. ఫిబ్రవరిలో హైకోర్టు తీర్పును రిజర్వ్ చేసుకుంది. ఎంతకూ హైకోర్టుకు తీర్పును ప్రకటించకపోవడంతో చివరగా, తాత్కాలిక బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు విజ్ఞప్తి చేసుకోవాల్సి వచ్చిందని సిబల్ తెలిపారు. సోరెన్ హక్కులు పూర్తిగా ఉల్లంఘించబడుతున్నాయని సిబల్ పేర్కొన్నారు. తాత్కాలిక బెయిల్‌పై పిటిషన్ మంగళవారం విచారణకు రానుందని చంద్రచూడ్ తెలియచేయగా, హైకోర్టు తీర్పుకు వ్యతిరేకంగా ఆయన పెట్టుకున్న పిటిషన్‌ను కూడా దానితో పాటు విచారించాలని సిబల్ కోరారు. సోరెన్‌పై కేసును కొట్టివేయడానికి మే 3వ తేదీన హైకోర్టు తిరస్కరించింది. ముఖ్యమంత్రిగా రాజీనామా చేసిన వెంటనే జనవరి 31న సోరెన్‌ను అరెస్టు చేశారు.

మహారాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వుపై బాంబే హైకోర్టు స్టే

ముంబయి : ఒకవేళ ప్రభుత్వ పాఠశాల ఒక కిలోమీటరు పరిధిలో ఉంటే ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో విద్యాహక్కు చట్టం (ఆర్‌టిఇ) కింద ప్రవేశాలకు మినహాయింపు ఇస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుపై బాంబే హైకోర్టు సోమవారం స్టే విధించింది. ప్రభుత్వ ఉత్తర్వు ప్రజా ప్రయోజనాలకు సంబంధించినదని, పూర్తి విచారణ చేయాల్సిందేనని ప్రధాన న్యాయమూర్తి డికె ఉపాధ్యాయ, న్యాయమూర్తి జస్టిస్ ఆరిఫ్ డాక్టర్‌లతో కూడిన ధర్మాసనం తెలిపింది. ఇలాంటి ఉత్తర్వులు చిన్నారులకు ఉచిత విద్యను అందించడానికి ఆటంకం కలిగిస్తాయని ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. తదుపరి విచారణను మంగళవారానికి వాయిదా వేసింది. ఫిబ్రవరి 9న మహారాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు పిల్లల ఉచిత, నిర్బంధ విద్యా హక్కు చట్టం 2009 (దీనినే ఆర్‌టిఇ కూడా పిలుస్తారు) లోని నిబంధనలకు విరుద్ధంగా ఉందని పిటీషన్ దాఖలయింది. ఆర్‌టిఇ ప్రకారం ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతి లేదా ప్రీ-ప్రైమరీ సెక్షన్‌లో ఇబిసి, ఒబిసి చిన్నారులకు 25 శాతం సీట్లను కేటాయించాలి. వీరి ఫీజులను ప్రభుత్వం పాఠశాలలకు తిరిగి చెల్లిస్తుంది. అయితే ప్రైవేటు అన్‌ఎయిడెడ్ పాఠశాలలకు ఒక కిలోమీటరు పరిధిలో ప్రభుత్వ పాఠశాల ఉంటే ఆర్‌టిఇ అమలు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వం మినహాయింపు ఇచ్చింది. దీనిపై విమర్శలు వెళువెత్తుతున్నాయి.

ఉత్తరాఖండ్ దావానలంపై 8న సుప్రీం అత్యవసర విచారణ

న్యూఢిల్లీ : ఉత్తరాఖండ్ దావానలంపై దాఖలైన పిటిషన్లను 8వ తేదీన అత్యవసరంగా విచారించేందుకు సుప్రీంకోర్టు సోమవారం అంగీకరించింది. ఈ దావానలం సంఘటనల్లో 90శాతం ఉద్దేశ్యపూర్వకంగా చోటు చేసుకున్నవేనని పిటిషనర్లు పేర్కొంటున్నారు. ఉత్తరాఖండ్‌లో దావానలం సంఘటనలపై విచారణలు సుప్రీం కోర్టులో ఏళ్ళతరబడి పెండింగ్‌లో వుంటున్నాయని పిటిషన్లు పేర్కొన్నాయి. అమికస్ క్యూరీ, న్యాయవాది కె.పరమేశ్వర్‌కు విషయం తెలియ చేయాల్సిందిగా సీనియర్ న్యాయవాది రాజీవ్ దత్తాతో సహా పిటిషనర్లను జస్టిస్ గవాయ్ నేతృత్వంలోని బెంచ్ ఆదేశించింది. విచారణ సమయంలో ఆయన స్వయంగా హాజరవుతారని ఉత్తరాఖండ్ ప్రభుత్వం తరఫున డిప్యూటీ అడ్వకేట్ జనరల్ తెలియచేశారు. తదుపరి విచారణ సమయానికల్లా స్టేటస్ రిపోర్ట్‌ను దాఖలు చేసేందుకు అనుమతి కోరారు. పరిస్థితి చాలా దారుణంగా, దిగ్భ్రాంతికరంగా వుంది. మొత్తంగా ఆ ప్రాంతాల్లో కార్బన్ డయాక్సైడ్ బాగా నెలకొందన్నారు. వాస్తవానికి జాతీయ హరిత ట్రిబ్యునల్‌కు ప్రభుత్వం నివేదికను అందచేసిందని చెప్పారు. మంటలు రేగిన సంఘటనలు తగ్గుతున్నాయని ట్రిబ్యునల్ తెలిపిందన్నారు. తదుపరి విచారణ సమయంలో అమికస్ క్యూరీ, కేంద్ర సాధికార కమిటీని కూడా తీసుకురావాల్సి వుంటుందని జస్టిస్ గవాయ్ పేర్కొన్నారు. గత ఆరు మాసాల్లో 900కి పైగా కార్చిచ్చు సంఘటనలు చోటు చేసుకున్నాయి. మొత్తంగా 1100 హెక్టార్ల అటవీ భూములు తగలబడ్డాయి. వీటిలో 351 కేసులు మనుష్యుల వల్ల జరిగినవేనని వార్తా కథనాలు తెలుపు తున్నాయి. పదే పదే కార్చిచ్చు రగులుతున్నా నిర్లక్ష్యం, నిష్క్రియాపరత్వం, పట్టి పట్టని ధోరణి, సంసిద్ధత కొరవడడం వంటి కారణాలతో అడవులకు తీరని నష్టం జరుగుతోందని పిటిషన్‌దారులు పేర్కొంటున్నారు. దీనివల్ల వన్యప్రాణి సంరక్షణ ప్రమాదంలో పడుతోందన్నారు.

కేజ్రీవాల్‌పై ఎన్‌ఐఏ విచారణ

- ఢిల్లీ ఎల్‌జీ సిఫారసు.



న్యూఢిల్లీ : సిఖ్స్ ఫర్ జస్టిస్' అనే ఉగ్రవాద సంస్థ నుంచి రాజకీయ విరాళాలు తీసుకున్నారనే ఆరోపణలపై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఎన్‌ఐఏ విచారణ చేయాలని రాష్ట్ర లెఫ్టినెంట్ గవర్నర్ వికె సక్సెనా సిఫారసు చేశారు. ఈ మేరకు కేంద్ర హోం శాఖ కార్యదర్శికి సక్సెనా ఒక లేఖ రాసినట్లు లెఫ్టినెంట్ గవర్నర్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. 1993 బాంబు పేలుళ్ల కేసు దోషి దేవేంద్ర పాల్ భుల్లార్ విడుదలకు సహకరించాలని కోరుతూ ఖలిస్తాన్ అనుకూల ఉగ్రవాద సంస్థల నుంచి 16 మిలియన్ డాలర్లను కేజ్రీవాల్ నేతృత్వంలోని ఆప్ స్వీకరించినట్లు తనకు ఫిర్యాదు అందినట్లు సక్సెనా లేఖలో తెలిపారు. ఇందుకు సంబంధించిన ఆధారాలను కూడా లేఖతో సక్సెనా జత చేసినట్లు సమాచారం.కాగా, లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేజ్రీవాల్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసే విషయాన్ని పరిశీలిస్తామని సుప్రీంకోర్టు వెల్లడించిన కొన్ని రోజుల్లోనే వికె సక్సెనా ఇలాంటి లేఖ రాయడంపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. 'బిజెపి ఆదేశాలతో కేజ్రీవాల్‌పై ఇది మరొక కుట్ర'గా ఆప్ విమర్శించింది. ఢిల్లీలో మొత్తం ఏడు లోక్‌సభ స్థానాల్లోనూ ఓటమి చెందుతామనే భయంతోనే బిజెపి ఇలాంటి కుట్రలకు పాల్పడు తుందని ఆప్ నాయకులు, ఢిల్లీ మంత్రి సౌరభ్ భరద్వాజ్ విమర్శించారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారని జేపీ నడ్డా, అమిత్ మాలవియా, విజయేంద్రపై కేసు

బెంగళూరు : ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించారనే ఆరోపణలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా, పార్టీ ఐటి సెల్ అధ్యక్షులు అమిత్ మాలవియా, పార్టీ కర్నాటక అధ్యక్షులు బివై విజయేంద్రపై బెంగళూరు పోలీసులు కేసు నమోదు చేశారు. కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (కెపీసీసీ) చేసిన ఫిర్యాదు ఆధారంగా ఈ ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు పోలీసులు సోమవారం తెలిపారు. ఒక సోషల్ మీడియా పోస్టులో ఒక అభ్యర్థికి ఓటు వేయవద్దని ఎస్‌సీ, ఎస్‌టీ ప్రజలను బిజెపి నాయకులు బెదిరింపులకు గురి చేశారని కేపీసీసీ ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు మేరకు ఐపిసిలో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 505 (2) ప్రకారం కేసు నమోదైనట్లు పోలీసులు తెలిపారు. కర్నాటక బీజేపీ అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్టు చేసిన వీడియోను కూడా ఫిర్యాదులో కాంగ్రెస్ జత చేసింది. బీజేపీ పోస్టు చేసిన వీడియో ఉద్దేశపూర్వకంగా అల్లర్లను రెచ్చగొట్టడం, వివిధ మతాల మధ్య శత్రుత్వాన్ని పెంపొందించడం, ఒక నిర్దిష్ట అభ్యర్థికి ఓటు వేయవద్దని ఎస్‌సి, ఎస్‌టిలను బెదిరించడం, ప్రజల మధ్య సామరస్యాన్ని విఘాతం కలిగించేదిగా ఉందని కాంగ్రెస్ తన ఫిర్యాదులో పేర్కొంది.

హేయమైన చర్య ... కఠిన చర్యలు తీసుకోవాలి

- కోరుట్ల ప్రభుత్వాస్పత్రి ఘటనపై వైద్య, నర్సింగ్ సంఘాలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కోరుట్ల ప్రభుత్వాస్పత్రిలో వైద్యులు, వైద్య సిబ్బందిపై రోగి బంధువులు దాడి చేసి, డీజీల్ పోసి హత్యా ప్రయత్నం చేయడం హేయమైన చర్య అని పలు వైద్య, నర్సింగ్ సంఘాలు ఖండించాయి. ఈ మేరకు సోమవారం తెలంగాణ నర్సెస్ అసోసియేషన్, తెలంగాణ జూనియర్ డాక్టర్స్ అసోసి యేషన్ (టీ-జూడా), హెల్త్ కేర్ రిఫార్మ్స్ డాక్టర్స్ అసోసియేషన్ (హెచ్ఆర్‌డీఏ) వేర్వేరుగా ప్రకటనలు విడుదల చేశాయి. దాడి చేసిన ప్రతి ఒక్కరిపై చర్యలు తీసుకోవాలనీ టీ జూడా డిమాండ్ చేసింది. ఇలాంటి ఘట నలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని హెచ్ఆర్‌డీఏ కోరింది. ఇలాంటి ఘటనలతో వైద్యులు, వైద్య సిబ్బంది ఆత్మస్థైర్యం దెబ్బతిం టున్నదని తెలంగాణ నర్సెస్ అసోసియేషన్ ఆవేదన వ్యక్తం చేసింది.

కాంగ్రెస్ ఎమ్మెల్యేకు ఎదురు దెబ్బ

- పినరయి విజయన్, ఆయన కుమార్తెపై విచారణ జరపాలన్న పిటిషన్ తోసిపుచ్చిన విజిలెన్స్ కోర్టు





తిరువనంతపురం : కాంగ్రెస్ ఎమ్మెల్యే మాథ్యూ కుజల్నాదన్‌కు పెద్ద ఎదురు దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రి పినరయి విజయన్, ఆయన కుమార్తె టి.వీణలపై విచారణ జరపాలని కోరుతూ దాఖలు చేసిన పిటిషన్‌ను విజిలెన్స్ కోర్టు తోసిపుచ్చింది. ఎగ్జాలాజిక్ సొల్యూషన్స్ ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీకి సంబంధించి తాను చేసిన ఆరోపణలపై విజిలెన్స్ కోర్టు ప్రత్యక్ష విచారణ జరపాలని కుజల్నాదన్‌తో సహా పలువురు కాంగ్రెస్ నేతలు డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ఇందుకోసం పెద్ద ఎత్తున పన్నిన కుట్రలో భాగంగా ఈ పిటిషన్ నమోదైంది. అయితే కోర్టు ఎన్నిసార్లు ప్రశ్నించినప్పటికీ కుజల్నాదన్ అవసరమైన సాక్ష్యాధారాలు అందచేయడంలో విఫలమయ్యారు. యుడిఎఫ్ అనుకూల మీడియా సాయంతో పదే పదే నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించడానికి కుజల్నాదన్ ప్రయత్నించారు. కానీ విజిలెన్స్ కోర్టు తీర్పుతో ఎదురు దెబ్బ తగిలింది. ముఖ్యమంత్రిపై, ఆయన కుమార్తెపై దాఖలైన పిటిషన్‌ను పరిశీలిస్తూ కోర్టు, సాక్ష్యాధారాలను సమర్పించాల్సిందిగా పిటిషనర్‌ను పలుసార్లు కోరింది. అయితే పిటిషన్‌ను పున: విచారణ చేయాలంటూ ఆయ కొత్తగా డిమాండ్ చేశారు. దాన్ని కూడా కోర్టు తిరస్కరిస్తూ, ఏ సాక్ష్యాధారాలు లేకుండా కోర్టుకు ఎలా వచ్చారని పిటిషనర్‌ను ప్రశ్నించింది. మైనింగ్ కంపెనీ సీఎంఆర్ఎల్ చేసిన అన్ని డిమాండ్లను కూడా రాష్ట్ర ప్రభుత్వం తిరస్కరించిందని కోర్టు తెలియచేసింది.